57405

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

ఏప్రిల్ 11, 2010

కథా నిలయం
Entered
శ్రీకాకుళం

వేసవివేళల...
అడవిబిడ్డల ఆహారం

హ్యాపీ బర్త్‌డే

(2010 ఏప్రిల్ 11 నుంచి
2010 ఏప్రిల్ 17 వరకు)

కె. మణిచంద్రనాయక్
1సం॥, ఏప్రిల్-2009
తారాబాయి-రంజిత్‌కుమార్
కోతలగూడెం-రంగారెడ్డి

ఎస్. లక్ష్మీమాధవి
7సం॥, ఏప్రిల్-2003
ఉజ్జీవనజ్యోతి-
రవికిరణ్

ఎస్‌కె. నస్రీమా
4సం॥, ఏప్రిల్-11
సలిమాబేగం-షేక్‌గౌస్
పెదకాకాని-గుంటూరు

ఎస్‌కె. అనీఫ్
ఏప్రిల్-15
కరీమున్-నాగూర్
అద్దంకి-ప్రకాశం

పి. విజయసాయి
2సం॥, ఏప్రిల్-2008
శాంతకుమారి-నాగేశ్వరరావు
తెల్దారుపల్లి-ఖమ్మం

పి. యశస్విని
4సం॥, ఏప్రిల్-15
శాంతకుమారి-నాగేశ్వరరావు
తెల్దారుపల్లి-ఖమ్మం

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email- venkateshcartoon@gmail.com

ENTERED

మనలో మాట

పుత్రరత్నాలు!



కడుపులో నలుసు పడింది మొదలు ఒకటే ఆత్రుత! అది ఆడో, మగో తెల్సుకోవాలని ఎనలేని ఉత్సుకత!! పాత రోజుల్లో అయితే నెలలు నిండే వరకూ వేచివుండాలికానీ...ఇప్పుడా అవసరమేముంది? కాసిని పచ్చనోట్లు మనవి కావనుకుంటే సరి. ప్లస్సనో, మైనస్సనో చిటికెలో చెప్పేస్తారు. అంతా టెక్ మహిమ. ఇహ పుట్టబోయేది పుత్రుడైతే పెద్దల ఆనందానికి ఆకాశమే హద్దు. బంధుమిత్రుల నోళ్లు తీపి చేసేస్తారు. ఆనందడోలికల్లో తేలిపోతారు. అదే ఈ భూమ్మీద పడబోయేది అమ్మాయైతే...! ఆ క్షణమే ఆ చిన్ని ప్రాణికి నూకలు చెల్లినట్టే. తిట్లు, శాపనార్థాలతో వదిలించుకోవడానికి శతవిధాలుగా ప్రయత్నిస్తారు. అదేమని అడిగితే పున్నామనరకం నుంచి కాపాడేది మగపిల్లలే కదా అనేస్తారు!

తమను ఎంతో ప్రేమగా పెంచుకున్న కన్నవారికి కొందరు సుపుత్రులు ప్రత్యక్ష నరకం చూయిస్తున్నారు. తాగితందనాలాడ్డానికి పైకమివ్వలేదని కన్నతల్లినే పొట్టన పెట్టుకున్నాడో కసాయి కొడుకు. తుచ్ఛమైన ఆస్తికోసం... విద్యాబుద్ధులు నేర్పించి పెంచి పెద్దచేసిన కన్నతండ్రినే కడతేర్చాడో కిరాతక కొడుకు. తల్లిదండ్రులకు ఎక్కడ తిండి పెట్టాల్సి వస్తుందోనని సుదూర ప్రాంతాలకు తీసుకొచ్చి వదిలేసి వెళ్లిపోయే ప్రబుద్ధులు తక్కువా! రాజధానిలోని ఉస్మానియా ఆసుపత్రి ఆవరణలో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల దగ్గరా ఇలాంటి కేసులు ఎన్నో కనిపిస్తాయి. బొందిలో ప్రాణం పోక ముందే చనిపోయారని చెప్పి శ్మశానాల్లో వదిలేసిపోయే పుణ్యాత్ములూ వున్నారు.

ఇలాంటివి ఊహించాడో ఏమో ...

"తల్లిదండ్రులయందు దయలేని పుత్రుడు
పుట్టనేమి వాడు గిట్టనేమి
పుట్టలోని చెదలు
పుట్టవా గిట్టవా" అన్నాడు వేమన ఆనాడే!

అందుకే కొందరు 'ముందుచూపు'తో బతికుండగానే తమ సమాధులు తామే కట్టించుకుంటున్నారు. ఇవాళ ముద్ద అన్నం పెట్టని వాడు రేపు సమాధులేం కట్టిస్తాడన్న భయం, అనుమానం వారితో అలా చేయిస్తోంది మరి.

ఇటువంటప్పుడే...

"అనుబంధం, ఆత్మీయత... అంతా ఒక బూటకం...ఆత్మతృప్తికై మనుషులు ఆడుకునే నాటకం...వింత నాటకం" అన్న సినిమా పాట గుర్తురాకమానదు. ఇవాళ మన కళ్లముందు జరుగుతున్న సత్యాలను దశాబ్దాల కిందటే ఆ సినీకవి ఎలా చెప్పగలిగాడంటే! ఆయన ఎన్ని జీవితాలను చదివాడో...!!

సదరు పుత్రరత్నాలు ఒక్కసారి 'తాత మనవడు' సినిమా జ్ఞప్తికి తెచ్చుకోవాల్సిన సమయమిది. తన తండ్రి బతికుండగానే పూడ్చిపెట్టడానికి గొయ్యి తవ్వుతుంటాడో సుపుత్రుడు. అది చూచి అతని కొడుకు కూడా గొయ్యి తవ్వనారంభిస్తాడు. ఎందుకురా గొయ్యి తవ్వుతున్నావని తండ్రి అడిగితే "నీ అయ్యకు చేసే మర్యాద రేపు నీకు చెయ్యాలికదయ్యా" అంటాడు అమాయకంగా.

ఆ పసివాడి మాటలు అక్షర సత్యాలు. ఆలోచించాల్సిన మాటలు!

★

ఈ సంచికలో....

టపా	...	2
రుచి	...	3
కవిత్వమ్	...	6
సీరియల్	...	8
న్యాయపోరాటం	...	10
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
చల్లచల్లగా	...	17
కథ	...	18
ఒక్కరైనా ఇద్దరైనా బాధ్యత అదే		21
చూద్దామా	....	22
కొత్త పుస్తకాలు	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4

కవితా ప్రస్థానంలో
కావ్య ముద్రలు

సినిమా కబుర్లు ... 7

ఓంపురి హృదయ ఘోష....

దొంగ కళ్లు ... 20



ఆలోచింపజేసేదిగా...

మార్చి 28 నాటి ఆదివారం అనుబంధంలో అందించిన కథ 'మట్టిలో మాణిక్యం' ఆలోచింపజేసేదిగా వుంది. 'పేదవారికి చేయాల్సింది తాత్కాలిక సాయం కాదు. శాశ్వత పేదరిక నిర్మూలన' అన్న నిండు నిజాన్ని అందించింది. సత్యం లాంటి ముడి ఖనిజాలు సమాజంలో చాలామంది వున్నా అలాంటివారికి లభించాల్సిన సాకారం, సంపద లేక ప్రతిభంతా వృధాగా పోతోంది. అటువంటి పరిస్థితుల నుండి సమాజాన్ని జాగృతం చేయడానికి 'కూచిభట్ల' వారి ఈ కథ ఎంతగానో సహకరిస్తుంది. అందరూ ఆ దిశగా ఆలోచించి ఎవరి పరిధిలో వారు ప్రోత్సహించుకుంటూ పోతే మన సమాజం వేలాది ప్రతిభావంతులతో కలకాలం తులతూగుతుందనడంలో సందేహం లేదు.

అమ్మిన శ్రీనివాసరాజు,
చర్ల, ఖమ్మం.

పరవశం

మార్చి 28 ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో ప్రచురించిన 'మైమరిపించే ముస్సోరి' వ్యాసం చదివి చాలా ఆనందించాను. అక్కడి ప్రకృతి దృశ్యాల వర్ణన, మీరు చూపిన ముఖ్య ప్రదేశాలు, సహజసిద్ధమైన ప్రకృతి దృశ్యాలతో కూడిన వ్యాసం హృదయాన్ని ఆనందపరవశంలో ముంచింది. ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక్కసారైనా చూసి తరించాలి. ఇటువంటి విజ్ఞాన, వినోద, విహార యోగ్యమైనవి ఇంకా తమ వ్యాసాల ద్వారా అందించగలరని కోరుతున్నాను.

రాంపర్తి ఆదినారాయణ, పిఠాపురం.

పరీక్షా కాలమే!

మార్చి చివరివారం స్నేహ సంచికలో 'అట్టమీది కథ' ఆలోచనాత్మకంగా వుంది. 'సినిమా కబుర్లు' ద్వారా అందరికీ మా భూమి జ్ఞాపకాలు స్మరణలోకొచ్చాయి. శాస్త్రిగారి 'మట్టిలో మాణిక్యం' కథ బాగుంది. 'చూద్దామా'లో ముస్సోరి ఆహ్లాదకరంగా మైమరిపించింది. ఫొటోమాయాజాలం చిత్రాలు ఔరా అనిపింపజేశాయి. శేఖర్ కార్టూన్ కదంబం 'ఏప్రిల్ ఫూల్' చాలా చక్కగా హాస్యాన్నిచ్చింది. విజయ్‌గారి పుచ్చకాయ విశేషాల ద్వారా వేసవికాలంలో దీన్ని మించిన చల్లదనాన్నిచ్చేది వేరే లేదనిపిస్తోంది. 'బాల నేస్తాలు'లో మాకు చిత్రవిచిత్రం అంటే బాగా ఇష్టం. 'కవిత్వమ్' పేజీలోని కవితలన్నీ సామాజిక దృక్కోణంతో భావగర్భితంగా వున్నాయి. 'వియత్నాం గెరిల్లా' ధారావాహిక ఆసక్తికరంగా కొనసాగుతోంది. చివరి పేజీ కథ 'తగిన శాస్తి' నీతిని ప్రబోధించేలా వుంది. నిజమే 'మనలోమాట' వక్కాణించినట్లు వేసవికాలం... వీరు, వారు... అని కాక అందరికీ పరీక్షాకాలమే!

నేమాన సుభాష్‌చంద్రబోస్,
ఇలిసిపురం, శ్రీకాకుళం.

ఆ బాటలో నడుద్దామని...

మార్చి 28 ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో 'స్ఫూర్తి' పేజీలో 'ఉరికొయ్య ముంగిట్లో ఉజ్వల అధ్యయనం' చదివిన తర్వాత భారతదేశంలో సుప్రసిద్ధ వీరుడు భగత్‌సింగ్ ప్రజల కోసం అమరుడు కావడం, ఆయన ఆలోచనలు, ఆశయాలు మాలో, మా విద్యార్థులలో స్ఫూర్తిని నింపాయి. కార్మికుల సమస్యలపై గళమెత్తిన పోరాట యోధుడిగా భారత ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా వుంటాడనడంలో అతిశయోక్తి లేదు. భగత్‌సింగ్ అమెరికా ఫ్రెంచి విప్లవాల పట్ల, 18వ శతాబ్దంలో భావజాలం పట్ల భారత విప్లవకారుల బాల్యంలో ఆసక్తిని ప్రస్తావించడం ప్రధానాంశంగా పేర్కొనవచ్చు. పెట్టుబడిదారీ విధానాన్ని తోసిపుచ్చడం, నాగరికతను ఏ దిశలో మార్చాలన్నదే ఆయన ప్రశ్న. తన పుస్తకంలో 46వ పేజీలో లెనిన్ రచనల నుండి రాసుకున్న కొటేషన్ కన్పించడం గమనార్హం. 23వ తేదీన భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని మంచి కథనాన్ని అందించారు. మా విద్యార్థులకు ఈ సమాచారాన్ని తెలియజేసి అందరం ఆ బాటలో నడుద్దామని అనుకున్నాం.

కామిడి సతీష్‌రెడ్డి,
పరకాల, వరంగల్.

తెలియజేసినందుకు ధన్యవాదాలు

ప్రపంచ దేశాలన్నింటిలో ఆమెరికా జైళ్లలో ఎక్కువ మంది ఖైదీలున్నారు. 30 కోట్ల జనాభాకి 73 లక్షల మంది ఆమెరికాలోని వివిధ జైళ్లల్లో వున్నారు. ప్రపంచంలో ఆమెరికాలోనే ఎక్కువ ఆయుధ కర్మాగారాలున్నాయి. అమెరికాయే ప్రపంచ పోలీస్. ఇంక పౌర హక్కులెలా వుంటాయి. ఎయిడ్స్ రోగ ఖైదీలు ఎక్కువ అమెరికాలోనే. అమెరికా యుద్ధ పిపాసి. ఇంక అక్కడ ప్రజాస్వామ్యం, మానవ పౌరహక్కులెలా వుంటాయి? ప్రజలకు రక్షణ, భద్రత లేదు. స్వేచ్ఛ, ఇతరుల గురించి త్యాగం చేయడం జీవిత లక్ష్యంగా భావించిన భగత్‌సింగ్ గురించి తెలియజేసినందుకు ధన్యవాదాలు.

టి. శ్రీరామ్మూర్తి,
గాజువాక, విశాఖ.





కొబ్బరి పాలు పుడ్డింగ్

కావలసిన పదార్థాలు

కొబ్బరికాయలు - 2
బెల్లం - 200గ్రా
బియ్యం - 100గ్రా
పాలు - 1లీ
నెయ్యి - 1 కప్పు
కిస్‌మిస్ - 2 స్పూన్లు
జీడిపప్పు - 2 స్పూన్లు
యాలకులు - 4

తయారుచేసే విధానం

కొబ్బరి తురిమి పల్చటి గుడ్డలో వడగట్టి పాలు తీయాలి. తర్వాత నీళ్ల కలిపి మళ్లీ కొబ్బరి పాలు తీయాలి. ఇవి రెండు వేర్వేరు గిన్నెల్లో వుంచాలి. పల్చగా వున్న కొబ్బరిపాలల్లో బియ్యం వండాలి. మూడొంతులు ఉడికిన తర్వాత చిక్కగా వున్న కొబ్బరిపాలు పోయాలి. కాసేపయ్యాక మామూలు పాలు పోయాలి. అన్నం వుడికిన తర్వాత బెల్లం తరిగి వేయాలి. మొత్తం బాగా వుడికిన తర్వాత దించి యాలకులపొడి, వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్ కూడా పైన చల్లాలి. చల్లారిన తర్వాత సర్వ్ చేయాలి.

చాక్‌లెట్ బ్రెడ్ పుడ్డింగ్

కావలసిన పదార్థాలు

పాలు - 1కప్పు
బ్రెడ్ ముక్కలు - 2 కప్పులు
కరిగించిన వెన్న - 5 స్పూన్లు
పంచదార - ముప్పావు స్పూను
కోడిగుడ్లు - 2
ఉప్పు - చిటికెడు
కిస్‌మిస్ - పావు కప్పు
చెర్రీస్ - 4
వెనిల్లా ఎసెన్స్ - అరస్పూన్
దాల్చిన చెక్క పొడి - 1స్పూన్
కోకో - 2 స్పూన్లు

తయారుచేసే విధానం

పాలు బాగా కాచి బ్రెడ్ ముక్కలను వేసి చల్లార్చాలి. కరిగించిన వెన్న, పంచదార, కోకో, ఉప్పు, గిలక్కొట్టిన గుడ్డులోని పచ్చసొన, కిస్‌మిస్, దాల్చిన చెక్క పొడి, వెనిల్లా ఎసెన్స్ కలిపి ఎగ్‌బీటర్‌తో గానీ మజ్జిగ కవ్వంతో కానీ బాగా గిలక్కొట్టాలి. ఒక గిన్నెలో ఈ మిశ్రమాన్ని పోసి వేడినీళ్లలో వుంచాలి. తర్వాత ఒక గంటసేపు 350 డిగ్రీల వద్ద ఓవెన్‌లో బేక్ చేయాలి. దీన్ని సర్వ్ చేసే ముందు క్రీమ్ వేస్తే రుచిగా వుంటుంది.





బిస్కెట్ పుడ్డింగ్

కావలసిన పదార్థాలు

బిస్కెట్లు (తియ్యటివి) - 100గ్రా
వెన్న - 1 1/2 స్పూన్లు
పంచదార పొడి - 6 స్పూన్లు
కోడి గుడ్లు - 2
పాలు - 2 కప్పులు
నిమ్మకాయలు - 2
క్రీమ్ - అరకప్పు

తయారుచేసే విధానం

బిస్కెట్లను పొడి చేయాలి. వెన్నకు ఒక స్పూను పంచదారను కలిపి బాగా గిలక్కొట్టి అందులోనే బిస్కెట్ పొడి కూడా కలపాలి. బేకింగ్ టిన్‌లో పొడి పోసి 10 నిమిషాలు బేక్ చేయాలి. కోడిగుడ్లు పగలకొట్టి బాగా గిలక్కొట్టాలి. పాలు మరిగిన తర్వాత పంచదార, గుడ్డులోని తెల్లసొన వేసి కలియబెడుతూ 2 నిమిషాలు ఉడికించి దించాలి. వెన్న, పంచదార వేసిన క్రీమును పాలలో కలపాలి. ఈ మిశ్రమాన్ని కొంచెం సేపు చల్లారనివ్వాలి. చివరకు నిమ్మరసం కలిపి బేకింగ్ టిన్‌లో పోసి 2 గంటలు ఫ్రిజ్‌లో వుంచాలి.



గ్రేప్ పిస్తా ఐస్‌క్రీమ్

కావలసిన పదార్థాలు

గుడ్లు - 2
పచ్చసొన కోసం కావలసిన గుడ్లు - 2
కాస్టర్ పంచదార - ముప్పావు కప్పు
క్రీమ్ - 3 కప్పులు
వెనిల్లా ఎసెన్స్ - అరస్పూన్
పిస్తా పప్పు - అరకప్పు
పచ్చద్రాక్ష - పావుకేజీ



తయారుచేసే విధానం

రెండు కోడిగుడ్లను పగలకొట్టి ఒక పాత్రలో వేసి, అందులోనే మరో రెండు గుడ్లలోని పచ్చసొనను వేయాలి. దానికి పంచదారను కలిపి బాగా గిలక్కొట్టాలి. ఒక గిన్నెలో క్రీమ్, వెనిల్లా ఎసెన్స్ వేసి రెంటిని కలిపి మరిగించాలి. ఇందులో గుడ్లసొన కలిపి మళ్లీ పొయ్యి మీద వుంచాలి. బాగా చిక్కగా అయిన తర్వాత దించి చల్లారనివ్వాలి (ఇష్టమైతే ఆకుపచ్చరంగు వేసుకోవచ్చు). చల్లగా అయిన తర్వాత ఈ మిశ్రమాన్ని మృదువుగా గిలక్కొట్టాలి. పిస్తా పప్పులు, నిలువగా తరిగిన ద్రాక్ష అందులో వేయాలి. ఈ మిశ్రమాన్ని ఫ్రీజర్‌లో పెట్టాలి.

స్ఫూర్తి

శ్రీశ్రీ

కవితా ప్రస్థానంలో కావ్యముద్రలు

చదవడం ప్రారంభించినప్పటి నుండి ఏ పుస్తకం దొరికినా (తెలుగు పుస్తకాలే) దాన్ని పూర్తి చేసే దాకా నాకు తోచేది కాదు. 'స్వసంఘ గ్రంథాలయం' ఒకటి, గుప్తా బ్రదర్సు వారి గ్రంథ విక్రయశాల ఒకటీ నేనారోజుల్లో తరచూ కనిపించే చోట్లు.

మా నాన్న నా కవితాసక్తిని నిరుత్సాహ పరచలేదు. పైగా కవితాసక్తికి దోహదంగా ఉంటుందని 'సులక్షణసార' గ్రంథం కొని యిచ్చాడు. 'ఆదిమధ్యావసానేషు' ఇత్యాది శ్లోకాలతో తానే నాకు చందో రహస్యాలు బోధించాడు.

పాశ్చాత్యదేశాల నుంచి కాల్పనిక కవిత్వాన్ని భారత దేశానికి రవాణా చేసినవాడు రవీంద్రనాథ్ ఠాగూరు. అతని మీద షెల్లీ, కీట్స్, బోదిలేర్, వెర్లైన్ మొదలైన వారి ప్రభావం ఎంతయినా ఉంది. ముఖ్యంగా మోరిస్ మేతర్లింక్ పక్కన నిలబడితే అంత ఆజానుబాహుడైన ఠాకూరు మరుగుజ్జులా కనబడతాడు. రాయప్రోలూ, కృష్ణశాస్త్రీ ఇద్దరూ ఠాగూరు వల్ల తీవ్రంగా ప్రభావితులయిన వారే. అయితే దాన్ని అధిగమించి తమ తమ సొంత గొంతుకలను వినిపించడంలోనే వాళ్ల గొప్పతనం ఉంది.

నేను కూడా తొలినాళ్లలో భావకవిత్వం రాసేటప్పుడు షెల్లీ, కీట్స్, బైరన్ మొదలైన ఇంగ్లీషు కవులనూ, ఫ్రెంచి సింబలిస్ట్ కవులనూ తదేకదీక్షతో చదివినవాణ్ణే! కానీ తీరా తెలుగులో రాసేసరికి కృష్ణశాస్త్రి ప్రభావం కొట్టవచ్చినట్టు కనబడేది. ఒకటే కృష్ణశాస్త్రి, లేదు విశ్వనాథ వీరిద్దరి సర్వపరిష్వంగం నుంచి తప్పించుకోవడానికి నేను భావకవిత్వానికే 'వీడ్కోలు' చెప్పవలసి వచ్చింది.

చిన్నప్పుడు నా చేత మా నాన్న సులక్షణసారం చదివిస్తే నాలో ప్రాపంచిక చైతన్యం వికసిస్తున్న వయస్సులో నా ఆలోచనల్ని కమ్యూనిజం వైపు మళ్లించింది అబ్బూరి రామకృష్ణ రావుగారు.

"లెనిన్ ఏమన్నాడో తెలుసా? అక్టోబరు విప్లవం విజయవంతమైన తర్వాత తనకు కనీసం ఇరవై యేళ్లు మరో ప్రపంచ యుద్ధం లేని వ్యవధి కావాలన్నాడు. అంటే ఆ వ్యవధిలో ఒక కొత్తతరం రూపొందుతుంది. యువతరం. అదే కమ్యూనిజాన్ని కాపాడే కవచం!" అన్నారు రామకృష్ణ రావుగారు. అలాగే 1917 తర్వాత 22 ఏళ్లకి గానీ (1939లో) రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం కాలేదు. లెనిన్ కోరిన దానికంటే ఎక్కువ వ్యవధే లభించింది. ఫలితం అందరికీ తెలిసిందే!

"ఇవాళ పేపర్లో వొరోషిలోవ్ స్టేట్‌మెంట్ చదివేవూ!" ఇది '37లోనో, 38లోనో అనుకుంటాను. ఫీల్డ్‌మార్షల్ వొరోషిలోవ్ సోవియట్ సర్వసైన్యాధ్యక్షుడు. "ప్రపంచంలోని అన్ని దేశాల సైన్యాలూ ఒక్కసారి దండెత్తి వచ్చినా తిప్పికొట్టగల శక్తి మాకుంది" అన్నాడాయన. ఆ రోజుల్లో సోవియట్ యూనియన్ మాత్రమే సామ్యవాద దేశం.

"ప్రపంచాన్ని కుదిపేసిన పదిరోజులు" అనే పుస్తకాన్ని, క్రోపోర్కిన్ రచనల్నీ నాచేత చదివించింది అబ్బూరి వారే. వారి సహచర్యం వల్లనే చాలాకాలం నేను రాయిస్టుగా చెలామణీ అయ్యాను. కానీ విచిత్రం ఏమిటంటే ఎమ్.ఎన్.రాయ్ గ్రంథాలేవీ చదవమని అబ్బూరివారు నాకివ్వనూ లేదు. నేను స్వయంగా కొని గానీ, సంపాదించి గానీ చదవనూ లేదు. లెనిన్‌తో భుజం భుజం రాసుకొని తిరిగిన వ్యక్తిగా మానవేంద్రనాథరాయ్ నాకెప్పుడూ మానవీయుడే!

విశాఖపట్టణంలో హార్బరూ, విశ్వవిద్యాలయమూ, నాలో యవ్వనమూ ఇంచుమించు ఏకకాలంలోనే ఆవిర్భవించాయి. అప్పుడు అబ్బూరి రామకృష్ణారావుగారే నా హార్బరూ, విశ్వవిద్యాలయమూను. సగటున రోజుకో కొత్త పుస్తకం చదివించేవారాయన. వాల్తేరుదాకా నడుచుకుపోయేవాణ్ణి. అబ్బూరివారిచ్చిన పుస్తకం చదువుతూ సముద్రతీరం మీదుగా ఏరాడకొండదాకా నడుచుకు వచ్చేవాణ్ణి. చింకిగుడ్డలు, కాళ్లకు జోళ్ళుండేవికావు. అలలు నా కాళ్లనీ, షరాయినీ తడుపుతున్నాయనే స్పృహ కూడా ఉండేదికాదు.

భావ కవిత్వానికి కడసారిగా గుడ్‌బై కొట్టి "మహాప్రస్థానం" గీతాలు రాస్తున్న రోజులవి. రైటర్స్ మానిఫెస్టో చదవమని నాకిచ్చాడు. అర రావుకంటే వచ్చిన ప్రోగ్రెసివ్ పత్రం నా మీద చెరగని ముద్రవేసింది. దాని ప్రభావంతోనే "ప్రతిజ్ఞ" అనే గీతం రాశాను. "పొలాలనన్నీ హలాలదున్నీ" ఇత్యాదిగేయం. మానిఫెస్టో సారాంశం అంతా దించేశానని మెచ్చుకున్నారు అబ్బూరివారు. "ఘర్మజలానికి, ధర్మజలానికి, ఘర్మజలానికి" పూరణం కోసం వేసిన అర్థంలేని మాట అనుకున్నారో యేమో! కానీ మరుక్షణమే తేరుకుని "ఔను. 'ధర్మోదకం' అనే ప్రయోగం మన సంప్రదాయంలోనిదే" అన్నారు. ఒక గీతాన్ని అంతగా స్తనశల్య పరీక్ష చేస్తారాయన.

మాక్స్ నార్డన్ అనే జర్మన్ పండితుడు ఆనాటి యురోపియన్ కవితాధోరణులను దుయ్యబట్టుతూ రాసిన 'డి-జనరేషన్' అనే గ్రంథాన్ని చదివేను. అందులో ఉదహరించిన ఫ్రెంచికవితలు (ఇంగ్లీషు తర్జుమాలో) నన్ను మిక్కిలిగా ఆకర్షించాయి. అందరికన్నా బహుశా ఎక్కువ చీవాట్లు తిన్న బోదిలేర్ నన్ను అందరికన్నా ఎక్కువ ఆకట్టుకున్నాడు. అతని అభిమానకవి ఎడ్గార్ అల్లన్ పోయె అని తెలుసుకున్న నాకు ఇనుమిక్కిలి సంతోషం కలిగింది. ఈ ఇద్దరు కవుల ప్రభావం "మహా ప్రస్థానంలోని 'ఒకరాత్రి, కేక, ఆకాశదీపం' వంటి కవితాఖండికల్లో సుస్పష్టంగా కనిపిస్తుంది.

ఆంధ్రా యూనివర్శిటీ లైబ్రరీలో చదవవలసిన పుస్తకాలన్నీ చదివేశాననుకున్న నేను హిందూ రీడింగు రూమ్ లైబ్రరీ చేత కొందరు నోబెల్ బహుమతి గ్రహీతల పుస్తకాలు కొనిపించాను. అప్పుడు రీడింగ్ రూమ్ కార్యనిర్వాహక వర్గానికి ద్వారం జగన్నాథరావు అధ్యక్షుడు. నేనొక కమిటీ మెంబర్ని. రెండుమూడు వందల రూపాయలు ఖర్చుపెట్టించి ఇరవై ముప్పయ్ పుస్తకాలు మాత్రమే కొనిపించినందుకు ద్వారం నన్ను తెగ చీవాట్లు పెట్టాడు. ఛార్లెస్‌గార్విస్, ఎడ్గార్ వాలెస్ లాంటి వాళ్లవయితే మన లైబ్రరీకి కనీసం రెండువందల పుస్తకాలయినా వచ్చేవని వాపోయాడు. "వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో నీ ఇష్టం వచ్చిన పుస్తకాలు కొనిపించు, నేనేమీ అడ్డుతగల"నన్నాడు. అలాగే అడ్డుతగలలేదు. లైబ్రరీ పుస్తకాల సంఖ్యాబలం బాగా పెరిగింది. గుణం విషయంలో నాకూ జగన్నాథరావుకీ ఎప్పుడూ అభిప్రాయభేదమే. అయినా షెర్లాక్‌హోమ్స్ కథలూ, నవలలూ అన్నా పి.జి వోడ్ హవుస్ హాస్యరచనలన్నా మా ఇద్దరికీ చాలా ఇష్టమే.

విశాఖపట్టణంలో హార్బరూ, విశ్వవిద్యాలయమూ, నాలో యవ్వనమూ ఇంచుమించు ఏకకాలంలోనే ఆవిర్భవించాయి. అప్పుడు అబ్బూరి రామకృష్ణారావుగారే నా హార్బరూ, విశ్వవిద్యాలయమూను. సగటున రోజుకో కొత్త పుస్తకం చదివించేవారాయన. వాల్తేరుదాకా నడుచుకుపోయేవాణ్ణి. అబ్బూరివారిచ్చిన పుస్తకం చదువుతూ సముద్రతీరం మీదుగా ఏరాడకొండదాకా నడుచుకు వచ్చేవాణ్ణి. చింకిగుడ్డలు, కాళ్లకు జోళ్లుండేవికావు. అలలు నా కాళ్లనీ, షరాయినీ తడుపుతున్నాయనే స్పృహ కూడా ఉండేదికాదు.

'అనాతోల్ ఫ్రాన్స్'నీ, 'సింక్లేర్ లూయిస్'నీ (నేను కొనిపించిన గ్రంథాలు) ఆవురావురుమని నేను చదువుతూ ఉంటే ఇన్నేసి వందల పేజీల పుస్తకాలు చదవడానికి ఎంత ఓపిక ఉంది నీకు, అని జగన్నాథరావు నన్ను గేలిచేసేవాడు. కానీ సింక్లేర్ లూయిస్ నవలలు చదువుతున్నట్లుండేది నాకు. అది అమెరికన్ ఇంగ్లీషు. అందుకే కాబోలు బెర్నార్డ్‌షా అమెరికన్లకీ బ్రిటీషు వాళ్లకీ ఒక్కభాషలో తప్ప మిగిలిన అన్నింటిలోనూ సారూప్యం ఉందని చమత్కరించాడు!

జాన్‌మేస్‌ఫీల్డ్ అనే ఇంగ్లీషు కవి "కార్గోస్" అనే మూడు శ్టాంజాల చిన్నగీతం రాశాడు. మొదటి చరణం ఈ పదాలతో ప్రారంభమవుతుంది: క్విన్‌క్వరీమ్ ఆఫ్ నినేవహ్.

ప్రాచీనకాలపు నౌక. అందులో ఆనాడు అమూల్యంగా భావించే వ్యాపారపు సరుకులు.

అలాగే రెండవ శ్టాంజా: స్టేట్‌లీ స్పానిష్ గాలియన్, అందులో మధ్యయుగాల పరిమళ ద్రవ్యాలూ, ఇత్యాదులు.

మూడోది: "డర్టీ బ్రిటిష్ కోస్టర్ విత్ ఎ సాల్ట్ కేక్డ్ స్మోక్ స్టాక్" ఇందులో ఇనుమూ, బొగ్గూ!

ఆధునిక యుగస్వభావాన్ని సూచిస్తూ!

విశాఖపట్టణం హార్బరులోకి ఇలాంటి పొగనౌకలెన్నో వచ్చేవి. అవన్నీ నాకు మేస్‌ఫీల్డ్ గీతాన్ని జ్ఞాపకం చేసేవి. అతను రాసిన సాల్ట్ వాటర్ బల్లాడ్స్ నేను ఆవురావురని చదివేవాణ్ణి. బ్రిటిష్ నావికుల, నౌకాయానాల కష్టసుఖాల గీతాలవి. అందులోని భాష మర్యాదస్తుల ఇంగ్లీషుకాదు.

తర్వాత తెలిసింది నాకు, అంతకుముందే రడ్యార్డ్ కిప్లింగ్ బ్రిటిష్ సోల్జర్ల భాషలో బర్రాక్‌రూమ్ బల్లాడ్స్ రాశాడని. అవీ చదివాను నేను. అయినా మేస్‌ఫీల్డ్ మీద నా గౌరవం ఏమాత్రమూ తగ్గలేదు. ఒక కవి ప్రభావం ఇంకొక కవిమీద పడడం అనేది కవితాజగత్తులో సర్వసాధారణమే. అతనిదే 'ఎ కాన్‌సెక్రేషన్' అనే గీతం.

ఎవరి గురించి రాయనో, ఎవరి గురించి రాస్తానో అని వివరించి చెప్పే గీతం ఇది. నా కవిత్వాన్ని ప్రభావితం చేసిన అనేకానేక రచనల్లో ఇది అత్యంత ముఖ్యమైనది.

ఇంగ్లీషు సాహిత్యం మనదేశీయ భాషాకవులందరి మీదా సుస్పష్టమైన ప్రభావాన్ని ప్రసరించిందనడానికి సందేహం లేదు. ముఖ్యంగా ఇది మనందరిలోనూ "స్వేచ్ఛాప్రియత్వం" అనే సద్గుణాన్ని ప్రజ్వరిల్లజేసింది. బానిసతనంలో మగ్గుతున్న భారతీయులందరిలోనూ స్వాతంత్ర్యభావాలకు ప్రోదికల్పించింది. ఒక విధంగా బ్రిటిష్ వాళ్లు మన జాతీయ సమైక్యానికి బాగా తోడ్పడ్డారని చెప్పవచ్చు. "మనందరమూ ఇక పరాయిదేశానికి బానిసలమే" అన్న భావం ఒక్కటే ఈ సమైక్యానికి మూలం. అందుకే కవిత్వానికి ఆనాటి ప్రధానవస్తువులలో "స్వాతంత్ర్యం" ఒక ప్రముఖస్థానం వహించింది. "రాజకీయ స్వాతంత్ర్యాన్ని కోరడం ఆనాటి బ్రిటిష్ ప్రభువుల దృష్టిలో గొప్ప రాజద్రోహచర్యగా పరిగణించబడింది. వారు నిషేధించిన పాటలు, నాటకాలు అన్నీ ఈ స్వాతంత్ర్య సమరానికి సంబంధించినవే. "మాకొద్దీ తెల్లదొరతనము, దండాలు దండాలు భరతమాత!" అనే పాటలతోబాటు విశ్వనాథవారి "ఆంధ్ర పౌరుషం" అనే గ్రంథం హింసను ప్రబోధించడమే. ఈ అన్నిటిలోనూ నన్ను బాగా ఆకర్షించినది కవికొండల వెంకటరావు గారి "ఉయ్యాలా జంపాలా! భారత సజీవన బాలా! / పూరిత సత్యాగ్రహ శీలా! పరిభవ దు:ఖిత పాంచాలా!" అనేపాట! పంజాబు వధలను పురస్కరించుకుని రాసినపాట ఇది!

నీపుట్టు వెచ్చోట? మిన్నీట, మున్నీట!/నీ పురుడు ఏ నెలలో? వెన్నెలల క్రొన్నెలల!/..మొగల్ మరాటుల్ చేమంతుల్ / రసపుత్రల్ చేబంతుల్"...ఇలా నిరాఘాటంగా అది సాగిపోతుంది. ఇవన్నీ చదువుతున్నా, అటువంటి స్వాతంత్ర్యం మీద నేనేదీ రాయలేదు. కారణం అప్పటికే నా దృష్టి "ఆర్థిక స్వాతంత్ర్యం" మీద కేంద్రీకృతం కావడం!

సీనియర్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరగడానికి ముందు అప్పుడు నా వయస్సు పదేహేడేళ్లు. మా కాలేజీలో ఇంగ్లీషు, తెలుగు వ్యాసరచన పోటీలు జరిగాయి. ఇంగ్లీషు వ్యాసానికి హల్దిపూర్ సుమిత్రారావుకి, తెలుగు వ్యాసానికి నాకూ ప్రథమ బహుమతులు వచ్చాయి. సావిత్రీరావుకి (ఈ పేరు మా పార్థసారథి మాస్టారుగారు సుమిత్రారావుకి పెట్టింది) ఏ పుస్తకం బహుమానించారో జ్ఞాపకం లేదు కానీ నాకు మాత్రం 'వేమన పద్యాలు' సంపుటం లభించింది. యాదృచ్ఛికంగా జరిగిన ఈ సంఘటన భావకవిత్వపు ఊబిలో చిక్కుకున్న నన్ను బాగా ప్రభావితం చేసింది. ఆ సంపుటంలో వెయ్యి పద్యాలున్నాయి (ఇంకా ఎక్కువేమో). ఒక ఆటవెలదులే కాక, కందపద్యాలూ, గీతపద్యాలూ కూడా ఉన్నాయి. అవన్నీ వేమన రచనలే అన్న భ్రమ నాకు లేదు. అతని తర్వాతివారు చేర్చినవి కూడా ఉన్నాయని నాకు తెలుసును. అంతేకాక వేమనార్యుడు పనికట్టుకుని కూర్చుని తాటాకుల మీద గంటంతో తన పద్యాలు రాసి ఉండడు. అశువుగా చెప్పేవాడనీ, వాటిని జ్ఞాపకం ఉంచుకుని అతని శిష్యప్రశిష్యులు ప్రచారం చేశారనీ నాటికీ నేటికీ కూడా నా నిశ్చితాభిప్రాయం. ఏమయినా వేమ మకుటంతో ఉన్న పద్యాలన్నీ వాస్తవం వైపు నా జీవిత దృక్పథాన్ని మరలించాయి.

నాకు బహుమతిగా వచ్చిన పద్యసంపుటమంతా తప్పులతడక (ఈ మాటలు ఒక్క అచ్చుతప్పులను గురించి మాత్రమే నేననడం లేదు!). కవిత్వంలో ఎన్ని రకాల తప్పులుండకూడదని పండితులంటారో అన్నీ ఆ సంపుటంలో ఉన్నాయి. పునరుక్తులు, వ్యాకరణ దోషాలు, ఛందస్స్ఖాలిత్యాలు ఇలాంటివే ఎన్నో! కానీ ఇవేవీ వేమన మహాకవి కావడానికి అడ్డుపడలేకపోయాయి! వీటన్నిటినీ మించిన మహత్తర గుణం అదే నిజమైన కవిత్వం వేమన చెప్పిన పద్యాలలో ఉంది.

వేమన ప్రభావం ఒక్కసారిగా మీదపడి నన్ను హఠాత్తుగా మార్చివెయ్యలేదు. 1927 నుంచి 33 దాకా నేను సాంప్రదాయక ఛందస్సులలోనే, ముఖ్యంగా భావకవిత్వమే రాస్తూ ఉండేవాణ్ణి. గిడుగు పండితుని వ్యవహారిక భాషావాదం భావకవులందరి వలెనే నన్నుకూడా ఆకర్షించింది. అయినా వచనంలో మాత్రమే వాడుకభాష రాస్తూ పద్యాలలో శుద్ధశ్రోత్రియమైన గ్రాంధికాన్నే ఉపయోగించేవాణ్ణి. వాడుకభాషలో కవిత్వం రాయవచ్చునన్న ఊహకూడా అప్పట్లో నాకు తట్టలేదు. "ప్రభవ" ఖండకావ్య సంపుటిలో నేను చాలా శ్రద్ధగా అరసున్నాలనూ, బండిరాలనూ పాటించాను. మా కవితా సమితి అధ్యక్షుడు మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు వీరగ్రాంధికవాది. శ్రీరంగం అనే నా ఇంటిపేరును శ్రీరంగము అని రాయమన్నారు. కానీ నేను రాయలేదు.

కవిత్వం రాసే తొలిరోజుల్లో నేను కృష్ణశాస్త్రినీ, విశ్వనాథనీ విపరీతంగా అనుకరించాను. అయితే నేను రాస్తున్నది మంచి కవిత్వం కాదనే బాధా, ఇతర కవుల ప్రభావం నుంచి బయటపడాలనే తపనా నన్నెప్పుడూ అంటిపెట్టుకుని ఉండేవి. "ప్రభవ" తర్వాత చాలాకాలం దాకా నేను అనుకరణ రచనలే చేశాను. అలా చేస్తున్నానన్న వాస్తవాన్ని కూడా నేనంగీకరించకపోలేదు. అందుకే వాటన్నిటినీ సంపుటీకరించి ప్రకటిస్తే ఆ గ్రంథానికి "మారు మ్రోతలు" అని పేరు పెట్టాలనుకున్నాను.

వాడుకభాషా, మాత్రాఛందస్సులు, వచన కవిత్వమూ నాకు అనుకరణా పరాయణత్వం నుంచి విమోచనం కలిగించాయి. అందుకు నేను ప్రప్రథమంగా గురజాడ వారికి(ఆయన వచన కవిత రాయకపోయినా) కృతజ్ఞత చెప్పుకోవాలి.

(శ్రీశ్రీ 'అనంతం' నుంచి...)

భావ కవిత్వానికి కడసారిగా గుడ్‌బై కొట్టి "మహాప్రస్థానం" గీతాలు రాస్తున్న రోజులవి. రైటర్స్ మానిఫెస్టో చదవమని నాకిచ్చాడు. అర రావుకంటే వచ్చిన ప్రోగ్రెసివ్ పత్రం నా మీద చెరగని ముద్రవేసింది. దాని ప్రభావంతోనే "ప్రతిజ్ఞ" అనే గీతం రాశాను. "పొలాలనన్నీ హలాలదున్నీ" ఇత్యాదిగేయం. మానిఫెస్టో సారాంశం అంతా దించేశానని మెచ్చుకున్నారు అబ్బూరివారు. "ఘర్మజలానికి, ధర్మజలానికి, ఘర్మజలానికి" పూరణం కోసం వేసిన అర్థంలేని మాట అనుకున్నారో యేమో! కానీ మరుక్షణమే తేరుకుని "ఔను. 'ధర్మోదకం' అనే ప్రయోగం మన సంప్రదాయంలోనిదే" అన్నారు. ఒక గీతాన్ని అంతగా స్తనశల్య పరీక్ష చేస్తారాయన.

కవిత్వమ్

మహా శ్రీశ్రీ

నేను సైతం అంటూ
అందరూ
శ్రీశ్రీ కవితా స్వరాలు
ధరించే వారే
ఉద్ధరించే వారే
కరువు
మంచితో కరచాలనం
చెడుపై కరవాలం
శ్రీశ్రీ కవితాసారం
సాహితీ సాగర మథనం
అమృతం - మహాప్రస్థానం
గరళకంఠుడు శ్రీశ్రీ
కోరింది పావురాయి
రాసింది చెకుముకిరాయి
విసిరింది వడిసెలరాయి
దేహీ అని యాచించే
దోనీళ్లు కాదోయ్
పిడుగులైనా ఒడిసిపట్టే
పిడికిళ్లు కావాలన్నాడు
ఎగరేసిన ఎర్రబావుటా
పూరించిన విప్లవశంఖం
కదిలించిన జగన్నాథ రథచక్రాలు
ఎవరి కళ్లైతే

నెత్తుటి సూర్యులై
నిప్పులు కక్కుతూ వుంటాయో
అవే శ్రీశ్రీ కళ్లు
పైకి లేచిన పిడికిళ్లు
మొహాల మీద
పిడుగులైనప్పుడు
బండబారిన గుండెల మీద
పిడిగుద్దులైనప్పుడు
శ్రీశ్రీ కవిత
సత్తువేమిటో తెలియవస్తుంది
సముద్రమంత ఆవేశం
ఉద్వేగ భరితం
ఉత్తేజ కెరటం
అతని ఆదర్శాల ఏరు
సజీవం
అందాలు ఆస్వాదిస్తూ
ఏటిగట్టునే మన ప్రయాణం
ఓ మహాకవీ
మరణం సహజం
మరణంలోనూ జీవనం
అమృతం
ఓ మహాకవీ వందనం
తెలుగు కవితకు వందనం
తెలుగు భాషకు వందనం
తెలుగు కవులకు వందనం

- మంత్రి లక్ష్మీనారాయణ

బ్రతుకు తేరు

ఎవరికీ ఏమీ కాని
ఏకాంతవాస సామ్రాజ్యానికి
అధినేత్రిని
అంగాన్ని వీధిలోకి విసరందే
ఆకలిని సముదాయించలేని నిశీధిగాయాన్ని
బుసకొట్టే నీ కోరికల కాష్టంలో
రగిలిపోతున్న ఒక్కో క్షణం
నాకు జీవన్మరణ 'రణం'
నీ వికృత చేష్టల నడుమ
ఒరుసుకుపోయే
శరీరంతో
చస్తూ...! బ్రతుకుతూ...!!
బ్రతకడం కోసం
చస్తూ...!!
స్పర్శాజ్ఞానం కోల్పోయిన
దేహంతో
ఆనందించే నువ్వు!
ఆకలి విస్ఫోటనంలో
తెగిపడిన పేగులను ఏకం చేసే ప్రయత్నంలో నేను!!



- కడెం లక్ష్మీ ప్రశాంతి

రెక్కల విన్యాసం

పిడికిలి చూస్తే చాలు
మధ్యాహ్నం సూర్యుడు
జ్ఞాపకానికి వస్తాడు...
వర్ణనాతీతం
విప్లవం...!
♦♦♦
కిందపడ్డావా
పర్వాలేదు
గుణపాఠం
జీవితానికి మలుపు
ఓటమి
ఒక కనువిప్పు....!
♦♦♦
విడిపోవడం
కలవడం
నిజస్నేహానికి
నిదర్శనం
మనసు ఊయల...!
♦♦♦

మింగేస్తారు
కొందరు లంచాలు
మరి కొందరు
ఆకలిని
అవే కారణాలు
పోరాటానికి...!
♦♦♦
నమ్మిన సిద్ధాంతం
పట్టి వేళ్లాడకు
సమాజం చెత్తదని
దూషించకు
మార్పు
నిత్య చైతన్యం...!
♦♦♦
కొందరికి పదవొస్తే
పిచ్చి కుదుర్తుంది
మరికొందరికి
పిచ్చెక్కుతుంది
పదవి
మేడిపండు...!

- తులసీరాం

సినిమా కబుర్లు

ఓంపురి హృదయ ఘోష...

జీవితమే ఎవరికైనా పాఠాలు నేర్పిస్తుంది. అంతర్జాతీయ స్థాయి నార్జించిన వైవిధ్య నటుడు ఓంపురి సంగతి అలానే వుంది. నటనా సామర్థ్యమే గీటురాయి అయితే ఓంపురి ఇప్పటికే అమితాబ్ బచన్, దిలీప్ కుమార్ వంటి వారి సరసన కూచోవలసింది. బాలీవుడ్‌లో విజయ సూత్రాలంటూ కొన్ని వుంటాయని ఓంపురి వంటి వారు తెలుసుకోలేకపోయారు. ఎప్పుడైనా ఏదైనా కాస్త అర్థమైనా అది ప్రయోగాలకే పరిమితమవుతుంది. ఎంతో కష్టపడి నిర్మించుకున్న ప్రతిష్ట కాస్తా వివాదాస్పదమైపోతుంది. అయితే ఎట్టకేలకు ఓంపురి కూడా నిజాలు గ్రహించక తప్పలేదు. అందుకే ఆయన గతంలో వలె గాక ఇప్పుడు మీడియాకు బాగా అందుబాటులో వుంటున్నారు. పత్రికలవారితో హాయిగా కలసిపోయి మాటామంతి కలుపుతున్నారు.

తమకు ప్రత్యేక ఇంటర్వ్యూలు కావాలని అడిగితే నిరభ్యంతరంగా మంజూరు చేస్తున్నారు. తాను సరైన వాతావరణంలో వుంటున్నానని కూడా చెప్పుకుంటున్నారు. ఒక విధంగా ఇది సరైన వైఖరి అని విమర్శకులు కూడా ఆమోదిస్తున్నారు. గత ఏడాది ఓంపురి నటించిన తొమ్మిది చిత్రాలు విడుదలైనాయి. 'వాంటెడ్, బాబర్, ఢిల్లీ 6, చల్ చలా చల్, కుర్బాన్, కుష్తి, క్యారీ ఆన్ పాండు' వంటి చిత్రాలు ఇందులో వున్నాయి.

'లండన్ డ్రీమ్స్'లో ఓంపురి అజయ్ దేవగన్ బాబాయిగా నటించాడు. ఈ చిత్రంలో సంగీతకారుడైన ఆయన సోదరుడు మరణిస్తాడు. భావోద్వేగానికి గురైన ఆయన కొడుకు వరుసయ్యే అజయ్ దేవగన్‌ను సంగీత కారుడు కాకుండా అడ్డుపడుతుంటాడు. దాంతో అతను బాబాయినుంచి దూరంగా వెళ్లిపోయి ఏవో పనులు చేసుకుంటూ గడుపుతుంటాడు. అయితే సంగీతంపై అతని తహతహ మాత్రం చల్లారదు. చివరకు అతనికి సల్మాన్‌ఖాన్ పరిచయమవుతాడు. ఇద్దరూ మంచి స్నేహితులవుతారు. అయితే తర్వాత వారిద్దరి మధ్య వృత్తిపరమైన స్పర్థలు తలెత్తుతాయి. ఆ దశలో ఓంపురి 'మధ్యవర్తి'గా వ్యవహరించవలసి వస్తుంది.

అంతా బాగానే వుంది. కాని ఈ పాత్ర చాలా చిన్నది. ఇలాంటివి తనకు ఏ మాత్రం సంతృప్తి కలిగించడం లేదని ఓంపురి బహిరంగంగానే చెబుతాడు. "అయినా ఎవరికి పట్టింది? నేనేం తారాపథంలో వెలగడం లేదు కదా?" అని బాధగా ప్రశ్నిస్తాడు.

ఇంతకూ ఈయన గతంలో ఎన్నో సంచలన చిత్రాల్లో ప్రధాన పాత్రలు ధరించిన నటుడే కదా! ఆ మాటే అడిగితే అవి మంచి నటుల కోసం సమర్థులైన దర్శకులు అన్వేషించిన పాత రోజులు. వారి చిత్రాలకు నటులు కావాలి గాని తారలు కాదనేవారని గుర్తు చేసుకుంటాడు. నిజంగానే ఆ దశలో ఆయన 'అకోశ్, అఘాత్, మ్యాచిస్ అర్ధసత్య' వంటి చిత్రాల్లో ప్రధాన పాత్రల్లో కనిపించాడు. అలాగే దూరదర్శన్‌లోనూ 'కాకాజీ కహే, డిస్కవరీ ఆఫ్ ఇండియా' వంటి విశిష్ట ధారావాహికల్లో అగుపించాడు. అయితే తను గతంలోకి వెళ్లాలనుకోవడంలేదని భవిష్యత్‌పైనే తన దృష్టి వుందని ఓంపురి స్పష్టంగా చెబుతాడు.

ఇప్పుడు బాలీవుడ్‌లో మనకు మంచి దర్శకులు నిజంగా కొద్ది మందే వున్నారు. అశుతోష్ గోవార్కర్, మాధుర్ భండార్కర్, విశాల్ భరద్వాజ్, ప్రకాశ్ ఝా వంటి కొద్ది మంది మాత్రమే... కాని వారంతా నాకు పాత్రలు ఇవ్వగలరా? ఏటా మనం 800 చిత్రాలు రూపొందిస్తాము. అందులో విజయం సాధించేవి 20లోపే. మనం అతి పెద్ద పరిశ్రమగా వుండికూడా ఇలాటి స్థితి నెదుర్కోవడం నిజంగా సిగ్గుచేటు అంటాడు ఓంపురి. తనకు వేషాలు దక్కలేదన్న దుగ్ధ కూడా ఇందులో కనిపిస్తుంది.

ఈ నిరాశా నిస్పృహలతోనే ఓంపురి పంజాబీ భాషలోనూ ప్రయోగాలు చేశాడు. ఇంగ్లీషు చిత్రాల్లోనూ నటించాడు. 90వ దశకంలో వచ్చిన 'మై సన్ ఈజ్ ఫెనటిక్, ఈస్ట్ ఈజ్ ఈస్ట్ ఆ పెరోల్ ఆఫీసర్' వంటి చిత్రాల కారణంగా ఆయన హాలివుడ్‌కు కూడా సుపరిచితుడైనాడు. 'సిటీ ఆఫ్ జాయ్, వోల్ఫ్, ద ఘోస్ట్ అండ్ ద డార్క్‌నెస్, ద హ్యాంగ్ మన్' వంటి ఆయన చిత్రాలు బాగా పేరు తెచ్చిపెట్టాయి. 2007లో చార్లీ విల్సన్ అందించిన 'వార్' చిత్రంలో ఆయన పాకిస్తాన్ మిలిటరీ నియంత జియా వుల్ హక్ పాత్రలో నటించి చాలా చాలా మెప్పించారు. అదో మధుర స్మృతిగానే ఆయన దాచుకున్నారు. హాలివుడ్‌లో నా వంటి ప్రతిభావంతుణ్ని వదులుకోరు. 70 ఏళ్ల వృద్ధుడైనా అక్కడ హీరో పాత్ర ధరించవచ్చు. వాళ్లు వయస్సు మళ్లిన కళాకారులను కూడా పట్టించుకుంటారు అని ఓంపురి మెచ్చుకుంటాడు.

అయితే 'వెడ్నస్‌డే, సారాంశ్' వంటి చిత్రాలను చూస్తే హిందీ పరిశ్రమ కూడా సీనియర్లకు సముచిత గౌరవం ఇచ్చినట్టు కనిపిస్తుంది. ఈ విధమైన చిత్రాలెన్ని వస్తున్నాయన్నదే ప్రశ్న. మనం గతం నుంచి నేర్చుకోవాలి. వి.శాంతారాం మెహబూబ్ వంటి దర్శకులు సాహిత్యం ఆధారంగా తమ చిత్రాలు రూపొందించేవారు. మనం మరోసారి ఆ మార్గంలో ఎందుకు పయనించకూడదు? సాహిత్య వనరులను మధించేట్టయితే కథలూ సందేశాలు కూడా దొరుకుతాయి. ఫైజ్, ఫరజ్ వంటి వారు రాసిన కవిత్వం కూడా ఉపయోగపడుతుంది అని ఆయన సూచనలు చేస్తున్నాడు. తనకిచ్చే డబ్బు చాలదని కూడా ఓంపురి ఫిర్యాదు. నేను 200 చిత్రాల్లో నటించాను. కాని నా దగ్గర 200 కోట్లు లేవు.. వున్నది 32 కోట్లే అని ఆక్రోశిస్తాడు.

ఇంత బాధపడే బదులు గొంతెత్తి నిరసించవచ్చు కదా నిక్షేపంగా.. అయితే నా గొంతు వినేవారెవరు? నేను స్టార్‌ను కాను షారుక్ ఖాన్‌లా... ఇలా అంటూనే ఓంపురి నవ్వుల్లో మునిగిపోతాడు. మొదట అమితాబ్ బచన్ అనే వారు. ఇప్పుడు షారుక్‌ఖాన్ పేరు స్మరిస్తున్నారు. నేను దీనిపై కొన్నిసార్లు మాట్లాడాను. తర్వాత గమ్మున కూచున్నాను అని వ్యాఖ్యానించాడు. ఇవన్నీ ఓంపురి మనసులో బాధకు వ్యక్తీకరణలే!

'క్యారీ ఆన్ పాండు'లో తన పాత్ర ఆయనకు బాగానే నచ్చింది. ఈ చిత్రం పోలీసులపై వ్యంగ్య వ్యాఖ్యానం. 'కుస్తీలో' ఆట విరమించి శిక్షణకు పరిమితమైన వస్తాదుగా నటించాడు. ఆయన శిష్యులు తన తరపున పోరాడి కాపాడతారు.

ఇటీవలనే ఓంపురి ఒక దగ్గు మందు అడ్వర్టయిజ్‌మెంట్‌లో నటించాడు. "మా వంటి బాబాయిలు, మామయ్యలకు కూడా మార్కెట్ యాడ్స్‌లో చోటు లభిస్తుందంటే ఫర్వాలేదు. నేను సబ్బులు, తైలాలు వగైరాలన్నిటికీ ప్రచారం చేసి పెడతాను. సిగరెట్లకు మాత్రం చేయను.. రియాల్టీ షోలలో కనిపించడానికి కూడా అభ్యంతరం లేదు. కాకపోతే వాళ్లు షారుక్ ఖాన్‌కు ఇచ్చినంత నాకూ ఇవ్వాలి" అంటూ ముక్తాయించాడు...ఇంతకూ ఈ ప్రవృద్ధ నటుని హృదయ ఘోష వినేవారెవరైనా వుంటారా???

- పీపీ

సీరియల్

వియత్నాం గెరిల్లా

జరిగినకథ:

హోవ్, లువాంగ్‌లు సావో బీచ్ నుండి వస్తుండగా శత్రువులు గుర్తించి ఆగమంటారు. వాళ్లు ఆగకుండా పరిగెత్తడంతో తుపాకులతో కాల్చడం మొదలెడతారు. అయినా శత్రువులకు అందకుండా పరిగెత్తి దగ్గరలోని పల్లెలో తెలిసిన ఒక ఇంట్లో జొరపడతారు. ఆ ఇంటి యజమాని వారిని రహస్య గృహంలో దాచిపెడతాడు. శత్రువులు వారిని వెంబడిస్తూ ఆ ఇంటి యజమానిని 'ఎవరైనా ఇక్కడికి వచ్చారా?' అని అడుగుతాడు. అతడు లేదని చెప్తాడు. అయినా శత్రువులు ఇల్లంతా సోదా చేస్తారు. ఇంటిని తగులబెడితే బయటికి వస్తారన్న ఉద్దేశ్యంతో నిప్పంటిస్తారు. కాసేపటికి ఆ వేడికి, పొగకి తట్టుకోలేక వాళ్లు రహస్య గృహం నుండి బయటికొచ్చి పారిపోతారు. అది గమనించిన శత్రువులు వారిని కాలుస్తూ వెంబడిస్తారు. చీకటిపడడంతో కొంతదూరం వెళ్లాక శత్రువులు ఆగిపోతారు. హోవ్ లువాంగ్ సాయంతో పల్లె చేరుకుంటుంది. కమిటీ సభ్యులు హోవ్ చేసిన సాహసానికి అభినందిస్తారు. అక్కడ డువాంగ్ హోవ్‌తో మాట్లాడుతుండగానే ఆమెకు నొప్పులు ప్రారంభమౌతాయి. హోవ్‌కు బాబు పుడతాడు. ఆ తరువాత...

మూలం: బుయ్‌డక్ ఆయ్

12వ భాగం

తెలుగు: కొల్లి సత్యనారాయణ

నా చేయి వదిలిపెట్టి తాతయ్య కోసం పరుగెత్తింది. బాబుకు పాలివ్వడానికి నేను సిద్ధమౌతుండగా, మామయ్య పరుగెత్తుకొచ్చి, "హోవ్ బ్రిడ్జిఎండ్ శిబిరంలోని వాళ్లు వస్తున్నారు. మన ఇల్లు సోదా చేస్తారని టాట్ చెప్పాడు.

"ఎక్కడికన్నా వెళ్తున్నారేమో? నాకు అనుమానంగా వుంది" అని చెప్పి మామయ్య బయటికి వెళ్లాడు. కొంచెం సేపటికి తిరిగి వచ్చి, "భూగర్భ గృహంలోకి వెళ్లు. ఊ త్వరగా. బాబును కూడా తీసుకెళ్లు. బాబును చూస్తే నువ్వు ఇక్కడే వున్నావనుకుంటారు" అన్నాడు.

త్వరత్వరగా బాబుకు చిన్న దుప్పటి చుట్టి మామయ్య వెంట రహస్య గృహంలోకి వెళ్లాను. జాగ్రత్తగా మమ్మల్ని రహస్య గృహంలోకి పంపి మూత వేశాడు. "ఇక్కడే వుండండి. నేను థై బయట వుంటాం. వాళ్లు వస్తున్నారు. త్వరపడు" అన్నాడు.

రహస్య గృహంలో మసక మసకగా వుంది. కింద ఇసుక తడిగా ఉండడం వల్ల నిలబడవలసి వచ్చింది. అప్పటికి బాబు పుట్టి ఆరు రోజులు. ఏడ్వడం, రొమ్ము కుడవడం మాత్రం తెలుసు. అయినా రహస్య గృహంలోకి వెళ్లవలసి వచ్చింది. ముందు ఏం జరగబోతోందో తెలియదు. చీకటిని చూసి భయపడడం తెలియదు.

రహస్య గృహం గట్టిగా మూసి వుంది. పక్క గోడల్లో ఉన్న చిన్నచిన్న కంతలు మినహా వెలుతురు వచ్చే మార్గం మరొకటి లేదు. బయటినుండి మాటలు స్పష్టంగా విన్పిస్తున్నాయి. గోడకు చెవి ఆనించి వినసాగాను. బలంగా అడుగులు వేస్తున్న బూట్ల చప్పుడు వినపడుతోంది. ఆ దుర్మార్గులు వస్తున్నారని వూహించాను. కొద్దిసేపట్లో ఇంట్లోకి వచ్చారు,

"నీ కోడలెక్కడ?"

"బయటికెళ్లింది"

"ఎక్కడికెళ్లింది?"

"హీప్ హాంగ్‌కు వెళ్లింది బాబు"

"అబద్ధమాడుతున్నావ్. ఇప్పుడు మేము అక్కడి నుండే వస్తున్నాం" అంటూ బెదిరించారు.

"అయ్యా! ఉదయం ఆమె అక్కడకు వెళ్లింది. దారిలో తప్పుకుని వుంటారు" అని చెప్పాడు మామయ్య.

"ఈ పిల్ల ఎవరు?"

"నా మనుమరాలు బాబు"

"బూదా హోవ్ కూతురు అవునా?"

"అవును బాబు"

తరువాత నాకు ఏమీ వినిపించలేదు. వెతకటానికి రెండో గదిలోకి వెళ్లారనుకుంటాను. కొంతసేపటి తర్వాత బయటికి వెళ్తున్న అడుగుల చప్పుడు వినపడింది. వాళ్లు వెళ్లిపోయి వుంటారనుకున్నా. మామయ్య వచ్చి తలుపు తీస్తాడని ఎదురుచూశా. కానీ వెంటనే రాలేదు. శ్రద్ధగా వింటున్నా. మామయ్య మాటలు కానీ, థై మాటలు కానీ వినపడలేదు. బాబునెత్తుకుని ఎక్కువ సేపు నిలబడి వుండడం వల్ల నా వెన్ను నొప్పి పెడుతోంది. వాళ్లు ఎక్కడకు వెళ్లివుంటారు? నేను కనపడలేదన్న కోపంతో వాళ్లను తీసుకెళ్లారేమో. ఆదుర్దా ఎక్కువైంది. కొద్దిసేపటికి ఇంట్లో అడుగుల చప్పుడు వినపడింది. నాకు సత్తువ వచ్చినట్లయింది. హఠాత్తుగా పేలుడు జరగడం వల్ల భూమి అదిరింది. ఆ అదురుకు నేను గోడకు కొట్టుకున్నా. బాబు పెద్దగా ఏడ్వసాగాడు. భయమేసింది. వెంటనే వాడిని రొమ్ముకు అదుముకున్నా. రెండో పేలుడుతో నేను ఎగిరిపడ్డాను. బాబు తిరిగి ఏడ్వసాగాడు. రెండు పేలుళ్ల మూలంగా రహస్య గృహం పైకప్పు నుండి ఇసుక రాలసాగింది. ఇసుక పడకుండా బాబుకు శాలువా కప్పాను. ఎక్కువసేపు తడిలో నిలబడడం వల్ల కాళ్లు చల్లబడ్డాయి.

ఇరుకు రహస్య గృహంలో కాలం నెమ్మదిగా, భారంగా గడుస్తోంది. పేలుడు తర్వాత ఏమీ వినపడడంలేదు. కొంత దూరంలో అరుపులు వినిపించాయి. మూలుగులు కూడా విన్పించాయి. మామయ్య గొంతు గుర్తుపట్టాను. కానీ, వెంటనే నిశ్శబ్దం ఆవరించింది.

సాయంకాలమైంది. చిన్న కంతల నుండి వస్తున్న వెలుతురు తగ్గిపోయింది. ఆ దుర్మార్గులు వెళ్లిపోయారు. ఒక చేత్తో బాబును పట్టుకుని

రెండో చేత్తో తలుపు ఎత్తడానికి ప్రయత్నించా. అలసివుండడం వల్ల తలుపు ఎత్తలేనేమోననుకున్నా. బలమంతా వుపయోగించి తలుపు ఎత్తా. అంతా సర్వనాశనమైన దృశ్యం తకనపడింది. మంచాలు, చాపలు, వలలు అన్నీ చిందరవందరగా పడివున్నాయి. కొన్ని వలలు చినిగిపోయి చింపిరి గుడ్డల మాదిరిగా వున్నాయి. భూమంతా దున్నినట్లుగా వుంది. నీళ్ల కుండలన్నీ బద్దలు కొట్టారు. సూర్యాస్తమయ సమయం కావడం వల్ల వెలుతురు చాలా పేలవంగా వుంది. ఇల్లంతా వెతికాను. మామయ్య గానీ, థై గానీ కనిపించలేదు. బాబునెత్తుకుని బయటికి పరుగెత్తాను. బీచ్‌లో ముఖం ఇసుకలో పెట్టుకుని పడుకున్న మామయ్య కనిపించాడు. థై మామయ్య వీపు తవుళ్లాడుతోంది. ఇద్దరూ ఒకరి పక్కన ఒకరు గుడ్డి వెలుతురులో వున్నారు. అక్కడికి పరుగెత్తాను. మామయ్యను లేవనెత్తుదామని వంగినపుడు సన్నగా గొణుగుడు శబ్దం వినపడింది. చేయి పట్టుకుని చూశాను. "ఎవరు?" హావ్ అని నెమ్మదిగా అన్నాడు. తల పైకెత్తి చూశాడు. అతణ్ణి వాటేసుకుని ఏడ్చాను. నన్ను గుర్తుపట్టలేదు. అప్పటికి బాగా చీకటిపడలేదు. భయంతో అతని వంక చూసేసరికి అతని కనుకొలుకుల నుండి రక్తం కారి చెంపల మీద, గడ్డం మీద పడి గడ్డకట్టివుంది. గడ్డమంతా రక్తంతో తడిచి, వెంట్రుకలు ఇనుపముళ్లలాగా నిక్కబొడిచి వున్నాయి.

"నాన్నా ఏమైంది?" అంటూ ఏడవసాగాను.

"ఏం లేదు. ఏం ఫర్వాలేదు" అంటూ నా కోసం తవుళ్లాడాడు. దగ్గరకు తీసుకుంటూ, అతనికి దగ్గరగా ముఖం పెట్టాను. "నాన్నా ఇక్కడ వున్నాను. నీ ఎదురుగానే వున్నాను"

తల పైకెత్తి చూశాడు. నిరాశతో, తన ముఖాన్ని చేతులతో కప్పుకుని "ఓరి దేవుడా! వాళ్లు నన్ను చంపేశారు" అంటూ ఏడవసాగాడు.

"నాన్నా! నన్ను చూస్తున్నావా?"

"ఆ! బాగున్నావా? బాబు ఎక్కడ?"

"నా చేతుల్లోనే వున్నాడు!"

బాబును చూడటానికి మామయ్య చేతులు సాచాడు. బాధతో నేను మరింత కృంగిపోయాను. జేబురుమాలుతో మామయ్య కళ్లు తుడవాలనుకున్నాను. కానీ ఒక చేతిలో బాబు వున్నాడు. మరొక చెయ్యి థై పట్టుకుని ఉంది. పిల్లలిద్దరూ ఏడుస్తున్నారు.

"నన్ను ఇక్కడే విడిచిపెట్టి వెళ్లండి. పిల్లల్ని సముదాయించి ఇంటికి తీసుకెళ్లు" అన్నాడు. గాలిలో చేతులు వూపుతూ "మంచు బాగా కురుస్తోంది. జాగ్రత్త"

"నాన్నా ఇంటికెళ్దాం"

లేచి నిలబడి 'థై నువ్వు ఇంటికి వెళ్లు' అన్నా!

"ఒక్కతే వెళ్లలేదు. భయపడింది"

"భయమెందుకు?"

థై నా చెయ్యి వదిలిపెట్టకుండా ఏడుస్తూనే వుంది.

"పిచ్చమ్మాయి. ఒక్కదానివే వెళ్తావా లేదా? నేను తాతను తీసుకొస్తాను" అని గట్టిగా అన్నా.

"అమ్మా అమ్మా...."

"హావ్! దానిని సముదాయించు. నేనొక్కడినే రాగలనులే"

ఆ మాటలు అంటూనే లేచి నిలబడ్డాడు. రొమ్మును అదిమిపట్టుకుని నడవసాగాడు. అయిదు అడుగులు వేశాడో లేదో ఇసుక మీద కూలబడిపోయాడు.

◆◆◆

అది ఏప్రిల్ నెల. చీకటి పడబోతోంది. సంవత్సరం పిల్లాడిని వీపున కట్టుకుని, నాలుగు సంవత్సరాల పిల్లను ఒక చేత్తో పట్టుకుని పొలాలగుండా పోతున్నాను. వేసుకున్న పథకం అమలు జరపడానికి సంవత్సరం పట్టింది. అదీ ఎన్నో బాధలు పడ్డ తర్వాత. భారం తగ్గించుకోడానికి పిల్లలకు దూరం కావలసి వచ్చింది. అంతకంటే మరో మార్గం లేదు. డువాంగ్ ఆనాడు చెప్పిన మాటలు ఇప్పుడు పూర్తిగా అర్థమయ్యాయి. స్త్రీలు ఎందుకు బాధపడతారో బోధపడింది. ప్రసూతి కేసులన్నింటికీ నేను హాజరు కావాలి. పురుడుపోసిన ప్రతి ఇంట్లోనూ ప్రతిఘటన ఉద్యమం పట్ల ఏ విధంగానైనా విశ్వాసం కలిగించాలి. పల్లెల మీద గ్రామాల మీద సైనిక శిబిరాల మూలంగా కమ్ముకున్న చీకట్లను తొలగించేందుకు జ్వాలను రగిలించాలి.

ఈ పనులు చేయాలంటే పిల్లల పోషణకు మరొక ఏర్పాటు చేయాలి. ఆ సాయంకాలం నేనూ, పిల్లలు పెందలాడే భోజనం చేశాం. చీకటి పడగానే సావో బీచ్‌లోని ఇంటి నుండి బయలుదేరి హీప్‌హంగ్‌లోని మల్బరీ తోటలను దాటి వెళ్లాం. కొంత దూరం వెళ్లగానే మల్బరీ తోటలోని ఒక ఇంట్లో మిణుకు మిణుకుమంటున్న వెలుగు కనపడింది. ఆ ఇంటి యజమానురాలికే పిల్లల బాధ్యత అప్పజెప్పబోతున్నా.

ఆ ఇల్లు పొలంలో ఒంటరిగా వుంది. ఇంటికి ఎదురుగా బీచ్ వుంది. ఇంటికి మూడు వైపులా ఎకరాల కొలదీ మల్బరీ తోటలు, గుమ్మడి తోటలు వున్నాయి. నక్కల అరుపులు విని చిట్టి థై నా చెయ్యి గట్టిగా పట్టుకుంది. కనపడుతున్న వెలుగును చూపించి 'అదిగో టువాట్ అత్తయ్య ఇల్లు' అని చెప్పా.

పాపకు సంతోషమైంది. టువాట్ అత్తయ్య బిడ్డను చూడటానికి పాప పలుసార్లు ఇక్కడకు వచ్చింది. తరువాత ఆ బిడ్డ చనిపోయింది. అందుకు ఆమె రోజుల తరబడి ఏడ్చింది. పాపంటే టువాట్‌కు ఎంతో ముద్దు. జామ్ తయారుచేయటానికి గుమ్మడికాయలు, పుచ్చకాయలు తేవడానికి పాపను పొలంలోకి తీసుకెళ్లేది. అందుకని టువాట్ అత్తయ్యను పాప ఎప్పుడూ కలవరిస్తూ వుంటుంది. ఇంటికి రాగానే నా చెయ్యి వదిలిపెట్టి పరుగెత్తుకెళ్లి తలుపుపై కొడుతూ కేకలు పెట్టింది. టువాట్ బయటికి వచ్చి పాపను ఎత్తుకుని "అన్నం తిన్నావా?" అని అడిగింది.

"తిన్నానత్తయ్యా"

"చాలా సేపటినుండి మీకోసం ఎదురుచూస్తున్నా. ఇంక రారేమో అనుకున్నా" అన్నది. ఇద్దరినీ ఎత్తుకుని వాళ్లతో చాలాసేపు కాలక్షేపం చేసింది. థై ఆనందానికి మేరలేదు. అత్తయ్యను వదిలి క్షణం కూడా వుండడంలేదు. చాలా పొద్దుపోయింది. బాబు నిద్రపోయాడు. పాప నిద్రపోకుండా మాదగ్గరే కూర్చుంది. పాప వుండడంతో పిల్లల విషయం మాట్లాడడం కష్టమైంది.

"పాపా పోయి పడుకో" అన్నా.

"నాకు నిద్ర రావడం లేదు"

"నిద్రపోతే రేపు అత్తయ్య పొలం తీసుకెళ్తుంది"

పాప నిద్రపోయిన తర్వాత "వెళ్లిపోతాను" అని టువాట్‌తో చెప్పాను.

"ఇప్పుడెక్కడికి వెళ్తావ్? నిద్రపోయి తెల్లవారిన తరువాత వెళ్దువు గాని" అన్నది. వీలుకాదన్నట్లు తలూపి, "చేయవలసిన పని చాలా వుంది. ఈ రాత్రికి హీప్‌లో వెళ్లాలి" అని చెప్పా.

మౌనంగా కూర్చున్నా. పిల్లల్ని విడిచిపెట్టి వెళ్లాలి. విచారం దహించి వేస్తోంది. ఈ రాత్రి వాళ్లకు దూరం అవుతాను. కఠిన పరీక్షలు, బాధలు ముందున్నాయి. ఇంక నాదగ్గర వుండరు. పిల్లల్ని టువాట్‌కు అప్పగిస్తున్నందుకు మనస్సులో తృప్తి వున్నా, ఆందోళన పడకుండా వుండలేకపోయాను. సంపాదనలో మిగుల్చుకున్న వందరూపాయల నోటు తీసి టువాట్ చేతిలో పెట్టి, "నిజం చెబుతున్నాను. వాళ్లు నా ఇల్లంతా దోచుకున్నారు. బియ్యం కూడా లేవు" అన్నాను.

టువాట్ అత్తయ్య ఎంతో విచారపడింది. చేతిలో డబ్బులు పెట్టగా కళ్లు నీటికుండలయ్యాయి.

(ఇంకా వుంది)

55 ఏళ్ల న్యాయ పోరాటం





శ్రీహరి

అది 1956 సెప్టెంబరు ఒకటి. మహబూబ్ నగర్‌కు ఆరు కిలోమీటర్ల దూరంలోని అప్పన్నపల్లి బ్రిడ్జి దగ్గర ఘోర రైలు ప్రమాదం. 121 మంది దుర్మరణం. రైల్వే చరిత్రలోనే అతి పెద్ద ప్రమాదం అది. రైల్వే శాఖ అధికారుల నిర్లక్ష్యానికి అదొక సజీవ సాక్ష్యం. ఓ పాతికేళ్లయువకుడు ఈ ప్రమాదాన్ని ముందే పసిగట్టి రైల్వేశాఖ అధికారులను అలర్ట్ చేసేందుకు ప్రయత్నించాడు. భారీ వర్షాలకు అప్పన్నపల్లి బ్రిడ్జి దగ్గర ఇరువైపులా మట్టి కోసుకుపోయి ఏ క్షణంలోనైనా కూలిపోవడానికి సిద్ధంగా వుందని, ఈ స్థితిలో రైలును ఆ బ్రిడ్జి మీదుగా పంపడం అంత శ్రేయస్కరం కాదని ఎంతగానో చెప్పి చూశాడు. స్టేషన్ మాస్టర్ అతని మాటలను పూర్తిగా పెడచెవిన పెట్టి రైలుకు పచ్చ జెండా ఊపాడు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైలును ముందుకు కదలనివ్వకూడదనుకున్నాడు ఆ యువకుడు. అంతే ఒక్క ఉదుటన రైలు బోగిలోకి దూకి చైను లాగాడు. శబ్దం చేసుకుంటూ రైలు ఆగిపోయింది. ఆ వెంటనే స్టేషన్ మాస్టరు, పోలీసులు వచ్చి అతణ్ణి ప్రశ్నించారు. రైలుకు పొంచి వున్న ప్రమాదం గురించి ఆ యువకుడు వారికి వివరించాడు. అయినా వినకపోవడంతో 'సరే నా ఫిర్యాదును తీసుకుని అప్పుడు అరెస్టు చేయండి' అని చెప్పాడు. ఆ ప్రకారమే ఫిర్యాదు తీసుకుని అతణ్ణి అరెస్టు చేశారు. అతని హెచ్చరికను పెడచెవిన పెట్టినందుకు రైల్వే శాఖ భారీ మూల్యమే చెల్లించుకోవాల్సి వచ్చింది. ఈ ప్రమాదాన్ని నివారించాలని శతవిధాలా ప్రయత్నించిన ఆ యువకుడే శ్రీహరి. ఇందుకు ఆయనను అభినందించాల్సింది పోయి రైల్వే శాఖ కేసులతో అవమానించింది.

మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎన్‌బి శ్రీహరి ప్రస్తుతం రామంతపూర్‌లో నివాసముంటున్నారు. శ్రీహరికి పాతికేళ్ల వయసులో పెళ్లి సంబంధం కుదిరింది. ఆ సమయంలోనే యువకులు గోవా విముక్తి పోరాటంలో పాల్గొనాలని దేశ నాయకులు పిలుపు ఇవ్వడంతో పెళ్లిని కూడా వాయిదా వేసుకుని గోవా విముక్తి పోరాటంలో పాల్గొన్నారు.

అంతకుముందు హైదరాబాద్ రాష్ట్ర విముక్తి పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా పాల్గొన్నారు. గోవా విముక్తి తరువాత అతనికి సికింద్రాబాద్ - ద్రోణాచలం నేషనల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బాధ్యతలు అప్పగించారు. యూనియన్ అధ్యక్షునిగా వున్న కాలంలోనే అప్పన్నపల్లి బ్రిడ్జి దగ్గర మరమ్మతు పనులను పరిశీలించారు. ఆ పనులను నిర్వహించిన ఇంజనీరును కలిసి బ్రిడ్జికిరువైపులా మట్టిపోయడానికి బదులు వంతెన పొడవును ఇరువైపులా పెంచుకోవడం ఉత్తమమని సూచించారు. వాటిని అధికారులు పెడచెవిన పెట్టారు. ఆ తరువాత నెల రోజులకే ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం జరిగిన నెల రోజులకే తమిళనాడులోని అరియలూర్ దగ్గర మరో ఘోర రైలు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో 104 మంది మరణించారు. నెల రోజుల వ్యవధిలోనే ఈ రెండు ఘోర ప్రమాదాలు జరగడంతో వీటికి నైతిక బాధ్యత వహించి అప్పటి రైల్వే శాఖ మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి తన పదవికి రాజీనామా చేశారు. శ్రీహరి చేసిన హెచ్చరికతో అధికారులు అప్రమత్తమై వుంటే ఆ ప్రమాదం జరిగి వుండేదే కాదు.

చైను లాగి రైలును ఆపాలని శ్రీహరి ప్రయత్నించడాన్ని అధికారులు ఎంతసేపూ నిబంధనల కోణం నుంచి చూడడమే తప్ప ఓ ఘోర ప్రమాదాన్ని నివారించాలన్న ఆయన తపనను అర్థం చేసుకోవడానికి ఏ దశలోనూ ప్రయత్నించలేదు. ప్రమాదం జరిగిన తరువాత కూడా అదే ధోరణిని కొనసాగించారు. వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టి టికెట్ లేకుండా ప్రయాణించి పట్టుపడిన వారు, జేబు దొంగలతో పాటు అతణ్ణి రైల్వే కోర్టులో విచారణకు నిలిపారు. చివరికి శ్రీహరి తప్పేమీ లేదని కోర్టు స్పష్టంగా తీర్పుచెప్పిన తరువాత కూడా అధికారుల ధోరణిలో మార్పు రాలేదు. శ్రీహరి సాహసోపేత చర్యకు 55 ఏళ్లు నిండాయి. ప్రయాణికుల ప్రాణాలు కాపాడేందుకు శ్రీహరి చేసిన ప్రయత్నాన్ని అభినందించడానికి బదులు ఆయనను మానసిక క్షోభకు గురిచేయడం ఏం న్యాయం? 'శ్రీహరి చర్య సరైనదే' అని ఒక్క లేఖ కూడా రాయని రైల్వే నిర్లక్ష్యాన్ని ఏమనాలి? వృత్తి రీత్యా న్యాయవాది అయిన శ్రీహరి ఈ కేసులో రైల్వేశాఖ తన పట్ల వ్యవహరిస్తున్న తీరుపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.

అప్పన్నపల్లి ప్రమాదం జరగగానే అప్పటి రైల్వేశాఖ మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి ఘటనా స్థలాన్ని సందర్శించి శ్రీహరి భుజం

ఈ వయసులో ప్రశాంత జీవితం గడపకుండా ఈ రికార్డులు, కేసులు ఎందుకు అని ఎవరైనా ప్రశ్నిస్తే ఆయన నవ్వుతూ "దేశభక్తి అనేది కేవలం సైనికులకు మాత్రమే పరిమితం కాకూడదు. పౌరుల్లోనూ దేశభక్తి ఉండాలి. ఇది నా దేశం, నా వాళ్లు, వీరి కోసం నేను ఏదైనా చేయాలి అనే భావన ఉండాలంటే బాధ్యతాయుతమైన పౌరులుండాలి. సమాజం మంచి కోసం చేసిన పనులకు కూడా వేధింపులు ఎదురయితే అంతా నాకెందుకులే అని మౌనంగా ఉంటారు. అలా ఉండకుండా ఎప్పటికైనా సత్యం గెలవాలనేదే నా తపన అందుకే ఈ ప్రయత్నం" అని చెబుతారు.

తట్టి అభినందించారు.

శ్రీహరి ముందుగా హెచ్చరించినా ఖాతరు చేయకుండా రైలుకు పచ్చజెండా ఊపి అధికారులే ఈ ప్రమాదానికి కారకులయ్యారన్న విషయాన్ని మీడియా లాల్ బహుదూర్‌శాస్త్రి దృష్టికి తీసుకువెళ్లింది. ఆయన శ్రీహరిని దగ్గరకు పిలిచి ఘటనకు సంబంధించిన ముఖ్యమైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇదంతా వింటున్న అప్పటి ఎంపి, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణ రెడ్డి శ్రీహరిని పిలిచి ఈ విషయంపై పార్లమెంటులో ప్రస్తావిస్తాను, రేపు ఇంటికి వచ్చి కలిసి వివరాలన్నీ చెప్పమని కోరారు. అనంతరం రావి నారాయణరెడ్డి ఈ విషయాలన్నీ పార్లమెంటులో ప్రస్తావించారు. కొంతమంది ఎంపీలు ఈ సందర్భంగా శ్రీహరి సాహసానికి గుర్తింపుగా అశోకచక్ర బిరుదు సిఫారసు చేశారు. అయితే తాను ప్రతిపక్ష పార్టీకి చెందిన వాడిననే ఉద్దేశంతోనే ప్రభుత్వం అప్పుడు ఎలాంటి అవార్డూ ఇవ్వలేదని శ్రీహరి అభిప్రాయం. ఆనాటి పార్లమెంటు రికార్డులను, 55 ఏళ్ల క్రితమే డక్కన్ క్రానికల్ దీనిపై రాసిన సంపాదకీయం, వార్తల క్లిప్పింగ్స్‌ను ఆయన ఇప్పటికీ భద్రంగా వుంచారు. న్యాయవిద్యలో పట్టభద్రుడైన శ్రీహరి ఇప్పుడు మానవ హక్కుల కమిషన్ దగ్గర తన కేసు తానే వాదించుకుంటున్నారు. రైల్వే జిఎంను కలిసేందుకు శ్రీహరి అనేకసార్లు ప్రయత్నించినా అవకాశం ఇవ్వలేదు. దాంతో ఒక అధికారిని ఎన్నిసార్లు కోరినా అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం మానవ హక్కుల ఉల్లంఘనే అంటూ శ్రీహరి మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అధికారిని కలవాలనుకున్న కారణం ఏమిటని కమిషన్ ప్రశ్నించినప్పుడు 55 ఏళ్ల చరిత్రను ఆధారాలతో పాటు చూపించారు. హైకోర్టు ప్రముఖ న్యాయవాది యడవల్లి శివరామశాస్త్రి రైల్వే కోర్టులో శ్రీహరి తరపున వాదించారు. 'శ్రీహరి ఉత్తమ పౌరుడు. ఎంతోమంది ప్రాణాలు రక్షించేందుకు బాధ్యతాయుతమైన పనికి పూనుకున్న అతణ్ణి సత్కరించడానికి బదులు శిక్షించడానికి పూనుకున్న రైల్వే అధికారుల చర్య గర్హనీయమైనది. ఇది భావితరాలను నిరుత్సాహపరిచే చర్య' అని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు. న్యాయవాది యడవల్లి శివరామశాస్త్రి తన జీవిత కాలంలో వాదించిన ఆసక్తికరమైన కేసులను వివరిస్తూ శ్రీహరి చైను లాగిన కేసుకు ఏకంగా ఒక చాప్టర్ కేటాయించారు. తీర్పు శ్రీహరికి అనుకూలంగా వచ్చినా అతనికి ప్రభుత్వం నుంచి కానీ రైల్వే నుంచి కానీ సరైన గుర్తింపు లభించకపోవడం పట్ల శివరామశాస్త్రి ఆవేదన వ్యక్తం చేశారు. రైలు ప్రమాదాన్ని నివారించేందుకు విశ్వ ప్రయత్నం చేసిన శ్రీహరి తపనను రైల్వే శాఖ మంత్రి గుర్తించారా అన్న హెచ్ వి కామత్, రావి నారాయణ రెడ్డి ప్రశ్నకు శాస్త్రి బదులిస్తూ ఆ యువకుడిని కలిసి మాట్లాడానని, కమిషన్ ముందు అతను వాంగ్మూలం ఇస్తాడని చెప్పారు.

చైను లాగి రైలును ఆపాలని శ్రీహరి ప్రయత్నించడాన్ని అధికారులు ఎంతసేపూ నిబంధనల కోణం నుంచి చూడడమే తప్ప ఓ ఘోర ప్రమాదాన్ని నివారించాలన్న ఆయన తపనను అర్థం చేసుకోవడానికి ఏ దశలోనూ ప్రయత్నించలేదు. ప్రమాదం జరిగిన తరువాత కూడా అదే ధోరణిని కొనసాగించారు. వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టి టికెట్ లేకుండా ప్రయాణించి పట్టుపడిన వారు, జేబు దొంగలతో పాటు అతణ్ణి రైల్వే కోర్టులో విచారణకు నిలిపారు. చివరికి శ్రీహరి తప్పేమీ లేదని కోర్టు స్పష్టంగా తీర్పుచెప్పిన తరువాత కూడా అధికారుల ధోరణిలో మార్పు రాలేదు. శ్రీహరి సాహసోపేత చర్యకు 55 ఏళ్లు నిండాయి. ప్రయాణికుల ప్రాణాలు కాపాడేందుకు శ్రీహరి చేసిన ప్రయత్నాన్ని అభినందించడానికి బదులు ఆయనను మానసిక క్షోభకు గురిచేయడం ఏం న్యాయం? 'శ్రీహరి చర్య సరైనదే' అని ఒక్క లేఖ కూడా రాయని రైల్వే నిర్లక్ష్యాన్ని ఏమనాలి? వృత్తి రీత్యా న్యాయవాది అయిన శ్రీహరి ఈ కేసులో రైల్వేశాఖ తన పట్ల వ్యవహరిస్తున్న తీరుపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.

హైదరాబాద్, గోవా విముక్తి కోసం సాయుధ పోరాటం జరిపిన యోధుడు శ్రీహరి. శ్రమశక్తి అవార్డు గ్రహీత. రావి నారాయణరెడ్డి, బిఎన్‌రెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్యలతో కలిసి జైలు జీవితం గడపడం తన జీవితంలో ఒక అద్భుత సంఘటనగా ఆయన భావిస్తారు. ఈ వయసులో ప్రశాంత జీవితం గడపకుండా ఈ రికార్డులు, కేసులు ఎందుకు అని ఎవరైనా ప్రశ్నిస్తే ఆయన నవ్వుతూ "దేశభక్తి అనేది కేవలం సైనికులకు మాత్రమే పరిమితం కాకూడదు. పౌరుల్లోనూ దేశభక్తి ఉండాలి. ఇది నా దేశం, నా వాళ్ళు, వీరి కోసం నేను ఏదైనా చేయాలి అనే భావన ఉండాలంటే బాధ్యతాయుతమైన పౌరులుండాలి. సమాజం మంచి కోసం చేసిన పనులకు కూడా వేధింపులు ఎదురయితే అంతా నాకెందుకులే అని మౌనంగా ఉంటారు. అలా ఉండకుండా ఎప్పటికైనా సత్యం గెలవాలనేదే నా తపన అందుకే ఈ ప్రయత్నం" అని చెబుతారు.

ఈ విషయంలో ఎనభై ఏళ్ల ఈ స్వాతంత్ర్య సమర యోధుని పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అభినందించాల్సిందే. రైల్వే శాఖ అధికారులు శ్రీహరి ఆవేదనను అర్థం చేసుకుని తగు దిద్దుబాటు చర్యలు చేపట్టడం ఎంతైనా అవశ్యం.

- స్ఫూర్తి

ముదురు

మీరు ఎన్నైనా చెప్పండి!
ఈ సారి సమ్మర్ క్యాంపుకు
వెళ్లనంటే వెళ్లను!!



సుడోకు

ఫ్రెండ్స్... మీకు సుడోకు గురించి తెలుసు కదా? ఏంచేయాలంటే అడ్డంగా, నిలువుగా ప్రతి లైనులోనూ, లోపలి చతురస్రంలోనూ ఒకటి నుండి తొమ్మిది వరకు అంకెలు ఒకసారి మాత్రమే వచ్చేట్టు ఖాళీ గళ్లను నింపాలి.

			5				6	
1		3						
				4				2
	5			2				1
9			6		7		2	
		4				3		
8					2			
		1		3		9		5
	4		9				8	



దారి చెప్పేస్తే పోలా..

పైన ఐదు రకాల ప్రాణులున్నాయి కదా. వాటన్నింటిని కలుసుకుంటూ బయటికి వెళ్లాలి ఎలా?

ఏంటో అవి!

హాయ్ ... కింది చిత్రంలో ఏం కనిపిస్తోంది? అందమైన అమ్మాయి ముఖం కనిపిస్తుంది కదా. అందులో ఆమె ముఖం ఒక్కటే కాదు ఇంకా కొంత మంది కనిపిస్తారు. మొత్తం ఎంతమంది ఉన్నారో కనిపెట్టి వాటిని సున్నా చుట్టండే.



గళ్లను పూరిద్దాం

నేస్తాలూ!...మేం కొన్ని క్లూలు ఇస్తున్నాం. అవి ఏంటంటే

(1) 8కి పైన 1, కుడివైపున 3 వుంటాయి.

(2) 7కి కింద 11, ఎడమవైపున 2 వుంటాయి.

(3) 6 కి పైవైపు 10, ఎడమవైపున 1 వుంటాయి.

(4) 5కి పైవైపు 9, ఎడమవైపు 7 వున్నాయి.

(5) 6కి కుడివైపున 4 వుంటుంది. వీటి ఆధారంగా పైన ఇచ్చిన గళ్లని 1 నుండి 11వరకు అంకెలతో పూర్తి చేయండి.

నేర్చుకుందాం



A	S	J	S	C	O	S	L	G	A	E	Z	T	G	N	A	Y	M	E
E	E	E	V	N	P	G	R	O	V	J	N	J	T	E	H	J	V	V
B	P	M	H	V	W	H	N	C	A	L	C	E	B	C	E	L	M	A
E	D	C	H	C	M	B	E	O	V	P	K	L	M	P	I	E	P	X
V	S	A	S	N	A	K	R	A	C	C	E	E	G	H	X	J	O	L
L	P	P	G	L	Z	A	V	M	I	M	U	N	U	A	O	H	I	I
O	R	I	N	O	C	O	O	B	I	P	I	D	I	R	N	M	R	I
I	H	M	T	Y	V	O	J	D	H	S	S	S	D	L	P	G	V	J
R	I	E	N	I	E	S	T	R	A	O	S	A	S	O	E	T	E	T
E	N	T	R	V	E	F	A	L	N	R	N	I	P	O	H	I	I	S
P	E	V	I	B	O	T	O	Y	D	H	O	O	S	A	U	B	R	C
C	G	E	U	G	E	L	U	H	J	B	G	L	M	S	E	R	G	B
E	I	N	V	S	R	K	G	E	V	Z	C	E	O	R	I	D	I	H
D	A	V	T	G	O	I	J	A	A	A	S	D	G	C	M	P	P	H
D	S	U	D	N	I	E	S	Y	M	M	E	K	O	N	G	I	P	V
Y	Y	A	R	R	U	M	G	V	A	B	J	C	J	Q	I	D	I	I
R	P	L	O	V	R	M	H	D	Z	E	H	V	D	P	E	W	H	A
E	D	N	A	R	G	O	I	R	O	Z	H	N	O	N	N	A	H	S
G	K	G	K	R	I	M	Z	A	N	I	V	O	A	V	O	P	M	M

ఎక్కడున్నాయో...!

చిన్నారులూ....కింద ప్రపంచంలోని ఇరవై నదుల పేర్లు వున్నాయి. అవి పైనున్న బాక్సులో అడ్డంగానో, నిలువుగానో ఎలావున్నా సరే గుర్తుపట్టి సున్నా చుట్టండి. 1.amazon, 2.mississippi, 3.nile, 4.missouri, 5.colorado, 6.volga, 7.ganges, 8.indus, 9.mekong, 10.murray, 11.seine, 12.limpopo, 13.orinoco, 14.tiber, 15.tigris, 16.yukon, 17.zanbezi, 18.euphrates, 19.danube, 20.elbe.

తేడాలు చెప్పాలోచ్

కిందున్న రెండు బొమ్మల్లో 6 తేడాలున్నాయి. అవేంటో, ఎక్కడున్నాయో చెప్పండి.





ఆరుతో నాలుగు ఎలా?

పక్కనున్న ఆరు అగ్గి పుల్లలతో నాలుగు త్రిభుజాలను చేయాలి. వాటిని మీరు ఎలాగైనా పెట్టొచ్చు.

జవాబులు

ఏంటో అవి?...
అమ్మాయి కళ్లు, ముక్కు, గడ్డం, తలమీద మనుషుల ఆకారాలున్నాయి.

తేడాలు ఎక్కడున్నాయో:
1. బిల్డింగ్ కి వున్న కిటికీలు 2.గోడకున్న పగుళ్లు, 3.బక్కెట్‌లో ఉన్న పిల్లి మీసాలు . 4.బక్కెట్ ముందున్న ఎముక . 5. బాతు తోక, 6.ఎలుగుబంటి పన్ను

ఆరుతో నాలుగు ఎలా?...:

గళ్లను పూరిద్దాం.:



సుడోకు...:

4	7	2	5	8	3	1	6	9
1	6	3	2	7	9	4	5	8
5	8	9	1	4	6	7	3	2
7	5	6	3	2	4	8	9	1
9	3	8	6	1	7	5	2	4
2	1	4	8	9	5	3	7	6
8	9	7	4	5	2	6	1	3
6	2	1	7	3	8	9	4	5
3	4	5	9	6	1	2	8	7

అట్టమీది కథ





వేసవి వేళల...

అడవిబిడ్డల ఆహారం

వేసవి కాలం వచ్చిందంటే చాలు! ఎండకు తట్టుకునే, త్వరగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలను తీసుకుంటాం. చిటికేస్తే వాహనాలు వచ్చి వాలతాయి కాబట్టి ఎంత దూరమైనా వెళ్ళి పుచ్చకాయలు, కీరా, కర్బూజా, ద్రాక్ష వంటివి తెచ్చుకుని సద్దిపెట్టెల్లో (ఫ్రిజ్జుల్లో) భద్రపరచుకునిమరీ వేసవితాపాన్నుంచి బయటపడతాం. నగరవాసులం, ఆర్థికంగా ఖర్చు చేయగలిగినవాళ్లం కనుక ఇదంతా ఇబ్బంది లేకుండా నడిచిపోతుంది. మరి ప్రకృతి ఒడిలో... అడవి తల్లి నీడలో... జీవించే గిరిజనుల మాటేంటి? నిప్పులు చెరిగే ఎండలో రవాణా సౌకర్యాలు, ఆర్థిక వనరులు లేని చోట వారు ఎలాంటి ఆహారాన్ని తీసుకుంటారు? మన్నూ మిన్నూ ఏకమయ్యేలా వానలు పడే రోజులకోసం 'ముందుచూపు'తో వేసవిలోనే ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు? ఎటువంటి ఫ్రిజ్జులు లేకుండానే తమకు ముందు రోజుల్లో కావాల్సిన పదార్థాలు, మాంసం, వంట చెరుకును ప్రకృతి సహజమైన పద్ధతుల్లో ఎలా నిల్వ చేసుకుంటారు? ఎలా తయారుచేసుకుంటారు? వంటి ఆసక్తికర అంశాలతో కూడిన కథనం మీకోసం...

-బండారు రవికుమార్,
సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, ఖమ్మం జిల్లా.

ఎండాకాలంలో ఆదివాసీల ఆహారపు అలవాట్లు అడవిపైనే ప్రధానంగా ఆధారపడి ఉంటాయి. మామూలు ఎండాకాలం, కరువు వచ్చినప్పుడు ఎండాకాలం ఈ రెండు సందర్భాల్లోనూ ఆహారపు సేకరణ, నిల్వ అవసరాల్లో తేడాలుంటాయి. వేసవిలో గిరిజనులు మండుటెండలను లెక్కచేయకుండా కష్టపడాల్సిన పనులు అనేకం ఉంటాయి. వెదురు పనులు, తునికాకు, చీపుళ్ల తదితర అటవీ ఉత్పత్తుల సేకరణ, కట్టెలకు, ఉపాధి పనులకు, షికారుకు ఎండలను తట్టుకునేలా ఆహారపు అలవాట్లు రూపుదిద్దుకున్నాయి. మన రాష్ట్రంలో ముఖ్యమైన అటవీ ప్రాంతాల్లో ఒకటైన ఖమ్మం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో కోయలు, కొండరెడ్లు తెగల ఆహారపు అలవాట్లు, నిల్వ పద్ధతులు చాలా ఆసక్తిగొల్పుతాయి.

వేసవికాలం ముగిసిన తర్వాత, వ్యవసాయపనుల ఆరంభానికి ముందు గిరిజనులు భూమి పండుగలు చేస్తారు. ఇందుకు సన్నాహంగా అడవిలోకి విల్లంబులతో షికారుకు వెళ్తారు. అలా ఒక్కోసారి 40 నుండి 50 కిలోమీటర్లు నడుస్తారు. కుందేళ్ళు, కొండగొర్రెలు, ఉడుతలు, ఉడుములు చేజిక్కించుకొని మాంసాన్ని వారి వద్ద ఉన్న వెదురు గొట్టాల్లో పెట్టి కాల్చుతారు. దాంతో వెదురులో వుండే నీరు ఆవిరై మాంసంలో కలిసిపోయి చాలా రుచికరంగా తయారవుతుంది.

'ముందు జాగ్రత్త' కోసం గిరిజనులు 'కిర్సు దుంపలు', 'కేస్కు దుంపలు', 'విప్ప పువ్వు' లాంటివి ఇంట్లో నిల్వ పెట్టుకుంటారు. గదిలో ఆరబోయటం, గంపల్లో పెట్టడమేగాక వారానికొకసారి బయటికి తెచ్చి ఆరబెట్టి మళ్లీ నిల్వ చేస్తారు. తినడానికి, పెళ్లిళ్ళ, శుభకార్యాలు మొదలుకొని చావుల వరకు జరిగే కార్యాల్లో సారా కాయడానికి ఇతర అవసరాల నిమిత్తం విప్ప పువ్వు ఎక్కువగా నిల్వ ఉంచుకుంటారు.

మాంసం నిల్వ చేసుకోడానికి ముక్కలను తాడుకి తోరణంలాగా కట్టి ఎండబెడతారు. చేపలను కూడా ఇలాగే ఎండబెడతారు. అలా నిల్వ చేసిన వాటిని తమకిష్టమైన, అవసరమైన సందర్భాల్లో ఉపయోగిస్తారు.

చింతపిక్క జావ...

అడవిలో చింతచెట్లు ఎక్కువగా ఉంటాయి. చింతపండు వేరు చేసి, దాన్ని సంతల్లో అమ్ముతారు. చింతపిక్కలను పొయ్యిమీద వేపుతారు. చల్లారిన తర్వాత పొట్టు రాలిపోవడానికి దంచుతారు. ఈ తెల్లపిక్కలను ఒకరోజు నానబెట్టి మెత్తబడిన తర్వాత దంచుతారు. ఆ తర్వాత మళ్లీ నానబెట్టి దంచి రుబ్బుతారు. అందుకే ఒక్కో ఊరిలో పెద్ద పెద్ద రాళ్లతో తయారు చేసిన రుబ్బురోళ్లు మూడు నాలుగు ఉంటాయి.



విప్పకాయల్లోని గింజలను వేరు చేస్తారు. వాటి నుండి విప్ప నూనె తీస్తారు. కరువు వచ్చినప్పుడు విప్ప పువ్వు వేపుకొని తింటారు. ఇది మంచి రుచిగా ఉంటుంది.

కరువు దుంపలు...

చిలకడదుంపలను 'కిర్స్‌మాటి' అంటారు. 'కేస్కుమాటి దుంపలు' కూడా ఉంటాయి.ఈ దుంపలే అడవి పందులకు కూడా ఆహారం. వీటిని కరువు దుంపలని ఎందుకంటారంటే కరువు వస్తేనే వీటిని తవ్వి తీసే పని చేపడతారు గనుక. ఆరేడేళ్ల క్రితం కరువు తీవ్రంగా వచ్చినప్పుడు దుంపలను పెద్ద ఎత్తున తవ్వి తీసేశారు. ఇవి రానురానూ తగ్గిపోతున్నాయి.

అంబలి (జొన్న జావ)..

గిరిజనులు తెల్లజొన్నలు, పచ్చజొన్నలను పండిస్తారు. వీటిని నానబెట్టి తర్వాత దంచుతారు. మళ్లీ నానబెట్టి పిండి రుబ్బుతారు. మరిగే నీళ్లల్లో పిండిపోసి తర్వాత ఉప్పు వేస్తారు. తెల్లటి నీరులాగా జావ తయారవుతుంది. కోయలు దీన్ని 'అంబలి' అంటారు. మూడు రోజులు నిల్వబెట్టిన తర్వాత తయారైన దానిని 'పుల్లటి అంబలి లేదా పులుసు జావ' అంటారు. ఎండాకాలంలో బాగా చలవ చేస్తుందీ అంబలి. వడదెబ్బకు బాగా తట్టుకోగల్గుతారు. ఇంకా అవకాశం ఉన్న వారు మరింత రుచి కోసం అంబలిలో ఉలవలు లేదా మొక్కజొన్నలు లాంటివి కూడా కలుపుతారు.

తృణధాన్యాల నిల్వలు...

జైద, రాగి, సజ్జ, జొన్న, మొక్కజొన్న నూకలుగా, పిండిగా చేసుకొని నిల్వ చేసుకుంటారు. చిక్కుడు గింజలను ఎండబెట్టి పప్పు చేసుకుని నిల్వ ఉంచుకుంటారు. బుడందోస, వంకాయలను ఒరుగులు చేస్తారు. ఎలాగంటే చక్రాల్లాగా తరిగి ఎండబెట్టి నిల్వ చేస్తారు. కూరగాయలు దొరకని సీజన్‌లలో కూర వండుకోవడానికి వాటిని ఉపయోగిస్తారు.

వెదురు అన్నం ...

కరువు కాలంలో బాగా కష్టపడి చేసే ఆహార సేకరణ మార్గాల్లో ఇది ఒకటి. వెదురులో ఆడ చెట్టుకు కాయలు కాస్తాయి. వెదురు కొమ్ములు, కాండాలు నరికి, కాయలు తీసి అందులోని

విలక్షణం కొండరెడ్ల జీవనం

మిగతా గిరిజనులతో పోలిస్తే కొండరెడ్ల జీవనం విలక్షణంగా ఉంటుంది. కొండలపైన ఎత్తైన ప్రదేశంలో నివాసం ఉంటారు. గిరిజన జాతిలో అత్యున్నతమైన వారిగా వీరిని భావిస్తారు. ముఖ్యంగా ఆహారం విషయంలో వీరికి 'ముందుచూపు' ఎక్కువ. వేరే తెగకు చెందిన వారు తాకిన మంచినీరు కూడా వీరు ముట్టరు. అందరికంటే తామే ఎక్కువని భావించే వీరు, ఆకలితో చావడానికైనా సిద్ధపడతారు తప్ప ఉచితంగా తీసుకోవడం, సానుభూతి పొందడం లాంటివి వీరికి గిట్టదు. కష్ట పడాలి. ఫలితం పొందాలి. దట్టమైన అటవీ ప్రాంతంలో కొండలపై నివసించే వీరు వర్షాకాలంలో ఆహార ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుండే అన్నీ నిల్వ చేసుకుంటారు. నాగరిక జీవనానికి దూరంగా ఉండే వీరి ఆహార అలవాట్లు కూడా భిన్నమైనవే. ఖమ్మం జిల్లా, భద్రాచలం డివిజన్‌లోని చింతూరు, కూనవరం, విఆర్‌పురం తదితర ప్రాంతాల్లో కొండరెడ్లు అధికంగా ఉన్నారు. ఒరిస్సా, చత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతమైన గోదావరి, శబరి నదుల తీరాన వీరు కొండలపై నివసిస్తున్నారు. వీరి ప్రధాన వృత్తి వ్యవసాయం, వేట. వారానికొకరోజు సమీప సంతలకోసం మాత్రమే వీరు కిందకు దిగుతారు. వారుండే ప్రదేశానికి చేరుకోవాలంటే సుమారు మూడు గంటల పాటు గుట్టలు ఎక్కడానికి పడుతుంది. ఎన్ని కష్టాలెదురైనా సంస్కృతి, సంప్రదాయాలను వీడరు. సంప్రదాయాలకు భంగం కలిగే పరిస్థితే ఏర్పడితే ఎంతకైనా పోరాడే మనస్తత్వం వీరిది.

ముందు చూపు...

ఆహారం విషయంలో వీరు చాలా జాగ్రత్త పడతారు. జూన్ నుండి వర్షాకాలం ప్రారంభమౌతుంది. అక్టోబర్ వరకు అంటే కొత్త పంటలొచ్చేంత వరకు అవసరమయ్యేవి వేసవిలోనే సేకరించుకుంటారు. ముఖ్యంగా అడవి జంతువులను వేటాడి, తద్వారా తెచ్చిన మాంసాన్ని వెదురుపుల్లలతో తయారు చేసిన అంగీన్ జూరుంపై వారం పాటు ఎండబెడతారు. ఎండబెట్టడానికి ప్రత్యేక ఏర్పాటు ఉంటుంది. 'అంగీన్ జూరుం' అని కోయ బాషలో పిలిచేది. తెలుగులో అంగీన్ అంటే మాంసం, జూరుం అంటే పుల్ల అని అర్థం. వేసవిలో ప్రతి ఇంట ఈ అంగీన్‌జూరుంలు కనిపిస్తాయి. వాటిని అదే ప్రాంతానికి చెందిన మైదాన ప్రాంతం వారు మాత్రం "ఎంటీనా" అని పిలుస్తారు. వాస్తవంగా టీవీ ఎంటీనా తరహాలో మాంసం పుల్లలు ఉంటాయి. ఎండబెట్టిన మాంసాన్ని బుట్టల్లో నిల్వచేసి వర్షాకాలంలో ఉపయోగిస్తారు. సజ్జలు, వడ్లు, జొన్నలు ప్రతి ఇంట్లో బుట్టల లాగా ఉండే గుమ్ముల్లో నిల్వ ఉంచుతారు. కుటుంబసభ్యులకు అవసరమైన మేరకు నిల్వ ఉంచుకుంటారు. మిర్చి, ఉప్పులాంటి వాటితో పాటు పెద్ద ఎత్తున వంట చెరుకు కూడా ఉంటుంది.

వేసవిలోనే వేట

వేసవిలో మాత్రమే వీరు వేటకు వెళ్తారు. అయితే...ఎప్పుడు వెళ్లాల్సింది... ఏ జట్టు వెళ్లాల్సింది గ్రామ పెద్ద నిర్ణయిస్తాడు. ఆ ప్రకారం ఊరంతా ప్రతి ఇంటి నుండి పది ఏళ్ల నిండి నడవ గలిగిన వారంతా వెళ్లాల్సి ఉంటుంది. కనీసం మూడు రోజులు అడవిలో కాలి నడకన బాణాలు తీసుకొని వెళ్తుంటారు. ఆ సందర్భంలో వన్యమృగాలను భారీగా పడుతుంటారు. ప్రమాద సమయంలో ఎట్టి పరిస్థితిల్లోనూ ఎదుటి వారికి లొంగొద్దు అనే సూక్తిని వేట సమయంలో కూడా పాటిస్తారు. మృగాలు దాడి చేస్తే చావో, బతుకో తేల్చుకుంటారు. ముఖ్యంగా భద్రాచలంలో కొండ గొర్రెలు, కుందేళ్లు, అడవి పందులు లాంటివి ఉన్నాయి. వేట పూర్తి అయిన తర్వాత జంతువుల మాంసాన్ని ఒక చోట చేర్చి ఊరంతా పంచుకుంటారు. వేసవిలో అవసరాన్ని బట్టి మూడు నాలుగు సార్లు కూడా వేటకెళ్తారు.

సాగులోనూ ప్రత్యేక శైలి

పంటల విషయంలోనూ వీరికి ప్రత్యేక శైలి ఉంటుంది. మార్కెట్లో తెచ్చిన విత్తనాలు నాటరు. ఒక సంవత్సరం పండించిన దాంట్లో మెరుగైన విత్తనాలు తీసి మరుసటి సంవత్సరం వినియోగిస్తారు. లేనట్లయితే తమ సామాజిక వర్గానికి చెందిన, తమ ప్రాంతానికి చెందిన వారి వద్ద అరువుగా తీసుకుంటారు. పంట రాగానే తిరిగి ఇస్తారు. తమ కుటుంబ అవసరాలకు సరిపడా పండించుకుంటారు. మొత్తం పోడు వ్యవసాయమే. గుట్టల్లో ఏటవాలుగా నీరు ప్రవహించే దానికి అనువుగా ఉన్న ప్రదేశాన్ని పంటలకు ఎంచుకుంటారు. సాగుకు శారీరక శ్రమను మాత్రమే నమ్ముకొంటారు. ఆధునిక పరికరాలు వారి దగ్గర ఉండవు. వీరి సాగులోనూ, వేట విషయంలోనూ ఎంత అవసరమనేది ఆలోచిస్తారు. మిగులు, అమ్మకం అనేది ఉండదు. మిగులు ఉన్నా తమలో ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే వారికి ఇచ్చి వేస్తారు. ఇటువంటి అనేక విలక్షణ విషయాలు కొండరెడ్లలో కనిపిస్తాయి.

-ఎస్. మురళీకృష్ణ, ఖమ్మం.

అంగీన్ జూరుం



గింజలను తీస్తారు.

వాటిని దంచుతారు. పొట్టుపోయిన తర్వాత నూక అవుతుంది. అన్నం వండితే ఉప్మాలాగా అవుతుంది. కొండరెడ్లు వెదురు లేత మొలకలను ఉడకబెట్టి కూరగా తింటారు. దీన్ని 'కొమ్ములుకూర' అంటారు. దీనిలో రుచి కోసం నిమ్మరసంగానీ, గోంగూరగానీ కలుపుకుంటారు.

కొడ్డలి, బొద్దు కూరలు...

బొద్దుకూర (బొద్దుకుసీర్), కొడ్డలి కూర (కొడ్డలి కుసీర్) లాంటి ఆకుకూరలను ఆదివాసీలు బాగా తింటారు. గోంగూర ఆకు కంటే వెడల్పుగా ఉండే ఆకు కల్గిన బొద్దు కూర మంచి చలవ చేస్తుంది. చెరువులు, కాల్వలు, వాగుల వెంబడి కొడ్డలి కూర దొరుకుతుంది. ఈ ఆకుకూరలతో ఎండు చేపలు, ఎండు మాంసం, రొయ్యలు కలిపి అత్యంత ఇష్టంగా తింటారు.

తాటిచెట్టు...

గిరిజన జీవనంలో తాటిచెట్టు చాలా ముఖ్యమైంది. తాటికల్లు గిరిజనులకు ప్రియమైంది. ఈతకల్లు, జీలుగుకల్లు కొన్ని ప్రాంతాల్లో ఉంటాయి. తాటి ముంజలను ఎండాకాలంలో పిల్లలు బాగా తింటారు.

సెప్టెంబర్ నుండి జనవరి వరకు పోతుచెట్ల కల్లు ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాలా మంచిదని చెబుతారు. ఫిబ్రవరి నుండి మే చివరి వరకు ఆడ తాడి చెట్లు కల్లునిస్తాయి. ఈ పెంటిచెట్ల కల్లు తాగడంవల్ల మనుషులు లావవుతారు. ఎండ వేడి నుండి తట్టుకోవడానికిది బాగా ఉపకరిస్తుంది. కొందరికి పొట్ట కూడా పెరుగుతుంది. అప్పటికప్పుడు తీసిన కల్లు తియ్యగా ఉంటుంది. సాయంత్రం వరకు నిల్వ చేసింది తాగితే 'కిక్' ఇస్తుంది.

ఉమ్మడిగా నలుగురైదుగురు కల్లు తాగేదాన్ని 'గుజిడి' అంటారు. దీనికి నంజు కూడా కావాలి. చేపలు, మాంసం ఇందుకు వాడతారు. వీటిని అందరూ కలిసే సేకరిస్తారు. వీరి సమిష్టితత్వం ఇందులో కూడా కన్పిస్తుంది.



తాటికాయ ముదిరి రాలిపోయే పండు దశకు వచ్చిన తర్వాత కోస్తారు. చింతూరు, కూనవరం, విఆర్‌పురం మండలాల్లో తాటిచెట్లకు కుండలకు బదులుగా వెదురుగొట్టాలు పెడతారు. ఇది కుండకల్లు కంటే రుచికరంగా ఉంటుంది. దీనిని 'పండుదాడికల్లు' అంటారు. ఒక్కో చెట్టుకు అక్కడక్కడా పూటకు బిందెడు కల్లు కూడా వస్తుంది. రెండు, మూడేళ్ల వయస్సు కలవి. వాటిని పిలకలు అని కూడా అంటారు. ఇవి దగ్గరదగ్గరగా వున్నప్పుడూ, చెరువులు, పొలాలు బాగు చేసినప్పుడూ, రోడ్లు, ఇతర విస్తరణ పనుల్లో కొన్ని తాటిమొక్కలను పీకేస్తారు. ఈ సందర్భంలో అందులోని పొరలను తీసుకుంటూ పోతారు. లోపల మొత్తగా ఉండే పొరలను సేకరించి తింటారు.

'తాడుమాటినే 'తేగలు' అంటారు. తాటికాయలను ఒకేచోట మట్టిలోగానీ, బూడిదలోగానీ రాశిలాగా మే చివరలో గానీ, జూన్‌లోగానీ నాటుతారు. అడవిపందులకు దొరక్కుండా సురక్షిత ప్రాంతాల్లో పెడతారు. ఆగస్టు వచ్చేసరికి తేగలు తయారవుతాయి. వాటిని కాల్చుకొని తింటే రుచిగా ఉంటాయి. గిరిజనులు వీటిని సంతల్లో కూడా అమ్ముతారు.

మామిడి ...

అడవిలో మామిడిచెట్లు ఉంటాయి. మామిడిపండు తిన్న తర్వాత టెంకను దంచుతారు. పిండి చేసి జావ చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో ఈ పిండితో రొట్టెలు కూడా చేస్తారు (విప్పనూనె కలిపి).

మామిడి పండ్లు తిన్నకాడికి తిని మిగిలిన మామిడి పండ్లలోని గుజ్జును బండలమీద ఎండబెడతారు. ఎండిన దానిని నిల్వ చేసుకుంటారు. మైదాన ప్రాంతాల వారు ఈ తరహాలోనే 'మామిడితాండ్ర' చేసుకుంటారు.

లంద..

ఛత్తీస్‌ఘడ్ నుండి వచ్చే గొత్తికోయల ఆహారపు అలవాట్లను గమనిస్తే ఇది కన్పిస్తుంది. వడ్లను నానబెట్టి బుట్టలోగానీ, బస్తాలోగానీ పెడతారు. మొలకెత్తిన తర్వాత ఆరబెట్టి ఆ మొలకలను దంచుతారు. దాన్ని పిండిగా చేసి జావ చేస్తారు. దీన్నే 'లంద' అంటారు. దాన్నీ మూడు రోజులు నిల్వ చేస్తే పులుపు, చేదు వస్తుంది. కల్లు దొరకని సందర్భాల్లో దీన్ని ప్రత్యామ్నాయంగా తయారు చేసుకుంటారు.

తునికి పండ్లు, పాల పండ్లు, ఇల్లింద పండ్లు, జిబిలిక పండ్లు ... ఇవన్నీ ఆయా ప్రాంతాల్లో రకరకాల పేర్లు గల సీజనల్ పండ్లు. వీటిని అప్పటికప్పుడు తింటారు. నిల్వ కూడా చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో వీటితో రాగి, జొన్న వంటి జావలను కలిపి తింటారు.

చేపలవేట గిరిజనులకు అత్యంత ప్రియమైనది. ఎండుచేపలు, రొయ్యలు నిల్వ చేసుకుంటారు. చెరువుల్లోనూ, కుంటల్లోనూ, వాగుల్లోనూ వేట సాగిస్తారు. గోదావరి, శబరి, సీలేరు ఇంకా అనేక వాగుల్లో చేపల కోసం వేటాడతారు. వేసవిలో చెరువుల్లోని నీరు అడుగంటిపోతున్నప్పుడు చేపల వేట చేపడతారు.

ఇవన్నమాట ఆదివాసీల ఆహారపు అలవాట్లు, నిల్వ పద్ధతులు.

★

కమ్మటి పండు కర్బూజా

కాలానుగుణంగా ప్రకృతి మనకు ఎన్నో పండ్లను ప్రసాదించింది. అటువంటి పళ్లలో ఆయా కాలానికి అవసరమైన మంచి గుణాలు కూడా రుచికి తోడవుతాయి. అలా మనకు వాటి ద్వారా ఆరోగ్యమూ లభిస్తుంది. వేసవి కాలంలో వచ్చే ప్రత్యేకమైన పండ్లలో ఒకటి కర్బూజా. ఆ విశేషాలు ఈ వారం.



అసలిది పండే కాదంటారు చాలామంది. ఎందుకంటే మేము మీకు బాగా పరిచయమున్న దోస జాతి వారం. దోసకాయ కూరగాయ కాబట్టి మేము అటువంటి వారమే అనే వాళ్లు వున్నారు. ఒకరకంగా అది వాస్తవమే. అయితే మమ్మల్ని పచ్చిగా వున్నప్పుడు దోస కాయల్లా కూర చేసుకోవడం మేము ఎరుగం. మేము దోరగా మగ్గిన తర్వాత మమ్మల్ని పండులా తినడమే తెలుసు. దోసజాతి అని పేరేగానీ, చూడ్డానికి మేము గుమ్మడికాయలా వుంటాము. మాపై తోలు మందంగా, గరుకుగా వుంటుంది. కానీ మాలోపల మాత్రం అంతా మృదువే, కమ్మదనమే. అయితే మాలో కొన్ని రకాలలో తోలు సులువుగానే వుంటుంది. మేము పక్వానికి వచ్చే తరుణంలో ఒక రకమైన వాసనను వెలువరిస్తాము. అది తీపిని స్ఫురింపచేస్తూ, మత్తుగా వుంటుంది. మస్క్ అనే ఒక రకమైన జింక నుండి కూడా ఒక అద్భుతమైన సువాసన వెలువడుతుంది. ఆ సువాసన గుర్తుకు తెచ్చేలా వుంటుంది కాబట్టి, మా వాసనను బట్టి మాకు మస్క్ మెలన్ అనే పేరు కూడా వుంది. మేము మగ్గితేనే ఆ వాసన విడుదల చేస్తాము.

కర్బూజాగా ప్రసిద్ధమైన మేము క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దంలోనే గ్రీకు దేశంలో సాగులో వుండేవారం. మాలోని ఔషధగుణాలను గురించి క్రీస్తుపూర్వం రెండవ శతాబ్దంలోనే గ్రీకు వైద్యుడు గాలెన్ వివరించాడు. రోమన్లు కూడా సాగు చేసేవారు. మేము వాయవ్య భారతంలో జన్మించాము. అక్కడి నుండి చైనా, పర్షియా ప్రాంతాలకు వ్యాపించాము. కాశ్మీర్, ఆఫ్ఘనిస్తాన్‌లలో కూడా మేము అభివృద్ధి చెందాము. మా అడవి రకాలు ఎన్నో ఆ ప్రాంతాలలో కనిపించేవి.

ఎన్ని లాభాలో...

మేము వేసవిలో మంచి చలువ చేయడమే కాకుండా, క్యాలరీలు లేని తీపిదనాన్ని ప్రసాదిస్తాము. లేత నారింజ రంగులో వుండే మా గుజ్జు మహా రుచిగా వుంటుంది. మా గింజల్ని కూడా ఎండబెట్టిన తర్వాత ఒలుచుకుని తింటారు. రకరకాల పంటల్లో వాడతారు. ఇక మా ఔషధ గుణాలు కోకొల్లలు. ఆయుర్వేదంలో కూడా మా రసాన్ని చాలా రకాల సమస్యల నివారణకు సూచిస్తారు.

ఆకలి మందగించడం, బరువు తగ్గడం, మలబద్ధకం, మూత్రనాళ సమస్యలు, ఎసిడిటి, అల్సర్ వంటి పరిస్థితుల్లో మా గుజ్జుని తగినంత నీటిలో కలిపి తాగితే మంచి మేలు.

మేము శరీరంలో వేడిని గణనీయంగా తగ్గిస్తాము. ఆకలి పెంచుతాము. అలసట తగ్గిస్తాము. అంత త్వరగా జీర్ణం కాము కానీ మంచి శక్తిని ఇస్తాము. కొంతమంది మమ్మల్ని లైంగిక శక్తి పెరుగుదలకు కూడా సూచిస్తారు.

బరువు తగ్గాలనుకునేవారికి మేము శ్రేష్ఠం. ఇంతకు ముందు చెప్పినట్లు, మేము అరగడానికి కొద్దిగా ఎక్కువ సమయం పడుతుంది. అందువల్ల కడుపు నిండినట్టు వుంటుంది. క్యాలరీలు రావు. పైగా మాలోని పీచు పదార్థాలు మలబద్ధకాన్ని తగ్గిస్తాయి.

మాలో పొటాషియం అధికంగా వుంటుంది.... అందువల్ల రక్తపోటునీ, గుండె పనితనాన్ని మెరుగు పరుస్తాము. అంతే కాదు, కిడ్నీలలో రాళ్లు రాకుండా నివారిస్తూ, వృద్ధాప్యంలో ఎముకల బలానికి తోడ్పడతాము. ఇక విటమిన్ 'సి' పుష్కలంగా వుంటుంది. మాలో విటమిన్ 'ఎ' కూడా బాగానే వుంటుంది. దాని వల్ల చర్మం మెరుగుపడుతుంది. మాలోని ఫోలిక్‌ఆమ్లం వల్ల గర్భిణీ స్త్రీలు లాభపడతారు.

కొనేటప్పుడు...

మమ్మల్ని కొనేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మేము మరీ గట్టిగాను, మరీ మెత్తగాను ఉండకుండా చూసుకోవాలి. మా విశిష్టమైన వాసన గమనించాలి. ఆ వాసన వల్ల మేము మగ్గామా లేదా అని తెలుస్తుంది. కొద్దిగా దోరమగ్గిన మమ్మల్ని ఒక బట్టలో చుట్టి పెడితే, రెండు రోజుల్లో మగ్గుతాము. మరో గమనిక... మా తోలు మీద సాల్మొనెల్లా అనే బ్యాక్టీరియా వుండే అవకాశం మెండు. కాబట్టి మమ్మల్ని బాగా కడిగి (మీరు సాధారణంగా మమ్మల్ని కడగరు కదూ) ఆ తర్వాత కోయాలి. ఫ్రిజ్‌లో అయితే మేము రెండు మూడు రోజులు తాజాగా వుంటాము. కానీ కోసిన తర్వాత బయట ఎక్కువ కాలం వుంచడం మంచిది కాదు.

మామీద ఆకుపచ్చని మచ్చలుంటే మేము పచ్చిగా ఉన్నట్లే లెక్క. అటువంటి వాటికి దూరంగా వుండాలి.

కర్బూజాకీ ఓ రోజు

మనదేశంలో మేము అధికంగా పండినా, తుర్కమేనిస్తాన్‌లో మాత్రం మా భోగం ఎక్కువ. అక్కడ మాకు గౌరవ సూచకంగా ఒక రోజును మా పేరిట జరుపుతారు. మెలన్‌డేగా పాటించబడే ఆరోజు అక్కడ సెలవుదినం కూడా. తుర్కమేనిస్తాన్‌లో పండే కర్బూజాలు వేరెక్కడా లేని విధంగా అద్భుతమైన సువాసన, మధురమైన రుచితో వుంటాయి. మమ్మల్ని అక్కడ స్వర్గ ఫలాలని అంటారు. ఏటా ఆగస్ట్ మాసంలోని రెండవ ఆదివారాన్ని మెలన్‌డేగా పాటిస్తారు. ఆ అలవాటు 1944 నుండి వస్తోంది. అప్పుడు ఆ దేశ అధ్యక్షుడు సాపర్‌మురత్ నియాజోవ్ తనని తాను తురుష్కుల నాయకుడిగా (తురుష్మ్కన్ బాషి) పిలిపించుకునే వాడు. ఆ పేరు మీద ఒక సంకర జాతి కర్బూజాని కూడా రూపొందించారు.

- డా॥ విజయ్

కథ

వృద్ధాశ్రమం



- కూచిభట్ల శ్రీనివాసశాస్త్రి

ఉమ మౌనంగా అటువైపు తిరిగి పడుకుంది. ఆమెకి కోపం వచ్చిందని గ్రహించాడు భర్త ప్రసాద్.

"కోపమా?" అనునయంగా అడిగాడు.

"నాకు కోపం వస్తే మీకేం? రాకపోతే మీకేం?"

"నీ కోపానికి కారణం చెప్తే దానికి పరిష్కారం చూస్తాను".

"నిజంగా నేను చెప్పిన ప్రకారం పరిష్కారం చేస్తారా?"

"ముందు నీ కోపానికి కారణం చెప్పు"

"నాకు పూర్తి స్వేచ్ఛ కావాలి. ఇప్పుడది లేదు"

"ఇప్పుడు నీ స్వేచ్ఛకి ఎవరు అడ్డు వచ్చారు?"

"మీ అమ్మ, నాన్నలే"

"వాళ్లు నిన్నేమీ అనడం లేదు. నీ మీద ఆంక్షలు ఏమీ పెట్టలేదు. పైగా పెద్దవాళ్లయినా పూర్తి ఆరోగ్యంగా ఉండి, వాళ్ల పనులు వారే చేసుకుంటున్నారు. వాళ్లకు నువ్వేమీ సేవలు చేయనక్కర్లేదు. మరి నీకు స్వేచ్ఛ లేదని ఎందుకనుకుంటున్నావ్?"

"నా ఉద్దేశ్యం మనిద్దరం ఒంటరిగా ఉండే స్వేచ్ఛ కావాలి"

"ఇంతకీ మా అమ్మ, నాన్నల విషయంలో మనం ఏం చెయ్యాలి? నీ ఉద్దేశ్యం సూటిగా చెప్పు"

"వాళ్లని వృద్ధాశ్రమంలో చేర్పించండి"

ప్రసాద్ షాక్ తిన్నాడు. కానీ ఆమె మొండితనం గురించి అతనికి బాగా తెలుసు. అందుకే తనతో వాదించకపోవడమే మంచిదని నిశ్చయించుకుని

"సరే అలాగే చేర్పిద్దాం. మంచి వృద్ధాశ్రమం ఎక్కడ ఉందో నేను ఎంక్వయిరీ చేస్తాను" అని సర్ది చెప్పాడు.

నిజానికి ప్రసాద్ తల్లి శాంతమ్మ, తండ్రి ఈశ్వర్రావు మంచి వారు. కోడలిని ఒక్క మాటైనా అని ఎరుగరు. ఆమెతో చాకిరీ చేయించకుండా శాంతమ్మ ఇంటి పనులన్నీ చక్కదిద్దుతుంది. రిటైరయిన దగ్గరి నుండి ప్రతి నెలా పింఛన్ అందుకుంటున్న ఈశ్వర్రావు ఆ డబ్బును కొడుక్కే ఇస్తున్నాడు. అయినప్పటికీ అత్తమామల దగ్గర లేకుండా మొగుడితో స్వేచ్ఛగా కాపురం చెయ్యాలని ఆమెకు బలమైన కోరిక. దానికి కారణం ఉంది. పెళ్లి కాకముందు ఆమెకు తెలిసినంతవరకు బంధువుల్లో, ఇరుగుపొరుగు వాళ్లలో చెడ్డ అత్త మామల గురించే విన్నది. ప్రపంచంలోని అత్త మామలంతా చెడ్డవాళ్లనీ, కోడళ్లకి స్వేచ్ఛ ఇవ్వరనీ ఆమె మనసులో స్థిరపడినాయి. తన అత్తమామలు తన విషయంలో ఎంతమంచిగా ఉన్నా వాళ్ల మంచితనాన్ని చూడలేకపోయింది. పాపం ఆ పెద్దవాళ్లకు ఆమె మనసులో ఉన్న దురభిప్రాయం గురించి తెలియదు. ప్రసాద్ ఉమ తనతో చెప్పిన విషయం గురించి వాళ్లకు చెప్పలేదు. అలా చెప్పి వారిని బాధ పెట్టదల్చుకోలేదు.

ఈశ్వర్రావు మధ్య తరగతి కుటుంబీకుడు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటులో గుమస్తాగా పనిచేస్తూ తన ఒక్క కొడుక్కి పెద్ద చదువులు చెప్పించి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ని చేశాడు. ప్రసాద్ సుమారు అరలక్ష జీతం అందుకుంటూ మేడ, కారు కొన్నాడు. తన తల్లిదండ్రులను వాళ్ల పెద్ద వయసులో సుఖపెడదామని మనస్ఫూర్తిగా కోరుకున్నాడు. కానీ ఈ విధంగా తన భార్య తనని వాళ్లనుండి వేరు చెయ్యాలని ప్రయత్నించడం అతనికి అంతులేని బాధను కలిగిస్తుంది. కానీ ఆ బాధను దిగమింగి పైకి మామూలుగానే ప్రవర్తిస్తున్నాడు.

ప్రతి రాత్రి గదిలో "అత్తమమాల్ని వృద్ధాశ్రమంలో ఎప్పుడు చేరుస్తారు?" అని ఉమ అడగడం, "దానికి ప్రయత్నిస్తున్నాను" అని ప్రసాద్ పైపై మాటలతో ఆమెను సమాధాన పరచడం క్రమంగా జరుగుతోంది.

ఒక రాత్రి ఆమె అతనితో

'నాకు మీ మీద నమ్మకం పోయింది. రేపు ఉదయం నా పుట్టింటికి వెళ్లిపోతున్నాను. మీరు మీ అమ్మా నాన్నలను వృద్ధాశ్రమంలో చేర్పించిన తరువాత ఫోన్ చెయ్యండి. అప్పుడే తిరిగి వస్తాను. అంత వరకు ఈ గుమ్మంలో అడుగుపెట్టను" అని తన నిశ్చయాన్ని కచ్చితంగా కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పింది.

అతనామెకు నచ్చజెప్పడానికి ప్రయత్నించలేదు. కానీ కొంచెం ఆలోచించి ఆమెతో "సరే. నువ్వు కోరినట్టుగానే వెళ్లు. కానీ అమ్మ, నాన్నలతో మాత్రం అసలు కారణం చెప్పకుండా నీ పుట్టింటి వాళ్లను చూడడానికి మాత్రం వెళ్తున్నానని చెప్పు" అన్నాడు. ఆమె దానికి సరే అంది. మర్నాడు ఉమ పుట్టింటికి చేరుకుంది.

★★★

ఆమె తల్లిదండ్రులు అన్నపూర్ణ, గోపాలరావు, అన్న సుందరం ఆమెను సాదరంగా ఆహ్వానించారు. సుందరం భార్య సుమిత్ర మాత్రం ముభావంగా ఉండి ఉమని పలకరించలేదు. సుందరం ఆఫీసుకు వెళ్లిన తర్వాత సుమిత్ర తన గదిలోకి వెళ్లి తలుపేసుకుంది. ఉమ తన తల్లిదండ్రులను "ఎలా ఉన్నారు?" అని అడిగింది.

"ఏదో ఉన్నాం. కానీ మాకు ఒక సమస్య ఎదురైంది" అన్నాడు గోపాలరావు.

"రాక రాక వచ్చావ్. మా సమస్య గురించి ఇప్పుడు నీకు చెప్పి నిన్ను బాధ పెట్టదలచుకోలేదు. సమయం వచ్చినప్పుడు చెబుతా" అంది అన్నపూర్ణ. తన సమస్యతో పుట్టింటికి వచ్చిన ఉమ తన తల్లిదండ్రులను వాళ్ల సమస్యను చెప్పమని వెంటనే బలవంత పెట్టలేదు.

ఆ రాత్రి ఉమ, ఆమె తల్లిదండ్రులు ఒకే గదిలో పడుకున్నారు. వాళ్లు వెంటనే నిద్రలోకి జారుకున్నారు. ఉమకు నిద్రపట్టడం లేదు. తన సమస్య ఎప్పుడు తీరుతుంది? తన తల్లిదండ్రుల సమస్య ఏమై ఉంటుంది? ఈ ప్రశ్నలు ఆమె మనసును కలవర పెట్టాయి. "ఏమ్మా ఉమా! ఇంకా నిద్రపోలేదా?" అని సుందరం ఆమెను చూసి పలకరించి తన గదిలోకి వెళ్లిపోయాడు. ఆ గదిలోనుంచి అన్న, వదినల మాటలు ఉమ చెవిన పడుతున్నాయి.

"మీ అమ్మా నాన్నలను వృద్ధాశ్రమంలో ఎప్పుడు చేర్పిస్తారు?" సుమిత్ర అడిగింది.

"సుమీ, నేను చెప్పేది సరిగ్గా అర్థం చేసుకో. నా తల్లిదండ్రులు నన్నొదిలి ఒక్కరోజు కూడా ఉండలేరు. నన్ను, ఉమను చాలా ప్రేమగా పెంచారు. ఉమ వాళ్లకు దూరమైనా అత్తవారింటికి వెళ్లిందని రాజీపడ్డారు. వాళ్లు ఉండవలసింది నాదగ్గరే. పైగా వాళ్లు నిన్ను కోడలిగా కాకుండా కూతురిలాగా ప్రేమగా చూసుకుంటున్నారు. నిన్నెన్నడూ తూలనాడలేదు. ఒక్కమాట కూడా అనలేదు. బండచాకిరీ చేయమని అమ్మ నిన్ను ఎప్పుడూ ఒత్తిడి చేయలేదు. అయినా నువ్వు వాళ్లను వృద్ధాశ్రమంలో చేర్పించమని ఎందుకు పట్టుపడుతున్నావో నాకు అర్థం కావడం లేదు" సకారణంగా అన్నాడు సుందరం.

"అత్తమామలు నన్ను బాధలు పెడుతున్నారని నేననడం లేదు. కానీ వాళ్లు మనతో ఉంటే మనకు పూర్తి స్వేచ్ఛ లేనట్టుగా అనిపిస్తోంది. అందుకే వాళ్లను వృద్ధాశ్రమంలో చేర్పించమంటున్నాను"

అన్నా వదినల సంభాషణ నేరుగా ఉమ గుండెకు తగిలింది. ఆమెలో ఆలోచనలు చెలరేగాయి. అన్న అన్నట్టుగా తన తల్లిదండ్రులు వదినను కూతురిగానే చూసుకుంటున్నారు. వాళ్లను వృద్ధాశ్రమంలో చేర్పించమని ఆమె అన్నను ఎందుకు వేధిస్తోంది? కేవలం స్వేచ్ఛ కోసం అని ఆమె అన్నకి చెప్పిన కారణం ఉమకి సరైనదిగా అనిపించలేదు.

ఆ సమయంలో కిందటిరాత్రి తనకు, ప్రసాద్‌కి మధ్య జరిగిన సంభాషణ ఉమ మనసులో మెరిసింది. ఆ సంభాషణకీ, అన్న వదినల మధ్య జరిగిన సంభాషణకీ మధ్య తేడా ఏమీ ఆమెకు కనిపించలేదు. వదిన ఆమె అత్తమామల్ని దూరంగా ఉంచుదామని అనుకున్నట్టుగా, తను కూడా తన అత్తమామల్ని దూరంగా ఉంచుదామనుకుంది. వదిన ఉద్దేశ్యం తప్పుయితే, తన ఉద్దేశ్యం కూడా తప్పే. ఈ విధంగా ఉమ అంతరాత్మ తన తప్పును తెలియజేసింది. మళ్లీ అన్న మాటలు వినపడ్డాయి.

"సరే సుమీ! మంచి వృద్ధాశ్రమం ఎక్కడుందో త్వరలో కనుక్కుంటాను"

ఆ మాటలు విని తన తల్లిదండ్రులను అన్న వృద్ధాశ్రమంలో చేరుస్తాడేమోననే బాధ, భయం ఆమెకు కలిగాయి. అంతకంటే ముందు తన తప్పును సరిచేసుకోవాలని, మనసు మార్చుకుని, ఒక నిశ్చయానికి వచ్చి నిద్రపోయింది ఉమ.

★★★

మర్నాడు ఉదయం ఉమ తన తల్లిదండ్రులకు, అన్నావదినల కాళ్లకు నమస్కారం చేసి "నేను నా ఇంటికి వెళ్తున్నాను. ఒక్కరోజు మిమ్మల్ని చూసి వెళ్దామని వచ్చాను. అంతకు మించి విశేషం లేదు" అని అత్తవారింటికి తిరిగివచ్చింది. ఆమె వెంటనే తిరిగి వచ్చినందుకు భర్త, అత్తమామలు చాలా సంతోషించారు. మరుసటి ఆదివారం సుందరం తన చెల్లెలిని, ప్రసాద్‌ను, అతని తల్లిదండ్రులను చూద్దామని వాళ్ల ఇంటికి వచ్చాడు. ఆ సాయంకాలం డాబా మీద సుందరం, ప్రసాద్ మాట్లాడుకుంటున్నారు. అప్పుడు వాళ్లకు ఫలహారం, కాఫీ తెస్తూ మెట్లెక్కి వస్తున్న ఉమ వాళ్ల మాటలు వింటూ అక్కడే నిలబడిపోయింది.

"మొత్తానికి మన ప్లాన్ అనుకున్నట్టుగా సక్సెస్ అయింది" అన్నాడు ప్రసాద్.

"చెల్లెలు మీ ఇంటి నుంచి బయలుదేరిన వెంటనే నువ్వు ఆమె నీకు తెచ్చిపెట్టిన వృద్ధాశ్రమం సమస్య గురించి ఫోన్లో వివరంగా మీ సంభాషణతో కూడా చెప్పావు కాబట్టి, నీ సమస్య పరిష్కారానికి నేను, సుమిత్ర, నా తల్లిదండ్రులు అందరం కలిసి ఒక నాటకం ఆడాం. ఉమ మా ఇంటికి వచ్చిన రాత్రి ఆమె మేలుకుని ఉన్నదని నిర్ధారణ చేసుకుని నేను, సుమిత్ర ఆమెకు వినపడేటట్టుగా వృద్ధాశ్రమం గురించి మీరు చేసిన సంభాషణనే చేశాం. ఆ సంభాషణ తనకు వర్తించినట్టుగా అర్థం చేసుకుని ఉమ తన మనసు మార్చుకుని మర్నాడు నీ దగ్గరికి పరుగున వచ్చింది. నీ సమస్య తీరినట్టేగా బావా?" అడిగాడు సుందరం.

అప్పుడే అక్కడికి వచ్చిన ఉమ వాళ్లతో "అయితే నా తల్లిదండ్రులకు నిజంగా సమస్య ఏం లేదు కదా!" అంది.

"అంటే మా సంభాషణంతా విన్నావా?" అడిగాడు సుందరం.

"అంతా విన్నాను. అక్కడ మీరంతా కలిసి ఏ నాటకం ఆడినా అది నా తప్పు తెలియపరచడానికేననీ, నా మంచికేననీ తెలుసుకున్నాను. ఇక నుంచి నా అత్తమామల్ని వృద్ధాశ్రమానికి పంపించాలని కలలో కూడా అనుకోను. మీరందరూ నా కళ్లు తెరిపించారు" అని ఫలహారం, కాఫీ వాళ్లకు అందించింది.

సుందరం సెల్ మోగింది.

"అక్కడ మీ చెల్లెలి సమస్య తీరిందా?" సుమిత్ర అడిగింది.

"మనం ఊహించినట్టుగానే పరిష్కారమైంది" అని

"నీతో వదిన మాట్లాడుతుందట" అంటూ సెల్ అందించాడు ఉమకి సుందరం.

"మీ ఇంటికి నేను వచ్చిన రాత్రి అన్నతో నీ సంభాషణంతా విన్నాను, వదినా" అంది ఉమ.

"అయితే నీ అత్తమామల్ని వృద్ధాశ్రమానికి పంపించే ఉద్దేశ్యాన్ని విరమించుకున్నావా?" అడిగింది సుమిత్ర.

"ఆ రాత్రి మీ సంభాషణ విన్నప్పుడే నా తప్పును తెలుసుకున్నాను. మరి నా తల్లిదండ్రులను నువ్వు వృద్ధాశ్రమానికి పంపిద్దామనుకుంటున్నావా?"

"పిచ్చి ఉమా! నాకు అటువంటి ఉద్దేశ్యం ఎన్నడూ లేదు. వాళ్లు నన్ను కన్నకూతురిలా చూసుకుంటున్నారు. నీ తప్పు నీకు తెలియపరచడానికే వాళ్లను వృద్ధాశ్రమంలో చేర్పించమని వేధిస్తున్నట్టుగా నటిస్తూ మీ అన్నతో ఆ రాత్రి మాట్లాడాను. అన్నట్టు, నువ్వు మా ఇంటికి వచ్చినప్పుడు నీతో మాట్లాడకుండా ముభావంగా ఉన్నందుకు నా మీద కోపం వచ్చింది కదూ! అది కూడా మా నాటకంలో ఒక భాగమే. నీ తల్లిదండ్రులు వాళ్లకు ఒక సమస్య వుందని నీతో చెప్పడం కూడా ఒక నాటకమే" అంది సుమిత్ర నవ్వుతూ.

"ఆ రాత్రి అన్నతో సంభాషణ విన్నప్పుడు నా తల్లిదండ్రుల మీద నీకు ఉన్న అయిష్టాన్ని నా మీద కూడా చూపించావనుకున్నాను. ఇప్పుడంతా నాటకమని తెలిశాక నీకూ నాకూ మధ్య సమస్యలే లేవు. నా అత్తమామల్ని నేనుగానీ, నీ అత్త మామల్ని నువ్వు గానీ వృద్ధాశ్రమంలో చేర్పించడానికి వృథా శ్రమ పడనక్కర్లేదు. బై వదినా" అన్న ఉమతో "ఓకే. ఉంటాను, బై.." అని నవ్వుతూ ఫోన్ పెట్టేసింది సుమిత్ర.

★

ఆమె తల్లిదండ్రులు అన్నపూర్ణ, గోపాలరావు, అన్న సుందరం ఆమెను సాదరంగా ఆహ్వానించారు. సుందరం భార్య సుమిత్ర మాత్రం ముభావంగా ఉండి ఉమని పలకరించలేదు. సుందరం ఆఫీసుకు వెళ్లిన తర్వాత సుమిత్ర తన గదిలోకి వెళ్లి తలుపేసుకుంది. ఉమ తన తల్లిదండ్రులను "ఎలా ఉన్నారు?" అని అడిగింది.

"ఏదో ఉన్నాం. కానీ మాకు ఒక సమస్య ఎదురైంది" అన్నాడు గోపాలరావు.

"రాక రాక వచ్చావ్. మా సమస్య గురించి ఇప్పుడు నీకు చెప్పి నిన్ను బాధ పెట్టదలచుకోలేదు. సమయం వచ్చినప్పుడు చెబుతా" అంది అన్నపూర్ణ. తన సమస్యతో పుట్టింటికి వచ్చిన ఉమ తన తల్లిదండ్రులను వాళ్ల సమస్యను చెప్పమని వెంటనే బలవంత పెట్టలేదు.

ఆ రాత్రి ఉమ, ఆమె తల్లిదండ్రులు ఒకే గదిలో పడుకున్నారు. వాళ్లు వెంటనే నిద్రలోకి జారుకున్నారు. ఉమకు నిద్రపట్టడం లేదు. తన సమస్య ఎప్పుడు తీరుతుంది? తన తల్లిదండ్రుల సమస్య ఏమై ఉంటుంది? ఈ ప్రశ్నలు ఆమె మనసును కలవర పెట్టాయి.

దొంగ కళ్లు!!

బాలింతరాలునయ్యా బిడ్డకు పాలిచ్చివస్తా దొరా అంటే చూపవే దొంగ.... అసలు పాలు వస్తున్నాయో లేదో అని అమానుషంగా అడిగిన పాతకాలపు దొరలు, భూస్వాములు, జమిందార్లను చూశాము. పొలాల్లో గట్టుమీద భూస్వామి దర్జాగా కూర్చొని పనిచేయించుకొనే దొరలు కాలకృత్యాలు తీర్చుకొనేందుకు వెళ్లి వచ్చిన శ్రామిక మహిళలను ఎంత చులకనగా అసహ్యంగా మాట్లాడతారో కూడా తెలిసిందే. అలాంటి వారు ఇప్పటికీ ఉన్నారు. భూస్వాములు నోరు పారవేసుకుంటే పారిశ్రామిక, వాణిజ్య యజమానులు అంతకంటే దారుణంగా ప్రవర్తిస్తున్నారు కనుకనే పోయినోళ్లే మంచోళ్లు అని చెప్పుకోవాల్సి రావటం ఆశ్చర్యంగా ఉంటోంది కదూ! దేశమంతటా ప్రత్యేక ఎగుమతి జోన్ల ఏర్పాటు, అనేక విదేశీ కంపెనీలు తమ కార్యకలాపాలను మన దేశంలో నిర్వహించటంతో అక్కడి పని పద్ధతులతో పాటు దుష్ట, దుర్మార్గ యాజమాన్య పద్ధతులు కూడా దిగుమతి అవుతున్నాయి. అమెరికాలోని 77శాతం కంపెనీలలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులకు ప్రైవేటు, వ్యక్తిగత జీవితం అనేది లేకుండా పోతోందని తాజా పరిశీలనలో వెల్లడైంది. మన దేశంలో కూడా అలాంటి పరిస్థితే వస్తోంది. ఇప్పటికే ఐటి, ఐటి సంబంధిత కార్యాలయాల్లో 'దొంగకళ్లు' ఉద్యోగులను నిరంతరం గమనిస్తున్నాయి.

ఇతర కార్యాలయాల్లో కూడా కంప్యూటర్లు, ఇంటర్నెట్ కనెక్షన్లు వస్తున్నాయి. వాటి మీద పనిచేసే అనేక మంది యువతీ యువకులు తాము పనిచేస్తున్న చోటు నుంచే స్నేహితులకు ఇ మెయిల్స్, ఇతర కార్యాలయాల్లో ఉద్యోగాలకు దరఖాస్తులు పంపుకోవటం చేస్తున్నారు. ఈ పనులన్నింటినీ తమ బాసులు చూడటం లేదని, చూడలేరని ఎవరైనా అనుకుంటే తప్పులో కాలేసినట్లే. ఎందుకంటే ప్రతి ఉద్యోగిమీద దొంగకన్ను వేసేందుకు అవసరమైన పరికరాలు, టెక్నాలజీ కుప్పలు తెప్పలుగా మార్కెట్లో దొరుకుతోంది.

దానిలో భాగంగా అనేక కంపెనీలు సిబ్బంది వ్యక్తిగత మెయిళ్లను పంపుకోవటానికి లేదా స్వీకరించటానికి అవకాశం లేకుండా చేస్తున్నాయి. ప్రపంచంలో ప్రతి నాగరిక దేశంలోనూ ప్రతివ్యక్తి 'మరుగు'ను రక్షించేందుకు కాగితాల మీద చట్టాలు, నిబంధనలు ఉన్నాయి. కాని వాటిని ఎంత మేరకు అమలు జరుపుతున్నారనేదే అసలు సమస్య. అమెరికా, ఐరోపా వంటి పశ్చిమదేశాలలో పనివేళల్లో ఉద్యోగుల జీవితాలన్నీ బహిరంగమే. అక్కడ మరుగు అనేది అంతరించింది. యజమానులు కనపడకుండా చేస్తున్నారు. ఉద్యోగులపై ఎలా నిఘా వేయాలో సలహాలు చెబుతూ యాజమాన్యాలకు పరికరాలు అందచేసే పెట్టుబడిదారులే మరోవైపు ఇలాంటి దొంగకళ్ల నిఘా నుంచి ఎలా తప్పించుకోవాలో ఉద్యోగులకు మేము సలహాలిస్తామంటూ తయారవుతున్నాయి.

గతంలో ఫ్యాక్టరీల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు ఇళ్లకు వెళ్లేటపుడు గేటు దగ్గర సిబ్బంది తనిఖీ చేసి పంపేవారు. అందుకు కార్మికులు ఎలాంటి అభ్యంతరం పెట్టేవారు కాదు. అంటే ఒక విధంగా తనిఖీకి అంగీకరించినట్లే. ఇప్పుడు తనిఖీలకు కార్మికుల అంగీకారంతో నిమిత్తం లేకుండానే జరిగిపోతోంది. ఎక్కడ రహస్య కెమెరాలు అమర్చుతారో తెలియదు. చివరికి బాత్‌రూమ్‌లకు వెళ్లినపుడు అక్కడ బాతాఖానీ కబుర్లతో కాలక్షేపం చేయకుండా అడ్డుకొనే పేరుతో అక్కడ కూడా దొంగ కెమెరాలను అమర్చుతున్నారు. రికార్డు చేస్తున్నారు. అంటే మీ బాసు మిమ్మల్ని బాత్‌రూమ్‌లో కూడా తనిఖీ చేయకుండా వదలి పెట్టడన్నమాట.

మీకు వేరే ఫోన్లెందుకు.. కంపెనీయే ఇస్తుంది,ఎప్పుడు కావాలంటే అప్పుడు మిమ్మల్ని కాంటాక్టు చేయవచ్చు. వ్యక్తిగతంగా మీరు ఫోన్ పెట్టుకోనవసరం లేదని బాస్ లేదా మేనేజర్ చెప్పవచ్చు. పెద్ద కంపెనీలైతే లాప్‌టాప్‌లు తీసుకోండి. మీకు వీలైనపుడు కంపెనీ పనితో పాటు స్వంతపని కూడా చేసుకోవచ్చు అని వాటిని కూడా ఇవ్వవచ్చు. మీరు గనుక ఎగిరి గంతేసి తీసుకున్నారో మీ జుట్టు మీ బాసు చేతికి వచ్చినట్లే నట. ఎందుకంటే ఇప్పుడు వస్తున్న ఫోన్లన్నింటిలో జిపిఎస్ (గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్) సాఫ్ట్‌వేర్‌ను అమర్చటం సులభం. నిజానికి దీన్ని రక్షణ అవసరాల కోసం కనిపెట్టారు. చాకుతో తలకాయలు కోయవచ్చు, పళ్లు కోయవచ్చు. ఇది కూడా అంతే. ఆ సాఫ్ట్‌వేర్ ఉన్న ఫోన్ మీదగ్గర ఉందనుకోండి. మీరు సిటీలోనే ఉండి మాట్లాడుతూ ఎక్కడో మారుమూలన గ్రామంలో ఇరుక్కుపోయాననో, ట్రాఫిక్ జామ్ అయినందున ఈ రోజు ఆఫీసుకు రాలేనని చెప్పటానికి కుదరదు. ఎందుకంటే మీ బాస్‌కు మీరు ఏ ప్రాంత సెల్‌టవర్ వద్ద ఉన్నదీ తన ఫోన్‌లో తెలిసిపోతుంది. లాప్‌టాప్‌లు తీసుకున్నారనుకోండి, మీ వ్యక్తిగత సమాచారం ఉంటే దానిని బాస్ సంగ్రహించవచ్చు. ఎలాగంటే మీరు టైప్ చేసి తరువాత దాన్ని కంప్యూటర్ నుంచి తీసివేసినప్పటికీ మీరు టైప్ చేసిన కీబోర్డు నుంచి ఏం టైప్ చేసిందీ తెలుసుకొనే వెసులుబాటు ఉంది. అన్నింటికంటే ముప్పు ఏమిటంటే దానికి వెబ్ కామ్ గనుక ఉంటే అర్ధరాత్రి అపరాత్రి అనకుండా మీరు బెడ్‌రూమ్‌లో ఉన్నా మీబాస్ ఎప్పుడు పడితే అప్పుడు తొంగి చూడవచ్చు. ఒకవేళ జిపిఎస్‌ను, వెబ్‌కామ్‌ను కట్టివేశారనుకోండి మీ ఉద్యోగానికి ముప్పు వచ్చినట్లే. అంతే కాదు మీకు కంపెనీ ఇచ్చే గుర్తింపు కార్డుల్లో కూడా మీరు ఎక్కడ ఉన్నదీ, బాత్‌రూమ్‌లో అద్దం ముందు ఎంతసేపు, సింక్ దగ్గర ఏం చేశారు, ఇతర చోట్ల ఎంతసేపు ఉన్నదీ కూడా తెలుసుకొనే నిఘా పరిజ్ఞానం వాటిలో పెడుతున్నారు.

కార్మికులు, ఉద్యోగుల మరుగును ఇలా వీధుల పాలు చేసే అధికారం నిజానికి బాసులకు లేదు. అయితే అమెరికా న్యాయవ్యవస్థలో ఇలాంటి దొంగ కళ్ల నిఘా ఏర్పాటును వ్యతిరేకించే వారితో పాటు గణనీయంగా సమర్ధించే న్యాయమూర్తులు' కూడా ఉన్నారట. ఇంతవరకు అక్కడ కూడా వీటిని నిరోధించేందుకు నిర్దిష్టమైన నిబంధనలతో సంపూర్ణ చట్టాలేమీ చేయలేదు. అసలు మొత్తం సమాజంపై అమెరికా ప్రభుత్వం నిఘా పెట్టినపుడు యాజమాన్యాలకు ఎలా బుద్ధి చెప్పగలదు? మన దేశంలో కూడా బాత్‌రూమ్‌కు వెళ్లిరావటానికి ఎన్ని నిమిషాలు తీసుకోవాలో నిబంధనలు విధించి అమలు జరుపుతున్న కంపెనీలు కూడా ఉన్నాయి. అందుకే తస్మాత్ జాగ్రత్త, మనవరకు వచ్చినపుడు చూసుకుందాం లెమ్మనే జబ్బును మనం ఎంత త్వరగా వదిలించుకుంటే అంత మంచిది, ఒక్క ఈ విషయంలోనే కాదండోయ్ అన్ని విషయాల్లో సుమా!!

-సత్య

ఒక్కరైనా ఇద్దరైనా బాధ్యత అదే...

మనదేశంలోనూ ఒకబిడ్డతో సరిపెట్టుకునే తలిదండ్రులు సాధారణంగా కనపడుతున్నారు. వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. కారణం ఆరోగ్య సమస్యలు కాదు. తమ వనరులు, సౌకర్యాలను బట్టి ఒక్కరు చాలనే నిర్ణయాన్ని తీసుకుంటున్నారు. తమకున్న సమయం, డబ్బు రెంటినీ దృష్టిలో పెట్టుకుని ఒక్కరికి మాత్రమే అన్ని సౌకర్యాలను అందించగలమని అనుకుంటున్నారు. అందువల్ల ఎక్కువ శ్రమ పడాల్సిన అవసరం లేదని, ఆ ఒక్కరికి మంచి జీవితాన్ని అందించడం సులభమని వారి ఉద్దేశ్యం. సంతానం ఒక్కరు ఉండడం వల్ల కలిగే ప్రయోజనాలు, నష్టాల మీద పెద్ద చర్చే ఉంది. అమ్మాయైనా, అబ్బాయైనా ఒకరు మాత్రమే ఉంటే వారు ఇతర పిల్లలతో సరిగా కలవలేరని, అందరితో కలిసి ఆడలేరని, పాడైపోతారని కొన్ని అపోహలున్నాయి. వీటికి ఎటువంటి ఆధారాలూ లేవు. అయితే ఒక్కరు ఉన్నదానికి, ఇద్దరు అంతకంటే ఎక్కువమంది ఉన్నదానికి చిన్న తేడా ఉందని పరిశోధనలు చెప్తున్నాయి.

ఒక్కరు ఉన్న వారే స్వతంత్రంగా ఉండగలరని, బాగా మాట్లాడగలరని, తల్లిదండ్రులతోనూ, చుట్టుపక్కల వారితోనూ మంచి బాంధవ్యాలు కలిగి ఉంటారని, తమమీద సదభిప్రాయం కలిగి ఉంటారని పరిశోధనలు తెలుపుతున్నాయి. తోటివారితో కలహాలు పెట్టుకుంటారని, ఎక్కువగా ఇంట్లో ఉండరని, స్నేహితులతో కలిసి పనిచేయలేరని, స్నేహితుల జట్టులో స్థానం సంపాదించుకోలేరని కొందరు అభిప్రాయపడుతుంటారు. ఒక్కరున్నవారు తమకు తోబుట్టువులు లేకపోవడం వల్ల సాధారణంగా మిగతావారు తనను కలుపుకోవాలని, ఇష్టపడాలని అనుకుంటారు. స్నేహితులను బాగా నమ్ముతారు. వారిలోనే తోబుట్టువులను చూసుకుంటారు. పెద్దల సలహాల వల్ల, తోబుట్టువుల ఆధారం లేకపోవడం వల్ల తమమీద తమకు ఎక్కువ నమ్మకం కలవారై సోదరులున్న వారికంటే ఎక్కువ స్వతంత్రంగా ఉండగలరు.

తోబుట్టువులున్నవారు తమ తల్లిదండ్రుల కంటే ఎక్కువగా వారితోనే మాట్లాడతారు. తోబుట్టువులు లేనివారికి తల్లిదండ్రులే స్ఫూర్తిగా ఉంటారు. పెద్దలను అనుకరిస్తారు. వారి మాటలను, ఆలోచనలను అలవరచుకుంటారు. జీవితంలో ఎదురయ్యే కష్టనష్టాలను పరిష్కరించుకునే విధంగా తమను తాము అభివృద్ధి చేసుకుంటారు.

మరోపక్క ఒకరే ఉన్నవారు ఇతరులతో కలవడానికి మొదట్లో ఇబ్బందిపడతారు. పిల్లలు ఒకరున్నా, ఇద్దరున్నా తేడా లేదని తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలి. తమ బాధ్యతలను గుర్తుంచుకుని తమ నిర్ణయానికి కట్టుబడి ఉండాలి.

ముందుగా మీ నిర్ణయం వల్ల మిమ్మల్ని మీరు చిన్నబుచ్చుకోవద్దు. మీ నిర్ణయం పట్ల దృఢంగా ఉండండి. ఒక్కరితో సరిపెట్టుకున్నందుకు మీ చుట్టూ ఉన్నవారు తప్పుపడితే పట్టించుకోవాల్సిన పనిలేదు. మీ కోసం, మీ కుటుంబం కోసమే ఆ విధమైన నిర్ణయం తీసుకుంటున్నారు. అది ఇద్దరు పిల్లలు ఉండాలి అనే నిర్ణయం వంటిదే.

ఒక్కరే సంతానం ఉన్నవారు రెండు విధాలుగా ప్రవర్తిస్తుంటారు. ఒకటి తమ పిల్లలు ఎక్కడ చెడిపోతారోనని వారిపట్ల చాలా కఠినంగా ఉంటారు. రెండోది వారే తమ ప్రపంచంగా చాలా గారాబంగా చూసుకుంటారు. కానీ ఆ విధంగా చేయకూడదు. వారితో మంచి సంబంధబాంధవ్యాలు ఉండేవిధంగా సంతోషకరమైన వాతావరణాన్ని ఏర్పరచుకోవాలి.

ఒక్కోసారి పాప/బాబు ఒంటరితనం వల్ల బాధపడతారు. అయితే వారు పెరుగుతున్నకొద్దీ స్వతంత్రులుగా మెలిగేట్లు చూడాలి. వారు మీ అవసరం లేకుండా ఎన్నో నేర్చుకోవాలనుకుంటారు. వారిని ప్రోత్సహించండి కానీ అనుమానించొద్దు.

తమ పిల్లలకు మంచి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో ఒక్కరినే కన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. చదువు, కెరీర్ ఏదైనా సరే తమకు సాధ్యం కానివాటిని వారిపై రుద్దకూడదు. ఇది వారికి భారం కావచ్చు. చిన్నారుల శక్తి సామర్థ్యాలకు మించి వారినుంచి మీరు ఆశించొద్దు. వారంటే మీకు చాలా ఇష్టమని వారికి తెలియజేయాలి.

వారిని ఒంటరిగా ఉండనివ్వొద్దు. ఇరుగుపొరుగు పిల్లలను మీ ఇంటికి పిలవండి. దీనివల్ల ఇతరులతో దేన్నైనా పంచుకోవడం, అందరిలో కలిసిపోవడం అలవాటవుతుంది. మీ పిల్లలు ఇతరులతో కలవడానికి ఇబ్బందిపడితే ముందుగా ఒకరితో కలిసేట్టు అలవాటు చేయండి. తరువాత నెమ్మదిగా అందరితోనూ కలిసేవిధంగా చూడండి. చదవడం, బొమ్మలు వేయడం వంటి చిన్న చిన్న పనుల్లో మీరు పెద్దగా జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు. ఒక్కరే ఉండడం వల్ల తమంతట తాము తమ పద్ధతిలో వాటిని నేర్చుకుంటారు.

అతిగా గారాబం చేయొద్దు. వారేదైనా కావాలని మారాం చేసినా అది అవసరమో కాదో పరిశీలించి ఇవ్వాలి. బొమ్మలు, ఇతర విషయంలో అలా చేయాలి. చదువు వంటి ముఖ్యమైన విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

ఇతర తల్లిదండ్రులతో మంచి సంబంధాలను ఏర్పరచుకోవాలి. దీనివల్ల ఒక్కరే సంతానం గల తల్లిదండ్రులతో ఒక్కరుండడం వల్ల ఉండే ప్రయోజనాలు, సమస్యల గురించి తెలుసుకోవచ్చు. వారి అనుభవాలను తెలుసుకోవడమే కాకుండా పెంపకం విషయంలో కొత్త కొత్త ఆలోచనలు కూడా వస్తాయి.

ఇద్దరు పిల్లలున్నప్పుడు వారిలో వారు సహకరించుకుంటారు. కానీ తోబుట్టువులు ఒకేలాగా ఉండాలని లేదు. ఒక్కొక్కరికి ఒక్కో అభిరుచి ఉంటుంది. రకరకాల స్నేహితులుంటారు. ఎవరి పనులు వారికుంటాయి. వారు పెరిగిన తరువాత ఒకరినొకరు ప్రోత్సహించుకుంటారని గ్యారెంటీ లేదు. అందుకని ఇద్దరు ఉండడమే మంచిదని ఒక్కరున్నవారు బాధపడక్కర్లేదు.

ఒక్కరు ఉండడం వల్ల నష్టమేం లేదు. కొంతమంది అభివృద్ధి చెందుతారు. మరికొందరు సమస్యల్లో చిక్కుకుంటారు. ఇది చిన్న కుటుంబాల్లోనైనా, పెద్ద కుటుంబాల్లోనైనా సహజం. అంతేకానీ దానికి ఆమె లేదా అతని ప్రవర్తనే కారణమని ఆపాదించొద్దు. అది వారి స్వభావాన్ని బట్టి ఉంటుంది.

జీవితంలో ఎదగడం, ఎదగకపోవడం అనేది తోబుట్టువులు ఉన్నా లేకపోయినా జరుగుతుంది.

పిల్లలు ఒకరున్నదానికి, ఇద్దరున్నదానికి తేడా ఉంటుంది. అయితే సంఖ్య ముఖ్యం కాదు. ఒకరైనా అంతకంటే ఎక్కువమందైనా మనం వారిని తీర్చిదిద్దేదాన్ని బట్టి ఉంటుంది.

సురక్షితమైన, దృఢమైన వ్యక్తిత్వం గలవారిగా ఎదగడానికి మనం వారిని ప్రేమగా, అభివృద్ధికరమైన వాతావరణంలో పెంచాలి.

- సంధ్య

చూద్దామా

రాయల రాజధాని హంపి


విరూపాక్ష దేవాలయం

దక్షిణ కర్ణాటకలోని హంపి అప్పట్లో విజయనగర సామ్రాజ్య రాజధానిగా ఉండేది. పంపా (తుంగభద్ర) నది నుంచి దానికా పేరు వచ్చింది. పూర్వం దీన్ని విజయనగరం, విరూపాక్షపురం అని కూడా అనేవారు. 1336 నుంచి 1565 వరకు హంపి విజయనగర సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉండేది. హంపికి ఒక వైపు తుంగభద్రా నది, మిగిలిన మూడు వైపులా ఎత్తైన కొండలు రక్షణగా ఉండడం వల్ల దీన్ని రాజధానిగా చేసుకున్నారు.

విద్యారణ్య అనే రుషి తన శిష్యులు హక్క, బుక్కల సహాయంతో విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఆ తరువాత అక్కడ దేవాలయాలను నిర్మించడంతో అది దేశవ్యాప్తంగా పేరుగాంచింది. భారతీయ సాంప్రదాయం, సంగీతం, కళలు, విద్య వల్ల కూడా ప్రాముఖ్యత సంతరించుకుంది. తరువాత ప్రజల శ్రేయస్సు కోసం ఈ సామ్రాజ్యాన్ని కర్ణాటక, ఆంధ్ర, మహారాష్ట్రలకు విస్తరింపజేశారు. మొఘల్ రాజులకు ముందు విజయనగర రాజధానిగా హంపి ఉండేది. ఆ సమయంలో విజయనగర రాజ్యాన్ని శ్రీకృష్ణ దేవరాయలు పరిపాలించారు. మొఘలుల దండయాత్రతో ఈ సామ్రాజ్యం అంతమొందింది.

విజయనగర సామ్రాజ్య వైభవాన్ని, నాటి రాజులకు కళలు, శిల్పకళానైపుణ్యం మీద ఉన్న మక్కువను హంపి మనకు కళ్లకు కట్టినట్లుగా చూపిస్తుంది. తవ్వకాల్లో నేటికీ బయల్పడుతున్న ఆలయాలు, విగ్రహాలు నాటి చరిత్రను చాటిచెప్తాయి. విరుపాక్ష, విఠల ఆలయాలు, లోటస్ మహల్, రాజుల త్రాసు, ఏనుగుల శాల పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తాయి. తుంగభద్ర నదీ తీరం, ఆ గ్రామీణ ప్రాంత వాతావరణం మనసుకు కొత్త ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

విరూపాక్ష దేవాలయం

హంపి బజార్ అందమైన ఇళ్లతో స్వాగతం పలికినట్టుగా ఉంటుంది. దీనికి పశ్చిమాన విరూపాక్ష దేవాలయం ఉంటుంది. దేవాలయ తూర్పు ద్వారం ఎదురుగా 120 అడుగుల స్తంభం ఉంది. శివాలయం, పంప, భువనేశ్వరి ఆలయాలను కూడా విరూపాక్ష దేవాలయంలో మనం చూడొచ్చు. ఈ ఆలయం విజయనగర సామ్రాజ్యం కంటే పురాతనమైంది. నేటికీ అక్కడ నిత్యం పూజలు జరుగుతూఉంటాయి. ఈ ఆలయ నిర్మాణ శైలి 11, 12వ శతాబ్దాల మధ్య కాలం నాటిది. ఈ ఆలయం పక్కనే లక్ష్మీనరసింహ ఆలయం ఉంది. అందులో 6.7 అడుగుల ఎత్తులో ఉగ్రనరసింహుడి విగ్రహం చూపరులను ఎంతగానో ఆకర్షిస్తుంది. దీన్ని విజయనగర సామ్రాజ్యాధీశులు నిర్మించారు. దానికి ఉన్న నాలుగు చేతులకు మణులుండేవట. కొందరు దుండగులు వాటి కోసం చేతులను నరికారట. అక్కడే బసవేశ్వర ఆలయం కూడా ఉంది. అది క్రీ.శ 16వ శతాబ్దం నాటిది. దాంట్లో 3 మీటర్ల ఎత్తులో ఉన్న శివలింగం ఉంది. ఇక్కడి గర్భగుడిలోకి నిత్యం నీరు ప్రవహిస్తూనే ఉంటుంది. అవి ఎక్కడి నుంచి వస్తున్నాయో నేటికీ తెలియదు.

అక్కడికి దగ్గరలోనే ఈ మధ్యే తవ్వకాల్లో బయటపడిన పాతాళ శివాలయం ఉంది. ఈ ఆలయ గర్భగుడిలో పూర్తిగా చీకటిమయం. అందులో లింగం ఉన్న పీఠం తప్ప మరేమీ కనపడదు.

విఠల ఆలయం

విఠల ఆలయంలో సప్తస్వరాలు పలికే 56 స్తంభాలు గల విశాలమైన గది నాటి జేగీయమాన చిహ్నమనడంలో సందేహం లేదు. ఆ స్తంభాలను మీటినపుడు సప్తస్వరాలే కాకుండా వివిధ వాయిద్యాల మోతలు కూడా వీనుల విందు చేస్తాయి. ఒక స్తంభాన్ని మీటి మరో స్తంభానికి చెవి ఆనిస్తే తబలా నాదం వినిపిస్తుంది. నాటి శిల్పుల కళానైపుణ్యానికి ఈ ఆలయం నిదర్శనంగా నిలిచింది. ఆ సంగీతాన్ని వినేందుకు పర్యాటకులు గోడలను తాకడం వల్ల అవి పాడైపోతాయని గార్డులను పెట్టినా అంతదూరం వెళ్లి ఆ వింత సంగీతాన్ని వినకుండా ఎవరు వస్తారు? దానికి ఎదురుగా రాతి చక్రాలు గల రాతి రథం నాటి రథాల సౌందర్యాన్ని తెలయజేస్తుంది. ఆ రథం చక్రాలు కదులుతాయి కూడా! ఆలయానికి ఎదురుగా పెద్ద మంటపం ఉంటుంది. దాని బేస్‌మెంటు మీద పూర్తిగా శిల్పాలు చెక్కి ఉంటాయి. దీని పైకప్పుకు ఆధారంగా పెద్ద పెద్ద గ్రానైట్ స్థంభాలను ఒకే రాయి నుంచి చెక్కారు. అవి ఒక్కోటి 15 మీటర్ల ఎత్తుంటాయి. ఈ స్తంభాలను ఒక ఆకారంలేని రాళ్లనుండి తీయడం వల్ల మధ్యభాగం పూర్తిగా శిథిలమైంది. దీని పక్కనే పురంద్ర దసరా మంటపం కూడా ఉంది.

విజయ నివాసం

శ్రీకృష్ణ దేవరాయలు ఒరిస్సా రాజుమీద విజయం సాధించినందుకు గుర్తుగా ఈ విజయ నివాసాన్ని

ఏకశిలా రథం


మహానవమి దిబ్బ

పంపా సరోవరం


ఏనుగుల శాల


లోటస్ మహల్

నిర్మించారు. దీని గోడలు వరుసగా, విశాలంగా అందమైన శిల్పాలతో అబ్బురపరిచేవిధంగా ఉంటాయి. నవరాత్రి ఉత్సవాల సమయంలో విజయానికి చిహ్నంగా నిర్మించిన ఈ నివాసంలోని సింహాసనం మీద రాజులు ఆసీనులయ్యేవారట. విజయ నివాసానికి పశ్చిమాన ఉన్న రెండు శిథిలమైన ద్వారాలు హజారా రామస్వామి ఆలయానికి దారి తీస్తాయి. ఈ ఆలయంలో రాజకుటుంబీకులు మాత్రమే పూజలు జరిపేవారట. ఇక్కడి మంటపం లోపలి రెండు గోడల మీద రామాయణంలోని దృశ్యాలు ముఖ్య ఆకర్షణగా ఉంటాయి. నేడు హంపిగా పేరు పొందిన ఈ ప్రాంతం హిందువుల పురాణమైన రామాయణానికి ముందు వానరుల రాజ్యంగా ఉన్న కిష్కిందకాండ.

రాజుల త్రాసు

విజయనగర రాజుల కాలం నాటి రాజుల త్రాసు పర్యాటకులను పూర్తిగా ఆశ్చర్యంలో ముంచుతుంది. రాజుల త్రాసులో రాజు ఒకవైపు వారి బరువుకు సరిపడా మరోవైపు ధాన్యం లేదా బంగారం లేదా డబ్బులు ఉంచి వాటిని పేదలకు పంచేవారట. రాణి స్నానం చేసే కొలను 50 అడుగుల పొడవు, 6 అడుగుల లోతులో ఉండి అందంగా అలంకరించిన గోడల వరండాలతో ఉండేది. ముందుకు పొడుచుకు వచ్చినట్టుండే బాల్కనీలు, తామర పూవు ఆకారంలో ఫౌంటెయిన్లు, అందులోంచి సువవాసనలు వెదజల్లుతూ చిమ్మే నీరు ఆశ్చర్యానందాలను కలిగిస్తాయి.

లోటస్ మహల్

పైకప్పు తామర పువ్వు ఆకారంలో ఉండడం వల్ల ఆ మహల్‌ను లోటస్ మహల్ అంటారు. ఇది కమలాపురిలో ఉంది. దీన్ని రాయల కాలంలో నిర్మించారు. రెండంతస్తులు ఉండే ఈ మహల్ అందమైన ద్వారాలతో జ్యామితి రూపంలో ఉంటుంది. వేసవిలో రాణులు ఇక్కడే సేదతీరేవారట.

ఏనుగుల శాల

ఇది హిందూ ముస్లిముల నిర్మాణ శైలికి ఒక అందమైన ఉదాహరణ. దీనిలో 11 ఏనుగులకు విడివిడిగా గదులుంటాయి. ఇంకా పుష్కరిణి ట్యాంకు, మహానవమి దిబ్బ కూడా చాలా బాగుంటాయి. మహానాడు పర్వదినాన ప్రజలు జరుపుకునే ఆ అంగరంగ వైభవాన్ని మహానవమి దిబ్బ మీద నుంచి వీక్షిస్తారు. ఇది శిల్పాలతో చాలా అందంగా ఉంటుంది.

మంకీ టెంపుల్

అనగొందికి వెళ్లే దారిలో ఆంజనేయస్వామి గుడి ఉంటుంది. అక్కడికి ఎక్కువగా విదేశీ పర్యాటకులు రావడం వల్ల మంకీ టెంపుల్ అనే పేరుతో పిలుస్తారు. ఆ ఆలయం కొండ మీద ఉంటుంది. ఆలయం చేరుకోవాలంటే 600 మెట్లు ఎక్కాలి. మెట్లు ఎక్కుతున్నప్పుడు ఆపసోపాలు పడినా పైకి చేరి చుట్టూ ఉన్న ప్రదేశాలను చూసేసరికి ఆ అలసట మటుమాయమైపోతుంది. అంత అద్భుతంగా ఉంటాయా దృశ్యాలు. ఎటుచూసినా కొండలు, పచ్చని చెట్లు, పంటపొలాలు... విజయనగర సామ్రాజ్యం కళ్లముందు నిలుస్తుంది. అక్కడి నుంచి విరుపాక్ష, విఠల ఆలయాలు అద్భుతంగా కనిపిస్తాయి. ఇంకా చుట్టూ ఉన్న చిన్న చిన్న కొండగుట్టల మీద ఉన్న మందిరాలు కనిపిస్తాయి. అప్పట్లో సైనికులు అక్కడ కాపలా కాసేవారట. అక్కడి ప్రజలు ఎక్కువగా వ్యవసాయం, టూరిజం మీద ఆధారపడి జీవిస్తారు.

పంపా సరోవరం

హిందూ పురాణాల్లో చెప్పే ఐదు పురాణాల్లో ఇదొకటని అంటారు. కొండల మధ్య ఉన్న ఈ సరోవరం కలువలతో నిండి ఉంటుంది. ఎప్పుడూ నగర కాలుష్యంలో ఉండే వారికి అక్కడి వాతావరణం చాలా ప్రశాంతంగా, మరలో లోకంలో ఉన్నట్టుగా ఉంటుంది. అక్కడి నుంచి 12 కిలోమీటర్ల దూరంలో సస్పెన్షన్ బ్రిడ్జి ఉంటుంది. హోస్పెట్, గంగావతిలను కలపడానికి అనగొంది దగ్గర తుంగభద్ర నది మీద ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. హంపి యునిసెఫ్ ప్రాంతం కాబట్టి బ్రిడ్జి నిర్మిస్తే కాలుష్యం పెరుగుతుందని నిర్మాణాన్ని ఆపారు. ఆ బ్రిడ్జి దగ్గర ఆ ప్రకృతి దృశ్యాలు పర్యాటకులను ఎంతగానో అలరిస్తాయి. రెండువైపులా కొండలు నడుమ నెమ్మదిగా సాగుతున్న నీరు, దానిలో తెప్పలపై ప్రయాణం ... మనసుకు హత్తుకుపోతాయి ఆ దృశ్యాలు, అనుభూతులు.

ఏకశిల వినాయకుడు (మస్టర్డ్ గణేష్)

ఇది 9 అడుగుల ఎత్తులో ఏకశిల వినాయకుని విగ్రహం. దీన్ని శశివికలు వినాయక అని కూడా అంటారు. ఉన్నత అధికారుల కోసం నోబుల్‌మెన్ ప్యాలస్ ఉండేదట. ఇది ఈ మధ్యే తవ్వకాల్లో బయటపడింది.

వెన్నెల్లో హంపి...

హంపిలోని ఆధ్యాత్మిక శిథిలాలు పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రభుత్వం 'హంపి బై నైట్' ఏర్పాటు చేసింది. అంతకుముందు సూర్యాస్తమయం వరకే పర్యాటకులను అనుమతించేవారు. కానీ ఇప్పుడు రాత్రి పదకొండు గంటల వరకు అనుమతి సమయాన్ని పొడిగిస్తున్నారు. పర్యాటకులు రాత్రి సమయంలోనూ అక్కడి ప్రదేశాలను చూడ్డానికి వీలుగా బ్యాటరీలతో నడిచే ప్రత్యేకమైన కార్లను ప్రవేశపెట్టనున్నారు. తుంగభద్ర నది ఒడ్డున శిథిలాలను తిలకించేందుకు వీలుగా 15 చదరపు కిలోమీటర్ల వరకు వెలుతురు ఉండేవిధంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. రాత్రి సమయాల్లో విదేశీ పర్యాటకులను అలరింపజేయడానికి నాట్యం, సంగీతం వంటి కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయనున్నారు.

ఎలా వెళ్లాలి?

హోస్పెట్ హంపికి 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న రైల్వేస్టేషన్. అక్కడికి బెంగుళూరు, బీజాపూర్, హుబ్లి, గుంతకల్‌ల నుంచి రైళ్లు ఉంటాయి. బెంగుళూరు నుంచి హంపికి 350 కిలోమీటర్లు. అక్కడి నుంచి హంపికి కర్ణాటక రాష్ట్ర ఆర్టీసీ బస్సులు ఎప్పుడూ ఉంటాయి. అక్టోబర్ నుంచి మార్చి నెలల్లో హంపి ప్రయాణం పెట్టుకోవడం మంచిది. హోస్పెట్‌లో బస ఏర్పాటు చేసుకోవడం మంచిది. ★

ఏకశిల వినాయకుడు

విఠల ఆలయం

మతోన్మాదాన్ని దునుమాడిన 'భస్మ సింహాసనం'

భస్మ సింహాసనం, జ్వాలాముఖి, పేజీలు: 95, ధర: రు.50/-,
ప్రతులకు: జ్వాలా ప్రచురణలు, ఒ.నెం.2-2-647/185/1ఎ,
శారదా నగర్, బాగ్ అంబర్‌పేట, హైదరాబాద్-500013.

మతం పేరిట మారణహోమం సృష్టించిన మతోన్మాదుల ఆగడాలనూ, అందుకు కారణమైన వ్యవస్థనూ, వ్యక్తులనూ, రాజ్యాన్నీ ప్రశ్నిస్తుంది జ్వాలాముఖి కలం నుండి జాలువారిన 'భస్మ సింహాసనం'. ఇందులో "మనిషీ" "మదరిండియా-92", "భస్మ సింహాసనం" అనే మూడు దీర్ఘ కవితలున్నాయి. సమాజం విభిన్న భావాలు, మతాలు, సంస్కృతుల సమ్మేళనం. అందరూ బాగుండాలన్న ఉద్దేశం, మంచిని పెంపొందించాలన్న సందేశం 'మనిషీ' కవితలో కనిపిస్తుంది. మతంకంటే మానవత్వం గొప్పదనీ, అది సమాజంలో వెల్లివిరియాలనీ ఆకాంక్షిస్తుంది.

ముంబయి, హైదరాబాద్, మొరాదాబాద్, గుజరాత్ ఎక్కడ చెలరేగితేనేమి మతోన్మాదానికి మానవత్వం ఉండదనీ, మనుషులంతా ఒక్కటేనన్న విషయం అస్సలు పట్టించుకోదనీ, దౌర్జన్యమూ, దమనకాండయే దాని నిజస్వరూపమనీ "మదరిండియా-92!" కవితలో స్పష్టంచేశారు జ్వాలాముఖి. "సలామ్ బాంబే శరణు"లో సర్వమూ నాశనమైన శ్రమజీవులు/ పుట్టుమచ్చతో మృత్యుముఖం చేరిన మూగదేహులు/ ఏ రక్షణాలేక ఆత్మరక్షణా చేసుకోలేని అమాయకులు/ సామూహిక హత్యల్లో ఖండఖండాలైన ఆకలి కళాఖండాలు" ముంబయిలో మతోన్మాదపు వేటకత్తులకు బలైన శ్రామికజన హననానికి, బాధాతప్త హృదయంతో, భావోద్వేగంతో స్పందించిన కవి పీడితజన పక్షపాతిగా నిరూపించుకున్నారు. "మతాలు మట్టిమనుషుల్ని వెంటాడినవేళ/ ప్రతీకార వాంఛలతో ఆసేతుహిమాచలం, ఉన్మాదుల గావుకేక/ 'ఆర్యడంబం' మరోసారి 'విశ్వహిందూ' విషం కక్కిన చావురోజు" అంటూ మత సంస్థలు సృష్టించే మారణకాండ దేశ ఔన్నత్యానికే పెను ప్రమాదమని హెచ్చరించారు.

మతోన్మాదం పురులువిప్పి మృత్యు తాండవమాడిన గుజరాత్ నరమేధాన్ని కళ్లకు కడుతుంది "భస్మ సింహాసనం". అక్కడ జరిగిన ఘోర కృత్యాలకు చలించి, స్పందించి, అక్కడ పర్యటించి, బాధతో, భావోద్వేగంతో కవిలో పెల్లుబికిన హృదయాలాపన యిది. గుజరాత్ మతఘర్షణల్లో, సామాన్యులనూ, మైనార్టీలనూ వెంటపడి వేటాడి చంపిన మెజార్టీ మతోన్మాదుల ఆగడాలనూ మరోసారి కళ్లకు కడుతూ అందుకు కారణమైన అధికార దురహంకారాన్ని ఇందులో ప్రశ్నిస్తారు కవి. 'ఆర్తనాదాలు వినిపించకుండా 'జై శ్రీరాం నినాదాలు/ త్రిశూలాల తిరణాలలో కళేబరాల కానుకలు/ తల్వార్ల తడాఖాలో తల రిబ్బన్ల భీకరాకారాలు/ విశృంఖలంగా సాగిన మానభంగాల మహోత్సాహంలో ఓంకార ఘీంకార వికార ప్రాకారాల్లో రాక్షస కామకేళి/ అడిగినవారు లేరు ఆపేవారు లేరు రాజ్యమే కీచక భోజ్యం" అంటూ ఉన్మాదుల వెనుక ఉన్న అధికార దురహంకార దాష్టీకాన్ని దునుమాడారు. కౌసర్‌బేగం గర్భాన్ని చీల్చి శిశువును చంపారే ఏం పాపం చేసిందని? మాతృగర్భంలో మతాతీతంగా ఈదులాడడమేనా? అని ప్రశ్నిస్తారు. అనేకమందిని హతమార్చుతుంటే రాజ్యం కాపాడలేకపోయింది. "పక్షవాతం వచ్చి పోలీసులు ఏకపక్షం అయ్యారు" అనీ, "నాటి నరమేధానికి తనకు తానే తాంబూలం పుచ్చుకున్నాడు మోడీ' అనీ కవి ప్రస్తావిస్తారు. "వ్యక్తి శక్తి సంఘటితశక్తిగా మారకపోవడం కూడా ఇలాంటి దాడులకూ, దౌర్జన్యాలకూ మరో కారణమని చెప్తారు. అన్ని మతాలలోని పీడితులూ, శ్రామికులూ ఒక్కటేననీ, కుల, మత, వర్గ రహిత సమాజం కోసం సంఘటితంగా ఉద్యమించాలని అంటారు. మతోన్మాద దురాఘాతాలను ప్రశ్నిస్తూ, మతమెంత ప్రమాదమో హెచ్చరిస్తుందీ "భస్మ సింహాసనం". మతరాజకీయాలతో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ తప్పక చదవాల్సిన పుస్తకమిది.

- జావెద్

కొత్త పుస్తకాలు

చదివించే కథలు

'గుండె కొంచెం గట్టిదైతే', -స్వర్ణ సుధాకర్, పేజీలు: 87, ధర: రు.40/-,
ప్రతులకు: ప్రజాశక్తి, విశాలాంధ్ర, నవోదయ, దిశ, సహచర.. పుస్తకాలయాలు.

శ్రీమతి స్వర్ణ సుధాకర్ రచించిన 'గుండె కొంచెం గట్టిదైతే' పది కథల సంపుటి. ఆమె రచయిత్రి మాత్రమే కాదు రాజకీయవేత్త కూడా. సమాజంలోని వివిధ రకాల మనస్తత్వాలను పరిశీలించిన విషయం ఈ కథల ద్వారా మనకు తెలుస్తుంది. ఎటువంటి మనస్తత్వం కలవారైనా గుండె కొంచెం గట్టిదైతే తమతమ సమస్యలకు పరిష్కారం వెతుక్కోగలరనే సందేశం కనిపిస్తోంది ఆమె ఎంచుకున్న టైటిల్‌లో. ఇందులోని కథలన్నీ ఆసాంతం చదివిస్తాయి. 'నిర్ణయం' కథలో వసంతిక పురుడి కోసం పుట్టింటికి వెళ్లినప్పుడు భర్త వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకుంటాడు. ఆమె అది భరించలేక తన బిడ్డను తీసుకుని వేరుగా ఉంటుంది. తల్లీతండ్రీ తానే అయి తన బిడ్డను ఒక ప్రయోజకురాల్ని చేస్తుంది. అయితే ఆమె పెళ్లి విషయానికి వచ్చే సరికి తండ్రి కాళ్లు కడిగి కన్యాదానం చేయాలంటారు. ఇష్టం లేకపోయినా దానికి ఒప్పుకుంటుంది తల్లి. కానీ తండ్రి అన్యాయం చేసినా ఎదిరించి, జీవితంలో ఎదురయ్యే బాధలను ఒంటరిగా అనుభవిస్తూనే కూతురి పట్ల అన్ని బాధ్యతలనూ సక్రమంగా నిర్వర్తించిన తల్లి తన కోసం ఆత్మాభిమానాన్ని చంపుకుని తీసుకున్న నిర్ణయాన్ని కూతురు నిరాకరిస్తుంది. 'నాకు తల్లీ తండ్రీ మా అమ్మే' అని తల్లిని తన గుండెలో పెట్టుకుంటుంది. పైగా అమ్మ వ్యక్తిత్వాన్ని అర్థంచేసుకునే సంస్కారవంతుడితోనే తన పెళ్లి జరుగుతుందంటుంది. ఇది చాలా మంచికథ. 'గుండె కొంచెం గట్టిదైతే' కథలో భర్త పెళ్లికి ముందే ఒక బిడ్డకు తండ్రి. ఆ బిడ్డ భార్య కళ్లముందే తిరుగుతుంటాడు. అది తెలిసి తట్టుకోలేని భార్య పుట్టింటికి వెళ్తుంది. ఆడపడుచు వదిన పట్ల ప్రేమగా ఉంటుంది. ఆ విషయం తెలిసిన వెంటనే ఆమె సర్దిచెప్పడానికి వెళ్తుంది. అన్నయ్య చేసింది తప్పంటూనే పెళ్లికి ముందు ఏవో పరిస్థితుల వల్ల అలా జరిగిందని, ఇప్పుడు అన్నయ్య మారిపోయాడని, ఒకప్పటి వ్యక్తి కన్నా ఇప్పటి వ్యక్తిని ఆదరించమని చెప్తుంది. దానికి ఆమె 'నేను ఎంత పవిత్రంగా ఉన్నానో, అంతే పవిత్రంగా నా భర్త ఉండాలని ఆశపడ్డాను' అని అంటుంది. ఇది విన్న ఏ ఆడపిల్ల హృదయం చలించదు! ఈ కథ ద్వారా రచయిత్రి మానవతావాదే తప్ప స్త్రీ పక్షపాతి కాదని తెలుస్తుంది. 'జీవనహేల' కథలో సింధూరి, జాహ్నవి అక్కచెల్లెళ్లు. చెల్లెలు జాహ్నవికి పెళ్లి కుదురుతుంది. సింధూరికి పిల్లలు లేకపోడంతో జాహ్నవిని తనకిచ్చి పెళ్లి చేయడానికి ఒప్పించమని, లేకుంటే ఇంటికి రానక్కర్లేదని ఆమెను పుట్టింటికి పంపిస్తాడు భర్త. తల్లిదండ్రులకు తెలిస్తే ఎక్కడ బాధపడతారోనని ఈ విషయం చెప్పకుండా వారు కుదిర్చిన అతనితో జాహ్నవి పెళ్లి జరిగేలా చేస్తుంది సింధూరి. అయితే పెళ్లి జరిగిన మరునాడే సింధూరి ఆత్మహత్య చేసుకుంటుంది. ఈ విధంగా కథను ముగించడం బాలేదు. అయితేనేం! భార్య వుండగానే తన తోబుట్టువుపై కన్నేసిన భర్త అనే క్రూరమృగం మనసులో అనుకున్నది జరగకుండా కథ నడపడం నిజంగా హేట్సాఫ్.

మిగిలిన కథలు 'కనువిప్పు, అత్తా గుణవతీ శతృః, గోదావరి నవ్వింది...' ద్వారా సమాజంలో జరిగే వివిధ సంఘటనలను, మనస్తత్వాలను రచయిత్రి పరిచయం చేశారు. ఈ కథాసంపుటికి డా॥ఎన్.గోపి, యద్దనపూడి సులోచనారాణి ముందుమాట రాశారు.

- మణిదీప్

31 వేళ్లా!

ఎవరికైనా చేతికో, కాలికో ఆరు వేళ్లు కనిపిస్తే నే ఆశ్చర్యపోతాం. వారి వేళ్ల వైపే ఆసక్తిగా చూస్తుంటాం. అలాంటిది ఓ చిన్నారి చేతులకు, కాళ్లకు కలిపి మొత్తం 31 వేళ్లున్నాయి! 16 కాలివేళ్లు, 15 చేతివేళ్లు. ఆ బాలుడి వయసు 6 సంవత్సరాలు. చైనాలోని షేన్‌యాంగ్ ప్రాంతవాసి. పైగా వాడికి ఒక వేలు సగం మాత్రమే ఉంది. అది ఎక్సరేలో చూస్తే ఫోర్కు ఆకారంలో కనిపిస్తుంది. అది కుడి బటనవేలుకు అతుక్కుని ఉంది. ఇక రెండు చేతులకూ మూడు వేళ్లు అతక్కుని ఉన్నాయి. అయితే ఎక్కువగా ఉన్న వేళ్లను ఆపరేషన్ చేసి తీసేయడానికి దాదాపు 6 1/2 గంటలు పట్టిందట. జన్యు లోపాల వల్ల ఇలా జరుగుతుందని శాస్త్రవేత్తలంటున్నారు. అయితే ఇలా ఎక్కువ వేళ్లున్నందుకు ఆ చిన్నారిని అందరూ ఆటపట్టించేవారని, తోటిపిల్లలు భూతం అని పిలిచేవారని తల్లి చెప్తోంది.

ఇప్పటివరకూ మనదేశానికి చెందిన ప్రణమ్య మినారియా, దేవేంద్ర హార్నేల రికార్డును చైనా చిన్నారి బ్రేక్ చేసి గిన్నిస్ రికార్డుకెక్కాడు. వారి చేతులకు 12 వేళ్లు, కాళ్లకు 13 వేళ్లు ఉన్నాయి. హరంబ్ అశోక్ అనే ఆయనకూ 12 చేతివేళ్లు, 14 కాలివేళ్లు ఉన్నాయి. ఈయనదీ మనదేశమే. ఆ విధంగా ఉన్నందుకు ఆయన చాలా గర్వంగా ఫీలవుతాడట. అయితే ఆయనకు చాలా వేళ్లు అతుక్కుని ఉండడం వల్ల గిన్నిస్ రికార్డులో స్థానం దక్కలేదు. కానీ ఇండియన్ గిన్నిస్ బుక్‌గా పిలిచే లింకా బుక్ ఆఫ్ రికార్డులో ఆయన పేరు చేరింది. ఆయన వేళ్లకు విడివిడిగా ఎముకలు ఉన్నా అవి చివరి వరకూ లేకపోవడం వల్ల వాటిని సరిగా కదిలించలేడు. అందాకా ఎందుకు! బాలివుడ్ హీరో హృతిక్‌రోషన్‌కూ అదనపు వేలుందికదా. ఇలా చెప్పకుంటూ పోతే అదనపు వేళ్లు గలవారు చాలా మందే ఉంటారు.

దొంగల్లో దొర



భట్టు గూడెంలో కాటయ్యనే దొంగ వుండేవాడు. మొండెయ్య అతని ఒక్కగానొక్క కొడుకు. వాడికి చిన్నప్పటినుండే దొంగతనంలో తర్ఫీదు ఇచ్చాడు. దాంతో మొండెయ్య గజదొంగలా తయారయ్యాడు. ఏ ఇంట్లోకైనా ధైర్యంగా వెళ్లి, ధనం ఎత్తుకొచ్చేవాడు. అసలు దొరికేవాడు కాదు. వాళ్లిద్దర్నీ పట్టుకోవాలని రాజు ప్రత్యేకంగా వేగుల్ని నియమించాడు. కానీ అసలు చిక్కలేదు. పగలల్లా అడవిలో చెట్లమీద, పర్వత గుహల్లో నిద్రపోయేవారు. చీకటి పడగానే నగరంలో ప్రవేశించేవారు.

ఇలా వుండగా ఒకరోజు నగరంలోని పెద్దషావుకారయిన నందయ్య ఇంట్లో దొంగతనం చేసి, చాలా డబ్బు పట్టుకొచ్చాడు. గర్వంగా ఆ సొమ్మును తండ్రికి చూపించాడు. తండ్రి సంతోషించక పోగా "షావుకారు ఇంట్లో, రైతుల ఇంట్లో దొంగతనం చేయడమేముందిరా? నేను చిన్నప్పటినుండీ చేస్తున్నదదే. నువ్వు తండ్రిని మించిన వాడివి అనిపించుకోవాలంటే రాజు గారి కోటలో దొంగతనం చెయ్యి. అప్పుడు నువ్వు ప్రజ్ఞావంతుడివని ఒప్పకుంటాను" అన్నాడు ఛాలెంజ్ విసురుతున్నట్లు.

"సరే చూడు, ఈ రాత్రికే రాజుగారికోటలో ప్రవేశించి, విలువైనదేదో ఒకటి పట్టుకొస్తా. అప్పుడు నువ్వు నన్ను మెచ్చుకుంటావు" అన్నాడు.

అర్ధరాత్రి కాగానే కోటవైపు వెళ్లాడు. భటులు చాలా జాగ్రత్తగా కాపలా కాస్తున్నారు. కోటలోకి వెళ్లడం ఏమాత్రం వీలు కాలేదు. గంటగంటకు "హొరాహుషార్" అని అరుస్తున్నారు. మెల్లగా గోడ చాటు చేసుకుని, కోట పక్కనే వున్న రావి చెట్టు ఎక్కి మెల్లగా కోటలోకి దిగాడు కొమ్మమీదినుండి. రాజమందిరంలోకి దిగానను కున్నాడు. కానీ అతను ఏనుగుశాలలో దిగాడు. దానిముందున్న కాపలావాడు గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. ఏనుగుల్ని ఎవరు తీసుకుపోతారనే ధైర్యం కాబోలు. వెంటనే రాజు గారి పట్టపుటేనుగుని విప్పకుని, ఎక్కి చక్కా గూడెం వెళ్లాడు తెల్లారేసరికి. తండ్రి దూరం నుండే కొడుకుని చూసి అడవిలోకి పరుగందుకున్నాడు "ఒరేయ్, దాన్ని రాజు తప్ప మరెవరూ ఎక్కకూడదురా. ఈ విషయం తెలిస్తే నిన్ను, నన్ను పాతేస్తారు. వదిలేసిరా. పారిపోదాం" అన్నాడు.

"ధైర్యమున్నవాడైతే నన్ను మెచ్చుకుంటాడు. పిరికివాడైతే చంపేస్తాడు. చూస్తాను రాజు గుణం" అన్నాడు.

ఉదయం శుచిగా స్నానం చేసిన రాజు, దుర్గ గుడికి పూజకు బయలుదేరే వేళయింది. యధాప్రకారంగా పట్టపుటేనుగుని రాజు ఎదుట నిలపటానికి ఏనుగు కోసం వెదికాడు ఎల్లయ్య. కాని ఎంత వెతికినా కపిపించలేదు. ఏనుగు దొంగతనం జరిగిందని తెలుసుకున్నాడు.

ప్రాణభయంతో వణుకుతూ రాజు ముందుకు వెళ్లి "అయ్యా, నన్ను క్షమించండి. ఎవడో గజదొంగ రాత్రి మీ పట్టపుటేనుగును ఎత్తుకెళ్లాడు. అందుకే మీ ముందుకు తీసుకురాలేకపోయాను" అని పాదాల మీద పడ్డాడు.

"దొంగలు డబ్బులో, బంగారమో ఎత్తుకుపోతారు కానీ, ఏనుగును తీసుకుపోవడమేంటి? ఆ తీసుకుపోయిన వాడెవడో మహా ధైర్యవంతుడు. నా రక్షణ వ్యవస్థను ఎగతాళి చేయడానికే వాడిలా చేశాడు" అనుకోసాగాడు మనసులో.

ఇంతలో ఏనుగును పట్టుకుని రాజు దగ్గరకు వచ్చి దండంపెట్టి నిలబడ్డాడు మొండెయ్య. ఏనుగును ఎత్తుకెళ్లింది కాక, పట్టుకొచ్చి ధైర్యంగా ముందు నిలబడ్డ యువకుణ్ణి చూసి "ధనమో, ధాన్యమో ఎత్తుకు పోక, నా ఏనుగును ఎందుకు పట్టుకుపోయావు? మా రక్షణ ఏర్పాట్లని ఎద్దేవా చేయడానికా? నిజం చెప్పకపోయావో, కత్తితో నీ తల ఖండిస్తా" అన్నాడు.

"అదేం కాదు మహారాజా" అని, తన తండ్రి విసిరిన సవాలును రాజుకు వివరించాడు. "కోట వద్ద సైనికులు చాలా అప్రమత్తంగానే ఉన్నారు. ఏనుగుల శాల వద్దనే అజాగ్రత్తగా వున్నారు. అందుకే తీసుకెళ్లి, నా తండ్రికి చూపించగలిగాను" అన్నాడు.

"ఏనుగును చూసి మీ తండ్రేమన్నాడు" అడిగాడు రాజు.

"ఆయన పిరికివాడు. ఏనుగును చూసి పారిపోయాడు. నన్నూ తన వెంట రమ్మన్నాడు"

"నువ్వేమన్నావు?"

"రాజు పిరికివాడైతే నన్ను చంపుతాడు. ధైర్యవంతుడైతే నన్ను మెచ్చుకుంటాడు అన్నా" అన్నాడు బెదురులేకుండా.

రాజు ఒక్క నిమిషం ఆగి, చిరునవ్వుతో "శభాష్. నీ ధైర్యం నాకు నచ్చింది. నీబోటి వాడు మాకోట వద్ద కాపలా వుండాలి. ఇప్పటినుండి దొంగతనాలు మానెయ్యి. నువ్వు గతంలో చేసిన నేరాలన్నింటినీ రద్దు చేస్తున్నాను. ఇప్పడే నిన్ను నా రాజమందిర ముఖ ద్వారం వద్ద కాపలా భటుడిగా నియమిస్తున్నాను" అన్నాడు.

"ధన్యుణ్ణి మహారాజా. దొంగతనం నా ఆకలికోసం చేస్తున్నానే కానీ ప్రజల్ని, మిమ్మల్ని బాధపెట్టాలని కాదు. అవకాశమిస్తే మా నాన్నతో కూడా దొంగతనం మాన్పిస్తాను" అన్నాడు.

"ఏనుగు పోయినా నిద్ర లేవని ఎల్లయ్యను ఇప్పడే ఉద్యోగం నుండి తొలగిస్తున్నాను. ఆ స్థానంలో కాటయ్యను నియమిస్తున్నాను" అన్నాడు రాజు.

కాటయ్య ఏనుగు శాల వద్ద, మొండయ్య రాజకోట ముఖద్వారం వద్ద కాపలా భటులుగా నియమితులయ్యారు. బుద్ధిగా పనిచేస్తూ రాజు మెప్పను కూడా పొందారు.

- పుప్పాల కృష్ణమూర్తి